
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
అమరావతి
విజయవాడ
20
★★★★★
శనివారం 12 ఆగస్టు 2017



దివ్యాంగుల్లో స్ఫూర్తి నింపుదాం

- సైకిల్ ర్యాలీ ప్రారంభంలో డీజీపీ సాంబశివరావు



- మధ్య పేజీల్లో...

ఖాళీ స్థలాలపై

ఆర్ఆర్ అస్త్రం



- పన్నులు చెల్లించని స్థలాల స్వాధీనానికి 'రెవెన్యూ రికవరీ'
- త్వరలోనే బకాయిదారులకు నోటీసులు
- రెవెన్యూ శాఖతో సంప్రదింపులు

14 లో

కార్పొరేషన్ కన్ను ఖాళీ స్థలాలపై పడింది. పన్ను బకాయిల వసూలుకు రెవెన్యూ రికవరీ (ఆర్ఆర్) యాక్టును అస్త్రంగా సంధించబోతుంది. నగరంలో వేకెంట్ ల్యాండ్ ట్యాక్స్ మొండిబకాయిదారులందరికీ ఈ యాక్టును వర్తింపజేయాలని కమిషనర్ నివాస్ భావిస్తున్నారు. త్వరలోనే బకాయిదారులకు వీఎంసీ నోటీసులు జారీ చేయనుంది. ఆ నోటీసు అందుకున్న 15 రోజుల్లోగా పన్ను చెల్లించని పక్షంలో ఆ ఆస్తికి అటాచ్‌మెంట్ నోటీసును అధికారులు జారీ చేస్తారు. అయినా స్థల యజమానులు స్పందించకుంటే రెవెన్యూ శాఖ నేరుగా రంగంలోకి దిగుతుంది.

మలి అడుగులు

- బెంజ్‌సర్కిల్ ఫ్లై ఓవర్ రెండో భాగానికి నెలాఖరుకు బిడ్డింగ్
- రెండు రోజుల్లో డీపీఆర్ అందజేయనున్న కన్సల్టెంట్ సంస్థ



6 లో

బెంజ్‌సర్కిల్ ఫ్లై ఓవర్ పనుల్లో మరో అడుగు ముందుకు పడింది. ఇప్పటికే తొలి దశ పనులు ముమ్మరంగా జరుగుతుండగా, దీనికి అనుసంధానంగా జరగాల్సిన రెండవ భాగం పనులకు రంగం సిద్ధమయింది. ఈ భాగానికి సంబంధించి కన్సల్టెన్సీ సంస్థ నుంచి సోమవారం డీపీఆర్ రానుంది. పక్షం రోజుల్లో జాతీయ రహదారుల సంస్థ ఢిల్లీలో బిడ్డింగ్ పిలవనుంది. ఇదే సమయంలో ఎన్‌హెచ్ అధికారులు ప్రతిపాదనలను రూపొందించి ఢిల్లీ పంపిస్తారు.



లైట్ రైల్‌కు..

డీపీఆర్

- కన్సల్టెన్సీ కోసం ఏఎంఆర్‌సీ టెండర్లు
- ఢిల్లీలో రామకృష్ణారెడ్డి బిజీ బిజీ
- లైట్ రైల్ ప్రాజెక్టుపై కేఎఫ్‌డబ్ల్యూ, ఏఎఫ్‌డీ సంస్థల సమావేశానికి హాజరు

7 లో

ఇసుక ధరలు ఇలా..

- కృష్ణా, గుంటూరు జిల్లాల్లో అమలయ్యే రేట్లు ఇవే !
- ఖరారు చేసిన రాష్ట్ర ప్రభుత్వం
- జిల్లా యంత్రాంగం నిర్దేశించిన రేట్లకే ఆమోదం

కృష్ణాజిల్లాలో :

ప్రాంతం	నిర్ణయించిన ధర లారీ	ట్రాక్టర్
విజయవాడ	రూ.2000	రూ.1060
నూజివీడు	రూ.5300	రూ.2300
గుడివాడ	రూ.5300	రూ.2300
మచిలీపట్నం	రూ.3700	రూ.1700
నందిగామ	--	రూ.1100
జగ్గయ్యపేట	--	రూ.1700

గుంటూరు జిల్లాలో :

ప్రాంతం	నిర్ణయించిన ధర లారీ	ట్రాక్టర్
గుంటూరు	రూ.4200	రూ.1700
నరసారావుపేట (10 క్యూ.మీ)	రూ.6800	-----
చిలకూలూరిపేట (10 క్యూ.మీ)	రూ.7800	-----
పిడుగురాళ్ళ (1ఏ క్యూ.మీ)	రూ.6800	-----
తెనాలి	రూ.2800	రూ.1000
బాపట్ల	రూ.6000	రూ.1750

ఆంధ్రజ్యోతి, విజయవాడ : ఇసుక అమ్మకం ధరలను రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించింది. అమరావతి రాజధాని ప్రాంతంలోని కృష్ణా, గుంటూరు జిల్లాల్లో స్థానిక జిల్లా యంత్రాంగాలు రూపొందించిన ధరలకే ఆమోదం తెలిపింది. ఇసుకను ఉచితంగా అందించాలని ప్రభుత్వం ఇంతకు ముందే నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. కేవలం లోడింగ్, రవాణా చార్జీలను మాత్రమే నిర్దేశించమని జిల్లా యంత్రాంగాలకు ప్రభుత్వం ఆదేశించింది. జిల్లా స్థాయిలో దీనికి సంబంధించి కమిటీలను కూడా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. జిల్లా స్థాయిలో కలెక్టర్ చైర్మన్‌గా ఇసుక కమిటీలను ప్రభుత్వం నియమించింది. జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు, రవాణా శాఖ అధికారి, రివర్ కన్జర్వేటర్, జలవనరుల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌లు కమిటీ సభ్యులుగా, గనులు - భూగర్భజల శాఖ అధికారి కన్వీనర్‌గా వ్యవహరిస్తారు. ఈ కమిటీ లోడింగ్, రవాణా చార్జీలను నిర్ణయించాల్సి ఉంది. ఈ మేరకు రెండు జిల్లాల ఇసుక కమిటీలు సమావేశమై రేట్లను నిర్ణయించాయి. ఈ రేట్లను ప్రభుత్వానికి ప్రతిపాదించింది. ఈ క్రమంలో ప్రభుత్వం దీనికి ఆమోద ముద్ర వేసి అధికారికంగా శుక్రవారం ప్రకటించింది.



కృష్ణా-గోదావరి సంగమ ప్రదేశం వద్ద కృష్ణా పుష్కరాల సందర్భంగా గత ఏడాది ప్రారంభించిన నవహారతుల కార్యక్రమం ఒక వసంతాన్ని పూర్తి చేసుకుంది, ఈ సందర్భంగా శనివారం పవిత్ర సంగమం వద్ద దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో వార్షికోత్సవాన్ని నిర్వహించనున్నారు.

నిత్య హారతి

- సంగమంలో నవహారతులకు ఒక వసంతం
- నేడు ప్రథమ వార్షికోత్సవం

ఆంధ్రజ్యోతి, విజయవాడ : విజయవాడ కేంద్రంగా కృష్ణా పుష్కరాలు వైభవంగా నిర్వహించారు. పుష్కరాల సందర్భంగా వచ్చిన భక్తులను ఆధ్మాత్మికతలో ఓలలాడించేందుకు పవిత్ర సంగమం వద్ద ప్రత్యేకంగా దర్శకుడు బోయపాటి శ్రీను ఆధ్వర్యంలో అద్భుత సెట్టింగును రూపొందించారు. దేశంలోని ఇతర ప్రదేశాలలో జరిగే నదీ హారతులను పరిశీలించి, వాటికి దీటుగా నవహారతులను సమర్పించారు. నటుడు సాయికుమార్ తన కంచుకంఠంతో వ్యాఖ్యానం చేశారు. సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రులు, ఇతర అధికారులు, పీఠాధిపతులు అందరూ ఖచ్చితంగా హారతుల సమయానికి నది ఒడ్డున ఆసీనులు కావడం విశేషం. ఆ నవ హారతుల కాంతులు ఇప్పటికీ అందరి మనస్సుల్లో వెలుగుతూనే ఉన్నాయి.

అఖండ కృష్ణవేణీ నద్యైనమః అంటూ వేదమంత్ర సహితంగా హారతుల మంత్రాలను పఠించి, వాటి వివరాలను పామరులకు సైతం అర్థమయ్యేలా వినిపించడం కూడా సర్వాకర్షణీయంగా నిలిచింది.

నవ హారతులు ఇవీ..

ఓంకార హారతి : ఈ హారతిని తిలకించిన వారి పాపాలు తొలగిపోయి, శుభాలు కలిగి మోక్షం లభిస్తుందని నమ్మిక.

నాగహారతి : దీనిని తిలకించిన వారికి పవిత్రత చేకూరుతుందని, సర్పదోషాలు తొలగిపోతాయని విశ్వసిస్తారు.

సూర్యహారతి: సూర్యుడు అమ్మవారికి కుడివైపున ఉంటాడు. ఆయన లోకబాంధవుడు. కర్మసాక్షి. ఈహారతి చూసిన వారికి ఆరోగ్యం ప్రాప్తిస్తుందని నమ్మిక.

చంద్రహారతి: చంద్రుడు అమ్మవారికి ఎడమవైపున ఉంటాడు. ఈ హారతిని చూసిన వారి మనస్సు ఆనందంగా ఉంటుందని నమ్ముతారు.

పంచహారతి: శివుడుకి ఉన్న సద్యోజాత తదితర ఐదు నామాలతో సమర్పించే ఈ హారతిని తిలకించిన వారికి పంచమహాపాతకాలు పోతాయని నమ్ముతారు.

నందిహారతి: ధర్మనిరతికి నిదర్శనం నంది. శివుడి వాహనం నంది. ఈ హారతిని చూసిన వారికి సకల ధర్మాచరణ ఫలితం దక్కుతుందని విశ్వసిస్తారు.

సింహహారతి: శత్రు సంహారానికి, ధర్మాన్ని రక్షించడానికి సింహం ప్రతీక, సింహం అమ్మవారి వాహనం. ఈ హారతిని దర్శించిన వారికి విజయం కలుగుతుంది.

కుంభహారతి: ఈ హారతిని దర్శించిన వారికి పంచ భూతాత్మికమైన జీవరక్ష కలుగుతుందని నమ్ముతారు.

నక్షత్ర హారతి: ప్రజలపై 27 నక్షత్రాల ప్రభావం ఉంటుందని, ఈ హారతిని దర్శించిన వారికి తేజస్సు, పుణ్యం నవహారతుల సంపూర్ణవీక్షణ ఫలితం కలుగుతుందని చెబుతారు.

పవిత్ర సంగమంలో వేడుకలు నేడు

పవిత్ర సంగమంలో కనక దుర్గమ్మ దేవస్థానం ఆధ్వర్యంలో శనివారం ప్రథమ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ఆదేశాల మేరకు దేవస్థానం అధికారులు శుక్రవారం ఈ ప్రాంతాన్ని పరిశీలించారు.



వేడుకలకు ముస్తాబవుతున్న సంగమం ప్రాంతం

శ్రీవారి సమాచారం



తిరుమల తిరుపతి శ్రీవారి ఆర్జిత సేవలు వివరాలు టీటీడీ కళ్యాణ మండపంలోని ఈ దర్శనం కౌంటర్‌లో...

ప్రత్యేక దర్శనం : ఆగస్టు 21 నుంచి నుంచి నవంబరు 30 వరకు అందుబాటులో ఉన్నాయి.

కాటేజీలు : అక్టోబరు 8 నుంచి నవంబరు 30వ తేదీ వరకు అందుబాటులో ఉన్న ప్రకారం జారీ చేస్తారు.

ఆర్జితం : అక్టోబర్ 11వ తేదీకి కల్యాణోత్సవం, దీపాలంకరణ, ఆర్జిత బ్రహ్మోత్సవం, ఊంజల్‌సేవ విశేష పూజా టిక్కెట్లను శనివారం జారీ చేస్తారు. సెప్టెంబరు 23 నుంచి బ్రహ్మోత్సవాల నేపథ్యంలో గరుడోత్సవం రోజు మినహా మిగిలిన రోజుల్లో అందుబాటులో ఉన్న ప్రకారం 300 టికెట్లను జారీ చేస్తారు.

గమనిక : ఇప్పటి వరకు 60 రోజులు ముందుగా జారీ చేస్తున్న నిజపాదం, సుప్రబాతం, అష్టాదళ పాదపద్మారాధన సేవలు ఈ కౌంటర్‌లలో జారీ చేయటం నిలిపివేశారు.

- రూ.300 టికెట్లు ఒక్కరు ఎంత మందికైనా పొందవచ్చు. సేవా టికెట్లు ఇద్దరికే జారీ చేస్తారు. టికెట్ల కోసం వెళ్ళే భక్తులు తమ గుర్తింపు కార్డును, టికెట్లు ఎవరికి తీసుకుంటు న్నారో వారి గుర్తింపు కార్డులు కూడా తీసుకువెళ్ళాలి. సేవా టికెట్లు 60 రోజులు ముందుగా, ప్రత్యేక దర్శనం టికెట్లు, కాటేజీలు 120 రోజులు ముందు ఖాళీగా ఉన్న ప్రకారం జారీ చేస్తారు.

విచారణలో అధికారుల పేర్లు చెప్తావా!

● మీ నాన్న ఇక్కడే ఉద్యోగం చేస్తున్నాడు... జాగ్రత్త ● కాంట్రాక్ట్ ఉద్యోగాల మోసంలో నిందితుడికి బెదిరింపులు ● దుర్గగుడి భద్రతాధికారిపై కేసు

వన్‌టౌన్ : పోలీసులు ప్రశ్నిస్తే 'అధికారులు, ఉద్యోగుల పేర్లు చెప్పేస్తావా? అసలు నువ్వేమను కుంటున్నావ్. మీనాన్న ఇక్కడే ఉద్యోగం చేస్తున్నాడు ఆ విషయం గుర్తుంచుకో...' అంటూ దుర్గగుడిలో కాంట్రాక్ట్ ఉద్యోగాల కుంభకోణం కేసులో పోలీసు విచారణను ఎదుర్కొన్న నిందితుడికి ఆలయ భద్ర తాధికారి చేసిన బెదిరింపులు. దీంతో అతడు వన్ టౌన్ పోలీసులను ఆశ్రయించాడు.

దుర్గగుడిలో ఉద్యోగాలిప్పిస్తామని చెప్పి వీరాస్వామి అనే కండక్టర్‌తోపాటు మరో కండక్టర్ కుమారుడు పి.వరప్రసాద్ కలిసి చైతన్య, సందీప్‌ల నుంచి రూ.5లక్షలు వసూలు చేసి మోసం చేశారు. బాధితులు వన్‌టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేయగా వీరాస్వామి, వరప్రసాద్ అరెస్టయ్యారు. వారిద్దర్నీ విచారించగా పలువురు ఇంజనీరింగ్ అధికారులు, మాజీ ఈవో పేర్లు వెల్లడించారు.

పోలీసులు వారిని కూడా విచారించి లక్ష్మణ్, వేణు అనే ఉద్యోగులను అరెస్టు చేశారు. రిమాం డ్‌లో ఉన్న వీరాస్వామి, వరప్రసాద్ ఇటీవలే బెయి ల్‌పై విడుదలయ్యారు.

దుర్గగుడి భద్రతాధికారిగా పనిచేస్తున్న మాజీ పోలీసు అధికారి నరసింహారావు ఓ డ్రైవర్ ద్వారా వరప్రసాద్‌ను గతనెల 27న బ్రాహ్మణవీధిలోని ఆలయ పరిపాలనా కార్యాలయానికి రప్పించారు. పోలీసుల విచారణలో అధికారులు, ఉద్యోగుల పేర్లు ఎందుకు చెప్పావని నిలదీసి, అతనితో బలవం తంగా తెల్లకాగితం సంతకం చేయించుకున్నట్లు వర ప్రసాద్ తన న్యాయవాది సాయంతో వన్‌టౌన్ పోలీ సులకు ఫిర్యాదు చేశాడు. దీంతో నరసింహారావుపై కేసు నమోదు చేశారు.

డెంగ్యూతో యువతి మృతి?

కంకిపాడు : డెంగ్యూతో యువతి మృతి చెందిన ఘటన కంకిపాడులో శుక్రవారం చోటుచే సుకుంది. మామిళ్ల గొంతెమ్మ రైతుబజారులో కూర గాయలు విక్రయిస్తూ జీవనం సాగిస్తోంది. ఆమెకు ఇద్దరు కుమార్తెలు, కుమారుడు. రెండో కుమార్తె మామిళ్ల అఖిల (20) రెండు రోజులుగా జ్వరంగా ఉండడంతో ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స చేయిం చుకుంది. తగ్గకపోవడంతో రక్త పరీక్షలు చేయించు కోవాలని ఉయ్యూరు కేంద్రానికి రాశారు. రక్తపరీక్ష అనంతరం ప్లేట్‌లెట్స్ తగ్గిపోయాయని, డెంగ్యూగా అనుమానంగా ఉందని కంకిపాడు వైద్యులు తెలి పారు. దీంతో విజయవాడ తరలించగా, వైద్య పరీ క్షలు నిర్వహించారు. రక్తకణాలు తగ్గిపోయా యని, ప్లేట్‌లెట్స్ తెచ్చుకోవాలని సూచించారు. సుమారు ఐదు యూనిట్లు ప్లేట్స్ ఎక్కించారు. అయినా పరిస్థితి విషమించడంతో శుక్రవారం ఉదయం మూడు గంటల సమయంలో మృతి చెందిం ది. సమాచారం అందుకున్న కంకిపాడు ఎంపీడీవో ఎం.కృష్ణమోహన్, తాహసీల్దార్ ఎల్లారావు, మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (ఉప్పులూరు) వైద్యాధికారిణి మంజూష ఘటనా స్థలానికి వెళ్లి మృతదేహాన్ని సందర్శించారు. కుటుంబసభ్యుల నుంచి వివరాలు సేకరించారు. ఆమె డెంగ్యూతో మృతి చెందిందా లేదా అన్న విషయాన్ని విలేకరులు విచారిం చగా ఆస్పత్రి రిపోర్టు వస్తేకానీ చెప్పలేమని డాక్టర్ మంజూష వివరించారు.



మృతి చెందిన అఖిల మృతదేహం

మృతదేహాన్ని సందర్శించి ఆర్థిక సాయం అందించిన ఎంపీపీ రాజా

అఖిల మృతి చెందిన సమాచారం అందుకున్న కంకిపాడు మండల పరిషత్ అధ్యక్షుడు దేవినేని రాజా దళితవాడలోని ఆమె మృతదేహాన్ని సందర్శించారు. కుటుంబసభ్యులను పరామర్శించి, ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట సర్పంచ్ వజ్రకుమారి, ఎంపీటీసీ సభ్యుడు కొండా నాగేశ్వరరావు ఉన్నారు.



గొడవర్రులో గోపి హత్యకు కారణమైన బోసును విలేకరుల ముందుకు ప్రవేశ పెట్టిన సీఐ శ్రీధర్, ఎస్సై హనీష్ బాబు

గోపి హత్యకు కారణమైన బోసు అరెస్టు

కంకిపాడు : గోపి హత్యకు కారణమైన బొబ్బా బోసును అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచ్చినట్లు సీఐ కె.శ్రీధర్‌కుమార్ పేర్కొన్నారు. బోసును అరెస్టు చేసి శుక్రవారం విలేకరుల ముందు ప్రవేశ పెట్టారు. సీఐ శ్రీధర్ కుమార్ స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గొడవర్రు గ్రామానికి చెందిన పాలే రుగా పేరు మోసిన గోపి హత్యకు కారణమైన అదే గ్రామానికి చెందిన రైతు బొబ్బా బోసును అరెస్టుచేసి కోర్టు ముందుకు హాజరు పర్చినట్లు తెలిపారు. బోసును కొట్టడంతో మనస్తాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడినట్లు గుర్తించా మని, సెక్షన్ 306 కింద కేసు నమోదు చేశామని పేర్కొన్నారు. పోస్టుమార్టం అనంతరం వైద్యులు ఇచ్చిన నివేదిక మేరకు కేసును అవసరమైతే మారుస్తా మని సీఐ శ్రీధర్ పేర్కొన్నారు. సమావేశంలో ఎస్సై హనీష్‌బాబు పాల్గొన్నారు.

ఆత్మహత్య కేసులో ముగ్గురి అరెస్టు

చిట్టినగర్ : వివాహిత ఆత్మహత్య కేసులో భర్త, అత్తమామలను శుక్రవారం కొత్తపేట పోలీసులు అరెస్టు చేశారు. కేఎల్‌రావునగర్ నాలుగోలైన్‌లో గజేంద్ర రఘువరన్ కుటుంబంతో ఉం టాడు. ఏడేళ్ల క్రితం గుంటూరు జిల్లా ఫిరంగి పురం మండలానికి చెందిన కోటేశ్వరమ్మతో వివాహమైంది. ఇద్దరు మగపిల్లలు. కొంతకాలంగా అత్త భారతి, మామ పున్నారావు, ఆడపడుచు చంద్రిక కోటేశ్వర మ్మను వేధింపులకు గురి చేస్తున్నారు. భర్తకు చెప్పినా పట్టించుకునేవాడు కాదు. దీంతో మంగళవారం అత్తాకోడళ్ల మధ్య ఘర్షణ జరిగింది. అత్త తిరుపతిలో ఉన్న తన కుమార్తె చంద్రికకు ఫోన్‌చేసి చెప్పగా ఆమె ఫోన్‌లో కోటేశ్వరమ్మను తిట్టింది. రాత్రి డ్యూటీ ముగించుకొని ఇంటికి వచ్చిన భర్తతో విషయం చెప్పినా పట్టించుకోక పోవడంతో మనస్తాపానికి గురైన కోటేశ్వరమ్మ 11 గంటల సమ యంలో గదిలోకి వెళ్లి గడియపెట్టుకుంది. భార్య రాత్రి నుంచి బయటకు రాక పోయినా పట్టించుకోకుండా భర్త రఘు మరుసటి రోజు ఉదయం డ్యూటీ వెళ్లి పోయాడు. గుంటూరులోని అతని బావమరిది వేణుగోపాల్ ఇంటి వెళదామని అడుగ్గా నువ్వువెళ్లు తరువాత వస్తానని చెప్పాడు. వేణుగోపాల్ అక్కఇంటికి రాగా పిల్లలు ఇద్దరే కన్పించారు. అమ్మ ఏదని అడగ్గా రాత్రి నుంచి గదిలోనే ఉందని చెప్పగా అనుమానం వచ్చి తలుపు లు పగలగొట్టి చూడగా కోటేశ్వ రమ్మ ఉరివేసుకొని వేలాడుతోంది. మృతురాలి తండ్రి అప్పయ్య పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు దర్యాప్తు చేస్తున్నారు. నిందితులు అత్త భారతి, మామ పున్నారావు, భర్త రఘువీర్‌ను అరెస్టు చేశారు.

అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి

ఉయ్యూరు : ముదునూరు దళితవాడకు చెందిన పి.భవాని (33) అనుమా నాస్పద స్థితిలో మరణించింది. దళితవాడ సమీపంలోని ఊరచెరువులో గురు వారం ఆమె మృతదేహం కన్పించడంతో స్థానికులు కుటుంబసభ్యులకు సమా చారం అందించారు. భర్త శ్రీనివాసరావుతో కొంతకాలంగా కుటుంబ కలహాలున్న నేపథ్యంలో ఆమె ఆత్మహత్యచేసుకుని ఉండవచ్చని అనుమానిస్తున్నారు. భవాని తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతిగా కేసు దర్యాప్తు చేస్తున్న ట్టు రూరల్ ఎస్సై రామారావు తెలిపారు. ఉయ్యూరు ప్రభుత్వ వైద్యశాలలో శుక్ర వారం మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించారు.

బ్యాంకులో మహిళకు టోకరా

● డబ్బులు లెక్కించి రూ.34 వేలు మాయం ● పికప్ గ్యాంగ్ పనిగా గుర్తింపు

గవర్నరుపేట (వన్‌టౌన్) : చిల్లరలో కొంత తగ్గించి ఇవ్వడం... తిరిగి అడి గితే కళ్ల ముందే లెక్కించి మరికొంత సొమ్ము ను మాయం చేయడం.... ఇదీ పికప్ గ్యాంగ్ ఆపరేషన్. బస్టాండ్‌లో వరుసగా ప్రయాణికులను మోసం చేసిన ఈ గ్యాంగ్‌ను ఇటీవలే పోలీసులు అరెస్టు చేశారు.

ఇప్పుడు ఈ గ్యాంగ్ కన్ను బ్యాంకులపై పడింది. గవర్నరుపేట ఆలీబేగ్‌వీధి లోని ఎస్‌బీఐలో ఓ మహిళను ఇలా మోసం చేశాడు ఓ మాయగాడు. దుర్గా పురానికి చెందిన కర్రే విజయకుమారి ఎస్‌బీఐలో జమ చేయడానికి రూ.3 లక్ష లు తీసుకొచ్చింది. ఆమె డిపాజిట్ ఫారం రాస్తుండగా గుర్తుతెలియని వ్యక్తి వెళ్లాడు. ఫారం తప్పు రాస్తున్నారని చెప్పి, డబ్బులను తీసుకొని లెక్కించాడు. అతడికి థ్యాంక్స్ చెప్పి విజయకుమారి కౌంటర్ వద్దకు వెళ్లి క్యాషియర్‌కు డబ్బులు ఇచ్చింది. లెక్క చూస్తే రూ.34 వేలు తక్కువ వచ్చింది. దీంతో కంగు తిన్న ఆమె గవర్నరుపేట పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈపని పికప్ గ్యాంగ్ సభ్యుడే చేశాడని పోలీసులు అనుమానిస్తున్నారు.

అనారోగ్యంతో మహిళ ఆత్మహత్య

సూర్యారావుపేట (వన్‌టౌన్) : దుర్గాపురానికి చెందిన కె.ఉమామహే శ్వరి(36) గురువారం అర్థరాత్రి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఆమె కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతోందని, అందువల్లే ఆత్మహత్య చేసుకుందని ఆమె తండ్రి కొత్తపల్లి అంకమరావు సూర్యారావుపేట పోలీసులకు శుక్రవారం ఫిర్యాదు చేశాడు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేశారు.

రెడ్డిగూడెంలో రైతు ఆత్మహత్య

రెడ్డిగూడెం : వరి పొలానికి పురుగుల మందు పిచికారీ చేయడానికి వెళ్లిన రైతు వెంట తీసుకెళ్లిన మందునే తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన జిల్లాలోని రెడ్డిగూడెం మండలం కూనపరాజుపర్వలో శుక్రవారం చోటు చేసుకుంది. కూనపరాజు పర్వకు చెందిన నాగేశ్వరరావు తన పంట పొలంలోకి శుక్రవారం ఉదయం పురుగుమందు పిచికారీ చేయడానికి వెళ్లి అదే మందు తాగి కుటుంబ సభ్యులకు ఫోన్‌చేసి సమాచారమిచ్చాడు. దీంతో వారు హుటాహుటిన సంఘటనా స్థలానికి వెళ్లి నూజివీడు అమెరికా ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ అతను మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. భార్య పి.విజయమ్మ రెడ్డిగూడెం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో ఎస్సై సతీష్ కుమార్ కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలి

- నేర సమీక్షా సమావేశంలో ఎస్పీ త్రిపాఠి-

(ఆంధ్రజ్యోతి-మచిలీపట్నం)

జిల్లాలో ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలని దీనిపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించాలని ఎస్పీ సర్వశ్రేష్ట త్రిపాఠి ఆదేశించారు. బందరు, గుడివాడ సబ్ డివిజన్ల నేర సమీక్షా సమావేశం జిల్లా పోలీసు కార్యాలయంలో శుక్ర వారం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ఇసుక రవాణాదారులు సంబంధిత పత్రాలను రవాణా సమయంలో తప్పనిసరిగా దగ్గర ఉంచుకోవా లన్నారు. ఇసుక అక్రమ రవాణాను ఉపేక్షించేది లేదన్నారు. కృష్ణా, దాని ఉప నదుల్లో నాణ్యమైన ఇసుక లభ్యమవుతున్నందున అక్రమ రవాణాకు పాల్పడు తున్నారన్నారు. వారిని అరికట్టేందుకు పోలీసు సిబ్బంది అప్రమత్తంగా వ్యవహ రించాలన్నారు. అనంతరం బందరు, అవనిగడ్డ సబ్ డివిజన్ పరిధిలో నమో దైన కేసుల పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. దర్యాప్తు వేగవంతం చేయాలని సూచించారు. కేసుల పురోగతిని ఎప్పటికప్పుడు తన దృష్టికి తీసుకురావాల న్నారు. తప్పిపోయిన, ఇంటినుంచి వెళ్ళిపోయిన వారి విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. అనుమానితులపై నిరంతరం నిఘా కొనసాగాలన్నారు. నేరస్తులు తమ పరిధిని విస్తృతం చేసుకుంటున్నారని, పోలీసు అధికారులు, సిబ్బంది మరింత అప్రమత్తంగా మెలగాలన్నారు.

విద్యుదాఘాతంతో రైతు మృతి

జగ్గయ్యపేటరూరల్ : అనుమంచిపల్లిలో శుక్రవారం విద్యుదాఘాతంతో రైతు కొంగర పుల్లారావు(42) మృతి చెందాడు. అతను ముత్యాలమ్మ గుడి సమీపంలో వారం క్రితం రెండు ఎకరాల్లో వరినాట్లు వేశాడు. తెలంగాణ రాష్ట్రంలో కురుస్తున్న వర్షాలకు పాలేరు నది వరద ఉధృతి పెరిగింది. నదికి అనుసంధానంగా ఉన్న కాసవరం సప్లయి చానల్‌కు వరదనీరు పోటెత్తడంతో వరిపొలాలు మునిగి పొలంగట్లు తెగిపోయాయి. గట్లు పూడ్చేందుకు మట్టి దొరకడం కష్టమని ఇంటి నుంచి గడ్డిమోపు ఎత్తుకుని పొలం గట్లపై నడుస్తూ వెళుతున్నాడు. బురదనీటిలో కాలు జారి గట్టు పక్కన ఉన్న ట్రాన్స్‌ఫారమ్ వైర్లు తగలడంతో విద్యుదాఘతానికి గురై అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న చిల్లకల్లు పోలీసులు కేసు నమోదు చేశారు.

జగన్ మానసిక స్థితిపై వైసీపీ నేతలకు అనుమానం

జి.కొండూరు: ముఖ్యమంత్రి చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న జగన్ మానసిక స్థితిపై వైసీపీలోని విజ్ఞత గల నేతలకు అనుమానాలు వస్తున్నాయని టీడీపీ జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు, మండల కార్యదర్శి కొల్లి నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ జగన్ ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధంగా, అభ్యంతరకరమైన హావభావాలతో ముఖ్యమంత్రిని నడిరోడ్డుపై కాల్చి చంపండని, ఉరేయండని అనడం బాధాకరమన్నారు.

సినిమాలు

(మైలవరం)
సంఘమిత్ర: లై
నారాయణ : నేనే రాజు నేనే మంత్రి



పినపాక రోడ్డులో మొక్కలు నాటుతున్న నేతలు, అధికారులు

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

జి.కొండూరు: ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటి వాటిని సంరక్షిచాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని ప్రముఖ పారిశ్రామిక వేత్త కాగిత వెంకటేశ్వరరావు అన్నారు. వనం - మనంలో భాగంగా వెలుగు ఆధ్వర్యం లో ఇచ్చిన మొక్కలను పినపాక రోడ్డు వెంట జి.కొండూరులో ఆయన అధికారులు, నేతలతో కలిసి నాటారు. జి.కొండూరు - పినపాక రోడ్డు వెంట జి.కొండూరు పొలిమేర వరకు పెరిగిన ముళ్ల పొదల్ని ఆయన తన సొంత నిధులతో తొలగించి రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటుతామని ప్రకటించారు. ఈకార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్ష, కార్యదర్శులు ఉయ్యూరు వెంకట నరసింహారావు, కొల్లి నాగేశ్వరరావు, నీటి సంఘం ఉపాధ్యక్షుడు మరీదు నరసింహారావు, గ్రామ పార్టీ కార్యదర్శి పటాపంచల నరసింహారావు, ఎంపీడీవో బి.ఎం.లక్ష్మీకుమారి, జి.కొండూరు, పినపాక సర్పంచ్‌లు పజ్జూరు అంజన, గరికపాటి స్వామి దాసు, ఏపీఎం సురేష్, బాధినేని సీతారామరాజు, పజ్జూరు రవికుమార్ (వెంకయ్య), మండాది కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



పట్టాదారు పాస్ పుస్తకం అందిస్తున్న తహసీల్దార్

భూ సమస్యలు పరిష్కరించుకోవాలి

జి.కొండూరు: మండల పరిధిలోని తెల్లదేవరపాడు, సున్నంపాడు గ్రామాల్లో శుక్రవారం మీఇంటి మీభూమి గ్రామ సభలు జరిగాయి. తెల్లదేవరపాడులో 11 మంది, సున్నంపాడులో 12 మంది రైతులు భూ సమస్యలను పరిష్కరించాలని రెవెన్యూ అధికారులకు అర్జీలను అందజేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కె.సుధారాణి మాట్లాడుతూ గ్రామ సభల ద్వారా రైతులు వారి భూమి వివరాలు తెలుసుకొని వాటిని సరి చేసుకునే అవకాశం ప్రభుత్వం కల్పించిందన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు పొన్నెకంటి అనిత, రమణ, ఆర్.ఐ షీమా, హౌసింగ్ ఏఈ కుమార్, వీఆర్వోలు పాల్గొన్నారు.

● నిర్లక్ష్యానికి నిదర్శనం

ఈ ఫొటోను ఒకసారి చూడండి. విద్యుత్‌శాఖ నిర్లక్ష్యానికి నిదర్శనంగా నిలుస్తుంది. విద్యుత్ వైర్లకు పచ్చని తీగె ఎలా అల్లుకుందో .. మండల కేంద్రమైన జి.కొండూరు థియేటర్ రోడ్డులోని విద్యుత్ స్తంభం వైర్లకు పచ్చని తీగె అల్లుకుంది. ప్రమాదాలు జరగకముందే విద్యుత్‌శాఖ సిబ్బంది స్పందిస్తే మంచిది.

(జి.కొండూరు)



దయనీయం..!

● నడవలేని స్థితిలో రోడ్లు
● మురుగునీటి మధ్యే ఆవాసాలు
● ముసురుతున్న దోమలు
● ఇదీ వెల్లటూరు దళితవాడ దుస్థితి

దళితవాడలు పాలకుల దయకు నోచుకోకుండా దయనీయ స్థితిలోనే ఉంటున్నాయి. మౌలిక వసతుల కల్పనలో వెనుకబడే ఉన్నాయి. పాలకులు మారినా, ప్రభుత్వాలు మారినా స్థితిగతుల్లో మార్పు రావడం లేదు. ప్రజలకు అవస్థలు తప్పడం లేదు. మురుగు నీరు నిలిచిన రోడ్లు, వీధి దీపాలు సవ్యంగా లేని వీధులు, భరించ లేని దుర్గంధం వెదజల్లే మురుగు మధ్య సహజీవనంతో దళితవాడలున్నాయంటే పాలకుల పని తీరు ఎలా ఉందో ఇట్టే అర్థమవుతోంది.



రోడ్డుపైన మురుగు నీటిలో నడుస్తున్న స్థానికులు

వెల్లటూరు (జి.కొండూరు)

మండల పరిధిలోని వెల్లటూరులోని దళితవాడ వాసుల కష్టాలు అన్నీ ఇన్ని కావు. దళితవాడలోని 8వ వార్డులో పలు పల్లపు రోడ్లు నడిచేందుకు వీలు లేకుండా ఉన్నాయి. మురుగు నీరు రోడ్డు మీదే నిల్వ ఉంటుంది. దీంతో కనీసం జనం రోడ్లపై నడిచే వీలు లేదు. రోడ్లు ఉన్నా ఇళ్లల్లో నుంచి బయటకు వచ్చే పరిస్థితి లేదు. ఇంటి నుంచి బయటకు వచ్చినా బురదలో దిగకుండా ఉండలేని పరిస్థితి. ఇక్కడ కొన్ని ఇళ్ల ప్లాట్లు ఖాళీగా ఉంటున్నాయి. అవి పల్లంగా ఉండటంతో వాటిల్లో వర్షపు నీరు నిల్వ ఉంటుంది. ముళ్ల చెట్లు పెరిగి పోయాయి. ఖాళీ నివేశన స్థలాల్లో వర్షపు నీరు నిల్వ ఉండటంతో ఆప్రాంతమంతా తటాకాన్ని తలపిస్తుంది. మురుగు బయటకు పోయే మార్గం లేదు. దోమపోటుతో పలువురు జ్వరాల బారిన పడ్డారు. నడిచే వీలులేని రోడ్లపై వృద్ధులు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా పాలకులు, అధికారులు స్పందించి దళితవాడను బాగు చేయాలని పలువురు కోరుతున్నారు.

దోమల మయం



మాఇంటి పక్కనే మురుగు నీరు నిల్వ ఉంటుంది. దీంతో దోమలు విపరీతంగా పెరిగి చాలా మంది జ్వరాలతో అల్లాడిపోతున్నారు. మాగోడు వినే వారు లేడు. అధికారులకు చెప్పినా ఫలితం శూన్యం

-కుక్కమల్ల సీతరాజు (స్థానికుడు)

రోడ్లపై నడవలేకున్నాం



రోడ్ల నిండా బురద, వర్షపు నీరు. అసలు ఇళ్లలోకి వెళ్లే పరిస్థితి లేదు. మా వీధిలో నడవ లేకున్నాం. పక్క వీధి గుండా నడిచి ఇళ్లలోకి వెళుతున్నాం. మా బాధలు తీర్చే నాధుడు కరువయ్యాడు.

-మంద రాసిమ్మ (స్థానికురాలు)



అధ్వానంగా ఆత్కూరు రోడ్డు

గోతులు పూడ్చరూ..!

జి.కొండూరు: స్థానిక ఆత్కూరు రోడ్డులోకి ప్రవేశించే చోట నీరు పోయే దారి లేదు. పైగా భారీ వాహనాల దెబ్బకు రోడ్డుపై పెద్ద పెద్ద గోతులు పడ్డాయి. వాటిలో వర్షపు నీరు నిల్వ ఉంటుంది. దీంతో గోతులు మరీ పెద్దవి అయ్యాయి. సుమారు 30 మీటర్ల మేర రోడ్డు గోతులు పడ్డాయి. గుంతల్లో పడి గ్రామానికి చెందిన ఓ వైద్యుడు గాయపడ్డాడు. గోతులు ఎంత లోతు ఉన్నాయో తెలియక వాహనచోదకులు పలు అవస్థలు పడుతున్నారు.

విద్యుత్ సరఫరా నిలిపివేత నేడు

మైలవరం (జి.కొండూరు): మైలవరం విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో నేడు శనివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఏపీఎస్‌పీడీసీఎల్ ఏఈ వై.జగన్‌మోహన్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మెయిన్‌లైన్ల మరమ్మతుల అనంతరం విద్యుత్ సరఫరాను పునరుద్ధరిస్తామని ఆయన తెలిపారు. వినియోగదార్లు ఈమార్పును గమనించాలని ఆయన కోరారు.

చంద్రన్న బీమా పేద కుటుంబాలకు వరం

గొల్లపూడి : చనిపోయిన పేద, మధ్య తరగతి కుటుంబాల వారికి చంద్రన్న బీమా ఎంతగానో ఉపయోగపడుతుందని సర్పంచ్ సాధనాల వెంకటేశ్వరమ్మ తెలిపారు. శుక్రవారం గొల్లపూడి మౌలానగర్ కాలనీలో అఫ్తబ్ అనే మహిళ మృతి చెందింది. ఆమె భర్త మజ్దుల్‌కు రూ.ఐదు వేలు మట్టి ఖర్చుల నిమిత్తం అందించినట్లు తెలిపారు. మైలవరం నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు షేక్ ఖరిముల్లా మాట్లాడుతూ దేశంలో ఎక్కడాలేని విధంగా రాష్ట్రంలో చనిపోయిన వారికి చంద్రన్న బీమాను ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. చంద్రన్న బీమా పేద ప్రజలకు చక్కటి వరం అని అన్నారు.



బీమా సొమ్ము అందజేస్తున్న సర్పంచ్

● అసంపూర్తిగా అంగన్‌వాడీ కేంద్రం

మండల కేంద్రమైన జి.కొండూరులో లక్ష్మీ నృసింహ స్వామి ఆలయం వద్ద బీసీ ఏరియాలో ఏడాదిగా అంగన్‌వాడీ భవనం అసంపూర్తిగానే మిగిలి ఉంది. నిధుల లేమితో ఈభవనం ఇలా అసంపూర్తిగా ఉండి పోతుంది. అంగన్‌వాడీకి సొంత భవన నిర్మాణానికి రూ.4.25 లక్షల నిధులు వెచ్చించడంతో అవి ఎటూ సరిపోలేదు. ఉన్న నిధులతో ఏడాది క్రితం భవనానికి శ్లాబు వేసి వదిలేశారు. గోడలు నిర్మించలేదు. దీంతో అంగన్‌వాడీకి సొంత భవనం కల నెరవేరలేదు. దీంతో ఇరుకు అద్దె గదుల్లోనే పిల్లలు కాలం వెల్లదీస్తున్నారు. ఇప్పటికైనా నేతలు, అధికారులు స్పందించి అసంపూర్తి భవనాన్ని పూర్తి చేయాలని పలువురు కోరుతున్నారు. (జి.కొండూరు)



మహాలక్ష్మీ అమ్మవారికి ప్రత్యేక పూజలు

మైలవరం టౌన్: స్థానిక రాజాపేటలోని మహాలక్ష్మీ అమ్మవారికి శుక్రవారం మహిళలు పూజలు నిర్వహించారు. పాడి,పంటలు బాగా పండాలని కోరుతూ ప్రతి ఏడాది శ్రావణమాసంలో అమ్మవారికి మహిళలు పూజలు నిర్వహిస్తుంటారు. డప్పు వాయిద్యాలతో అమ్మవారిని పలు వీధులలో ఊరేగించి అనంతరం అమ్మ వారికి, వేపచెట్టుకు నీళ్లతో అభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు జరిపారు.


పూజలు నిర్వహిస్తున్న భక్తులు

పట్టిసీమతో సాగు కళ

- పోలవరం కాల్వ నుంచి మోటార్లతో నీళ్లు లిఫ్టింగ్
- రెండు వేల ఎకరాల్లో వరి సాగు
- చెరువు ఆయకట్టు రైతుల హర్షం
- పార్టీలకు అతీతంగా ఎమ్మెల్యే వంశీకి అభినందన


రూరల్ మండలంలో చెరువు ఆయకట్టులో నాట్లు వేస్తున్న కూలీలు

విజయవాడ రూరల్: వర్షం పడితేగానీ పంటలు వేయలేని పరిస్థితి. ఒకవేళ వర్షం కురిసినా చెరువుల్లో నీరు రాకపోతే వేసిన పంటలు ఎండిపోయే దుర్భర స్థితి. ఒకటి కాదు రెండు కాదు కొన్నేళ్ల నుంచి ఈ సమస్య చెరువు కింద ఆయకట్టుదారులను వెంటాడుతోంది. పోలవరం కుడి ప్రధాన కాల్వ నిర్మాణంతో కొండ ప్రాంతాల నుంచి వచ్చే వాగులూ మూసుకుపోవటంతో ఇక చెరువు ఆయకట్టు కథ కంచికి చేరిందనే నిర్ణయానికి రైతులు వచ్చేశారు. పట్టిసీమ ఎత్తిపోతల పథకం నుంచి గోదావరి నీరు పోలవరం కాల్వ ద్వారా కృష్ణాలోకి వెళుతోంది. కళ్లెదుటే గోదారమ్మ పరుగులు పెడుతున్నా, ఆ నీటిని మళ్లించుకునే మార్గం లేక దైన్యంగా చూస్తూ ఉండిపోయారు రైతులు. సరిగ్గా అదే సమయంలో గన్నవరం ఎమ్మెల్యే వల్లభనేని వంశీ రైతులకు నేను అండగా ఉన్నానంటూ ముందుకు వచ్చారు. నియోజకవర్గంలోని విజయవాడ రూరల్, గన్నవరం, బాపులపాడు మండలాల్లోని పలు గ్రామాలకు మోటార్లను అందజేశారు. పోలవరం కాల్వ పక్కనే వీటిని ఏర్పాటు చేసి, విద్యుత్ కనెక్షన్ ఇప్పించారు. అనంతరం మోటార్లతో నీటిని తోడి చెరువుల్లోకి వెళ్లే వాగులోకి నీటిని లిఫ్ట్ చేశారు. దీంతో రెండేళ్ల నుంచి నియోజకవర్గ రైతులు రెండు పంటలను పండిస్తున్నారు. కృష్ణాడెల్టా ఆయకట్టు చివరి భూములు తీవ్ర నీటి ఎద్దడిని ఎదుర్కొంటున్నా, విజయవాడ రూరల్, గన్నవరం, బాపులపాడు మండలాల్లో రైతులు వ్యవసాయ పనులలో నిమగ్నమయ్యారు. రూరల్ మండలంలోని నున్న, పాతపాడు, కుందావారి కండ్రిక (విజయవాడ సెంట్రల్), మంగళాపురం, పి నైనవరం, అంబాపురం గ్రామాల్లో సుమారు రెండు వేల ఎకరాల్లో చెరువు ఆయకట్టులో రెండేళ్ల నుంచి ఖరీఫ్, రబీ పంటలను రైతులు సాగు చేసుకుంటున్నారు. ఏటా ఖరీఫ్, రబీ సీజన్లలో మోటార్లతో పోలవరం కాల్వలోకి వచ్చే గోదావరి నీటిని లిఫ్ట్ చేసి చెరువులను నింపుతున్నారు. నున్న జంగమవాని చెరువు, ఎర్ర చెరువు, పుల్లయ్య చెరువు, బూర్గుల చెరువు కింద వెయ్యి ఎకరాలు, పాతపాడు, కుందావారి కండ్రిక, పి నైనవరం, అంబాపురంలో మరో వెయ్యి ఎకరాల ఆయకట్టు పట్టిసీమ ఎత్తిపోతల పథకం ద్వారా సాగుకానుంది.


నిండుకున్న నున్న ఎర్ర చెరువు


మోటార్లను ఆన్ చేసిన వంశీ (ఫైల్)

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

రెడ్డిగూడెం: ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని మురుగునీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవడం వలన సీజనల్ వ్యాధులు ప్రబలకుండా నిర్మూలించవచ్చునని ఎంపీడీవో రామకృష్ణ నాయక్ అన్నారు. మండల పరిధిలోని ఓబులాపురం, సీతారాంపురం గ్రామాల్లో శుక్రవారం దోమల మందును పిచికారీ చేశారు. ఓబులాపురంలో నిర్వహిస్తున్న పారిశుధ్య పనులను ఎంపీడీవో పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని పంచాయతీల్లో దోమల మందును పిచికారీ చేశామని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి జనార్దన్ కుమార్, హెల్త్ అసిస్టెంట్ సత్యం, పీహెచ్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.

అనధికారికంగా మద్యం విక్రయిస్తే చర్యలు

రెడ్డిగూడెం: మద్యం బెల్టుషాపులు నిర్వహించే వారిపై పీడీయాక్ట్ కింద కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని విస్సన్నపేట ఎక్సైజ్ సీఐ సత్యనారాయణ అన్నారు. మండల పరిధిలోని బూరుగగూడెం గ్రామానికి చెందిన గుంటక కళ్యాణ్ కుమార్‌రెడ్డి బెల్టుషాపు నిర్వహిస్తూ పట్టుబడటంతో 20 మద్యం సీసాలను స్వాధీనం చేసుకుని అతన్ని అరెస్టు చేసి తహసీల్దార్ జి. శివకుమార్ ఎదుట బైండోవర్ చేసినట్లు సీఐ తెలిపారు.

కుదపలో టీడీపీ సమావేశం నేడు

రెడ్డిగూడెం: మండల టీడీపీ సమావేశంను శనివారం ఉదయం పది గంటలకు కుదపలో నిర్వహించనున్నట్లు మండల టీడీపీ అధ్యక్షుడు ముప్పిడి నాగేశ్వరరెడ్డి తెలిపారు. ఈ సమావేశానికి మండలంలోని అన్ని గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని కోరారు.

ఓబులాపురంలో మీ ఇంటికి మీ భూమి

రెడ్డిగూడెం: మీ భూమి మీ ఇంటికి కార్యక్రమం ద్వారా రైతులు తమ భూమి వివరాల్లో ఉన్న సమస్యలను పరిష్కరించుకోవాలని తహసీల్దార్ శివకుమార్ అన్నారు. మండల పరిధిలోని ఓబులాపురంలో శుక్రవారం రెవెన్యూ అధికారులు మీ ఇంటికి మీ భూమి గ్రామసభ నిర్వహించారు. 29 మంది రైతులు భూమి సమస్యలపై అర్జీలు అందజేసినట్లు శివకుమార్ తెలిపారు. ఎనిమిది మంది రైతులకు నూతన ఈ పాస్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామకృష్ణనాయక్, ఆర్ఐ కరీముల్లా, సర్పంచ్ వేముల వెంకయ్య, వీఆర్వోలు పార్థసారథి, చెన్నారావు, రవీంద్ర పాల్గొన్నారు.


కృష్ణుడు, గోపికల వేషధారణలలో చిన్నారులు

ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి

మైలవరం టౌన్: స్థానిక శ్రీచైతన్య పాఠశాలలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలలో చిన్నారులు అలరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు టి. శేషుబాబు మాట్లాడుతూ శ్రీకృష్ణుడి లాగా జీవితంలో నీతి, ధర్మం పాటిస్తే ఉన్నతశిఖరాలను అధిరోహించవచ్చున్నారు. విద్యార్థులు కలిసి మెలిసి ఉండాలన్నారు. ఈకార్యక్రమంలో గురుప్రసాద్, శ్యామ్‌సన్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడు ప్రసాద్‌కు ఘన సన్మానం

రెడ్డిగూడెం: మండల పరిధిలోని రంగాపురం ప్రాథమిక పాఠశాలలో ఎనిమిది సంవత్సరాల పాటు ఉపాధ్యాయుడుగా బాధ్యతలు నిర్వహించి బదిలీపై నాగులూరు పాఠశాలకు వెళ్లిన అనుగ్రహ ప్రసాద్‌ను శుక్రవారం పాఠశాల సిబ్బంది, ప్రజాప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా సర్పంచ్ అద్దేపల్లి జమలమ్మ మాట్లాడుతూ పాఠశాలకు కావాల్సిన మౌలిక వసతుల కల్పనకు ఎంతో కృషి చేశారని, విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యను అందించారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు వెంకటేశ్వరమ్మ, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రమణదాసు, ఉపాధ్యాయులు శైలశ్రీ, అరుణ, సత్యవాణి, ప్రసాద్, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కట్టు కొయ్యల తొలగింపు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

జి.కొండూరు: వెల్లటూరు పుల్లుడు డొంకలో సీసీ రోడ్డు పక్కన గేదెల్ని కట్టేసే కట్టు కొయ్యల్ని పంచాయతీ కార్యదర్శి వై.బసవలింగేశ్వరరావు శుక్రవారం తొలగింపచేశారు. ఈనెల పదిన ఇలా అయితే నడిచేది ఎలా అనే కథనంలో సిమెంట్ రోడ్డుకు అడ్డుగా గేదెల్ని, జీవాలను, ట్రాక్టర్స్‌తో పాటు ఇతర వాహనాలను నిలుపడంతో ప్రజలు పడుతున్న ఇబ్బందుల్ని వివరించడంతో పంచాయతీ వారు స్పందించారు. గేదెల కట్టుకొయ్యల్ని పంచాయతీ కార్యదర్శి వై.బసవలింగేశ్వరరావు దగ్గరుండి తొలగింపజేశారు.

ఘనంగా ఎన్ఎంయూ స్వర్ణోత్సవం

ఇబ్రహీంపట్నం: ఏపీఎస్ఆర్టీసీ నేషనల్ మజ్దూర్ యూనియన్ స్వర్ణోత్సవ వేడుకలు శుక్రవారం స్థానిక డిపోనందు యూనియన్ నేతలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ వ్యవస్థాపకుడు దివంగత నేత పి.రామ్మోహనరావు చిత్రపటానికి యూనియన్ నేతలు పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు ఎం.వి.రమణారెడ్డి జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.డి.పి.రావు, జోనల్ కార్యదర్శి టి.ఎల్‌రెడ్డి, కార్యదర్శి ఆర్.ఎస్.రావు తదితరులు పాల్గొన్నారు.

రామన్నగూడెంలో రెండు కుటుంబాలపై కేసు

హనుమాన్‌జంక్షన్: బాపులపాడు మండలం రామన్నగూడెంలో తరచూ ఘర్షణలకు పాల్పడుతూ గ్రామంలో అశాంతి కలిగిస్తున్న రెండుకుటుంబాల వారిపై జంక్షన్ పోలీసులు శుక్రవారం కేసులు నమోదు చేశారు.

రూ.25కే ఈ పాస్ పుస్తకం

మైలవరం టౌన్: మీసేవలో రూ.25లు చెల్లించి పాస్ పుస్తకానికి దరఖాస్తు చేసుకుంటే పావుగంటలోనే ఈపాస్ పుస్తకం జారీ చేయడం జరుగుతుందని మైలవరం తహసీల్దార్ కెవి శివయ్య అన్నారు. శుక్రవారం మైలవరం గ్రామ పంచాయతీ కార్యాలయంలో మీ ఇంటికి మీభూమి కార్యక్రమంను నిర్వహించారు. ఈసందర్భంగా తహసీల్దార్ శివయ్య మాట్లాడుతూ గతంలో పట్టాదార్ పాస్‌పుస్తకం పొందాలంటే 40 రోజులు పట్టేదన్నారు. మీసేవా ద్వారా దరఖాస్తు చేసుకున్న రైతులకు పావుగంటలనే రూ.25లకే ఈపాస్ పుస్తకం మంజూరు చేస్తున్నామన్నారు. ఈసందర్భంగా కొత్తగా మంజూరైన పాస్‌పుస్తకాలను రైతులకు అందజేశారు. గ్రామసభలో భూ సమస్యలపై రైతుల నుంచి 46అర్జీలు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లక్ష్మీ, జడ్పీటీసీ సభ్యుడు రాము, సర్పంచి కృష్ణవేణి, ఉపసర్పంచ్ షహనాబేగం, ఆర్ఐ లక్ష్మణరావు, వీఆర్వోలు, తదితరులు పాల్గొన్నారు.


పాస్‌పుస్తకం అందజేస్తున్న తహసీల్దార్

చనుపల్లివారిగూడెంలో న్యాయ విజ్ఞాన సదస్సు

చనుపల్లివారిగూడెం(గన్నవరం) : ఖాళీ నోట్లపై సంతకాలు చేయరాదని గన్నవరం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ఎం. వెంకటేశ్వరరావు అన్నారు. మండల పరిధిలోని చనుపల్లివారిగూడెంలో శుక్రవారం సాయంత్రం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు న్యాయవాది దాసరి భాగ్యలక్ష్మి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. రోజురోజుకు చట్టాల్లో మార్పులు వస్తున్నాయని చెప్పారు. నిర్భయ చట్టం కఠినంగా ఉంటుందన్నారు. గ్రామంలో శాంతియుత వాతావరణం ఉండేలా అందరూ కృషి చేయాలన్నారు. అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి డి.షర్మిళ, మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

విజయవాడ నగరానికే తలమానికంగా నిలవనున్న బెంజ్‌సర్కిల్ ఫ్లై ఓవర్ రెండో భాగం పనులకు రంగం సిద్ధమైంది. జాతీయ రహదారుల సంస్థ ఈ పనులకు నెలాఖరున బిడ్డింగ్ పిలవబోతోంది. ఇప్పటికే పార్ట్ - 1 పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. దీనికి అనుసంధానంగా పార్ట్ -2 నిర్మాణం కానుంది. వచ్చే సోమవారం దీనికి సంబంధించిన కన్సల్టెన్సీ సంస్థ నుంచి డీపీఆర్ రానుంది. టెండర్ల ప్రక్రియ ఢిల్లీలో జరగనుంది.



● బెంజ సర్కిల్ వద్ద జరుగుతున్న పనులు

- నెలాఖరుకు బెంజ్‌సర్కిల్ ఫ్లై ఓవర్ రెండో భాగానికి బిడ్డింగ్
- సోమవారం డీపీఆర్ అందచేయనున్న కన్సల్టెన్సీ సంస్థ
- పక్షం రోజుల్లో టెండర్ల ప్రతిపాదనలు సిద్ధం చేయనున్న ఎన్‌హెచ్
- ఢిల్లీలో బిడ్డింగ్ ఆహ్వానం

మలిఅడుగు

(ఆంధ్రజ్యోతి, విజయవాడ): బెంజ్‌సర్కిల్ ఫ్లై ఓవర్ రెండవ పార్ట్ పనులకు ఈ నెలాఖరున జాతీయ రహదారుల సంస్థ బిడ్డింగ్ పిలవబోతోంది. వచ్చే సోమవారం పార్ట్ - 2 కు సంబంధించి కన్సల్టెన్సీ సంస్థ నుంచి డీపీఆర్ రానుంది. డీపీఆర్ వచ్చిన తర్వాత బిడ్డింగ్ ప్రక్రియ ప్రారంభించటానికి పక్షం రోజుల సమయం పడుతుంది. బిడ్డింగ్ ప్రపోజల్స్‌ను ఇక్కడి అధికారులు రూపొందించాల్సి ఉంటుంది. పక్షం రోజుల్లో వీటికి సంబంధించిన ప్రతిపాదనలను ఎన్‌హెచ్ అధికారులు పూర్తి చేసి ఢిల్లీలోని ఉన్నతాధికారులకు పంపిస్తారు. ఢిల్లీలోనే పార్ట్-2 కు టెండర్లు పిలుస్తారు. టెండర్లలో పాలు పంచుకునే సంస్థలకు అవి చేయాల్సిన పనికి సంబంధించి తర్వాత ఇక్కడి ఎన్‌హెచ్ అధికారులు రిక్వెస్ట్ ఫర్ ప్రపోజల్స్ (ఆర్ఎఫ్‌పీ)ను విడుదల చేస్తారు. ఆర్ఎఫ్‌పీ ప్రకారం ఔత్సాహిక కాంట్రాక్టు సంస్థలు టెక్నికల్, ఫైనాన్షియల్ బిడ్లను సమర్పిస్తాయి. బెంజిసర్కిల్ ఫ్లై ఓవర్ పార్ట్ - 2 పనులకు సంబంధించి జాతీయ రహదారుల సంస్థ టెండర్లు పిలుస్తున్నప్పటికీ స్పందన వచ్చే విషయం అనుమానంగానే ఉంది. బెంజిసర్కిల్ ఫ్లై ఓవర్ పార్ట్ - 1 పనులు చేపడుతున్న దిలీప్ బిల్డ్ కాన్ సంస్థ మాత్రమే దీనికి బిడ్ వేసే పరిస్థితి కనిపిస్తోంది. ఏ సంస్థ ముందుకు రాకపోతే దిలీప్ బిల్డ్‌కాన్‌కు దక్కుతుంది. ఇంత దానికి టెండర్లు పిలవటం దేనికని, పార్ట్ - 1పనులు చేపడుతున్న దిలీప్ సంస్థకే అప్పగిస్తే సమస్య ఉండదు కదా అన్న వాదనలు కూడా వినిపిస్తున్నాయి. అయితే జాతీయ రహదారుల సంస్థ నిబంధనలను మీరి టెండర్లు పిలవకుండా సింగిల్ సంస్థకు కేటాయించలేమని, దేశంలో ఎక్కడా ఇలాంటివి జరగలేదని చెబుతోంది. వాస్తవానికి పార్ట్ - 1 టెండర్లకు సంబంధించి చూస్తే.. అప్పటి ఫ్లై ఓవర్ ప్రతిపాదన జ్యోతి కన్వెన్షన్ నుంచి నిర్మలా జంక్షన్ వరకు మాత్రమే ఉంది. ఆ తర్వాత పొడిగించాలని స్థానిక ప్రజా ప్రతినిధులు డిమాండ్ చేసినా, ప్రతిపాదనలు పంపినా ఎన్‌హెచ్ ఉన్నతాధికారులు తిరస్కరించారు. ఈ క్రమంలో విజయవాడ - మచిలీపట్నం నాలుగు లేన్ల జాతీయ రహదారి విస్తరణ పనులతో కలిపి ఫ్లై ఓవర్‌కు కూడా కలిపి టెండర్లు పిలవటం జరిగింది. టెండర్లలో దిలీప్ బిల్డ్‌కాన్ సంస్థ పాల్గొని ఏకంగా కాంట్రాక్టు దక్కించుకుంది. ఎన్‌హెచ్ అధికారులు అపాయింట్ డేట్ ఇవ్వగానే కాంట్రాక్టు సంస్థ తక్షణం విజయవాడ - మచిలీపట్నం విస్తరణ పనులు చేపట్టింది. ఇదే సందర్భంలో బెంజ్‌సర్కిల్ ఫ్లై ఓవర్ పనులకు సంబంధించి సమాయత్తమైంది. ఈ దశలో ప్రతిపాదిత ఫ్లై ఓవర్ నగర ట్రాఫిక్ సమస్యలను తీర్చటానికి సరిపోదన్న ఉద్దేశ్యంతో విజయవాడ ఎంపీ కేశినేని శ్రీనివాస్ రమేష్ హాస్పిటల్ జంక్షన్ వరకు పొడిగించాలని కేంద్ర స్థాయిలో ఒత్తిడి తీసుకు వచ్చారు. ఆ తర్వాత ఎన్‌హెచ్ ఉన్నతాధికారులు కూడా విజయవాడ వచ్చి క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసిన తర్వాత ఆరువందల మీటర్లకు పైగా ఉన్న పాత ఫ్లై ఓవర్ డిజైన్‌ను కాదని, మొత్తం ఒక కిలోమీటర్ ఫ్లైబడి నిడివితో రమేష్ హాస్పిటల్ జంక్షన్ వరకు పొడిగించటానికి అనుమతి ఇచ్చారు. దీంతో అదనంగా 800 మీటర్ల ఫ్లైబడి ఫ్లై ఓవర్‌ను నిర్మించాల్సి ఉంది. మొదటి 600 మీటర్లకు అప్పటికే టెండర్లు పిలవటంతో .. మళ్ళీ వాటిని రద్దు చేస్తే కాలహరణం జరుగుతుందని ఎన్‌హెచ్ భావించింది. అంతకు ముందు బీఓటీ విధానంలో టెండర్లు పిలిచినపుడు తీవ్రజాప్యం నెలకొనటంతో ఎన్‌హెచ్ అధికారులు ఈపీసీలో పిలిచిన టెండర్లను రద్దు చేయకూడదని భావించారు. ప్రస్తుత సెంట్రల్ డివైడర్ స్థానంలో నాలుగు వరసల ఫ్లైవర్‌ను నిర్మించాల్సి ఉండగా.. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ ఫ్లైవర్ విజయవాడకు ఐకానిక్‌గా ఉండాలన్న ఉద్దేశ్యంతో ప్రస్తుత గ్రీన్‌బెల్ట్ ప్రాంతంలో రెండు వరసలతో మూడు లేన్లతో ఒక్కో ఫ్లై ఓవర్ ఉండేలా డిజైన్ సెలెక్ట్ చేశారు. ఆ డిజైన్ ప్రకారమే పార్ట్-1 పనులు చేపట్టడానికి దిలీప్ బిల్డ్‌కాన్ సంస్థ అంగీకరించి మట్టినమూనాలను పరీక్షించింది. ప్రస్తుతం పనులు పతాక స్థాయిలో జరుగుతున్నాయి. పార్ట్-2 ఫ్లై ఓవర్ పనులకు సంబంధించి కూడా ఇదే డిజైన్‌తో పార్ట్-1కు అనుసంధానంగా చేపట్టవలసి ఉంది. దీనికి సంబంధించి టెండర్లు పిలవాల్సి ఉంది. పూర్తి ఫ్లైవర్ కాకుండా రెండవ పార్ట్‌కు టెండర్లు పిలవటంతో ఏ సంస్థ కూడా ముందుకు వచ్చే పరిస్థితి కనిపించటం లేదు. ఒకవేళ ఏదైనా సంస్థ ముందుకు వచ్చి దక్కించుకుంటే.. రెండు సంస్థల మధ్య సమన్వయం చాలా ముఖ్యం. దిలీప్ బిల్డ్‌కాన్ దక్కించుకుంటే టెక్నికల్‌గా సమస్యలేమీ ఉండవు. నెలాఖరుకు ఏం జరుగుతుందో వేచి చూడాల్సిందే.

సైబర్ నేరగాళ్లతో అప్రమత్తం

- సాంకేతికను అందిపుచ్చుకోండి
- డీజీపీ నండూరి సాంబశివరావు
- కేఎల్‌యూలో 'యాంత్రిక్ - 2017' ప్రారంభం

తాడేపల్లి : అధునాతన పరిజ్ఞానాన్ని దుర్వినియోగం చేస్తూ కొందరు సైబర్ నేరాలకు పాల్పడుతున్నారని, అటువంటి వారితో అప్రమత్తంగా ఉండాలని డీజీపీ నండూరి సాంబశివరావు అన్నారు. కేఎల్ యూనివర్సిటీలో మెకానికల్ విభాగం ఆధ్వర్యంలో రెండు రోజులపాటు నిర్వహించనున్న యాంత్రిక్ - 2017 సాంకేతిక ఉత్సవాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ అధునాతన సాంకేతి పరిజ్ఞానం కారణంగా ప్రపంచం వేగంగా ముందుకు వెళుతుందన్నారు. దానికి అనుగుణంగానే విద్యార్థులు తమ ఆలోచ నలను పెంపొందించుకోవాలని సూచించారు. అన్ని వర్గాల ప్రజల అవసరాలతో పాటు భవిష్యత్తును కూడా దృష్టిలో పెట్టుకుని వి నూత్న యంత్రాలను రూపొందించాలన్నారు. రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ కె.వి. సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలన్నారు. ఉద్యోగాలు పొందడం గొప్పకాదని, చేస్తున్న ఉద్యోగాలలో నైపుణ్యం, ప్రతిభ అవసరమన్నారు. నైపుణ్యం లేని కారణంగానే నిరుద్యోగం పెరుగుతుందన్నారు. తయారీరంగంతో పాటు ఇతర రంగాలలో సైతం మెకానికల్ ఇంజనీరింగ్ విద్యార్థులకు ఎన్నో అవకాశాలు ఉన్నాయన్నారు. కేఎల్‌యూ వీసీ డాక్టర్ ఎల్ఎస్ఎస్ రెడ్డి మాట్లాడుతూ యూనివర్సిటీలో పరిశోధనుకు ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. రూ.35 కోట్ల విలువ గల 110కి పైగా ప్రాజెక్టులను యూనివర్సిటీలో చేస్తున్నట్లు చెప్పారు. మెకానికల్ విభాగాధిపతి డాక్టర్ శ్రీనాధ్ మాట్లాడుతూ రెండు రోజుల సదస్సులో భాగంగా పేపర్, పోస్టర్ ప్రదర్శనతో పాటు నమూనాల ప్రదర్శన నిపుణులతో సదస్సులు, జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో కేఎల్‌యూ ప్రిన్సిపాల్ డాక్టర్ సుబ్బారావు, వై స్ట్రీక్స్ ఎండీ రత్నకుమార్, ఇస్రో చీఫ్ సిస్టం మేనేజర్ హెలెన్ బాసిల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





జ్యోతి ప్రజ్వలన చేసి యాంత్రిక్-2017ను ప్రారంభిస్తున్న డీజీపీ సాంబశివరావు, సావనీర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

జీఎస్టీపై వ్యాపారులకు అవగాహన



సదస్సులో ప్రసంగిస్తున్న ఎక్సైజ్ కమిషనర్ శ్రీహరి

ఆంధ్రజ్యోతి, గుంటూరు: కేంద్ర ప్రభుత్వం జాతీయ స్థాయిలో అన్ని రకాల పన్నులకు ఒకే విధానాన్ని ప్రవేశపెట్టిందని, దీనికి అనుగుణంగా జీఎస్టీ అమలులోకి వచ్చిందని సెంట్రల్ ఎక్సైజ్ కమిషనర్ శ్రీహరి తెలిపారు. లక్ష్మీపురంలోని ఏపీ కాటన్ అసోసియేషన్ హాలులో శుక్రవారం జీఎస్టీ అమలుపై వ్యాపారులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు ఏపీ కాటన్ అసోసియేషన్ అధ్యక్షుడు మంటా జగన్నాథం అధ్యక్షత వహించారు. శ్రీహరి మాట్లాడుతూ జీఎస్టీపై క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కొత్త పన్నుల విధానం అమలులోకి వచ్చిన తరవాత ప్రారంభంలో అనేక సమస్యలు ఉంటాయన్నారు. దశలవారీగా అన్ని పరిష్కారం అవుతాయన్నారు. కాటన్, స్పిన్నింగ్ మిల్లు, జిన్నింగ్ మిల్లుల యజమానులు అసోసియేషన్ల ఆధ్వర్యంలో వ్యాపారులకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ నాగేంద్రరావు, శ్రీనివాస్, కొర్రపాటి రామారావు, కృష్ణా, పెరుమాళ్ళ శంకర్ తదితరులు ప్రసంగించారు.

● డీపీఆర్ తయారీకి కేఎఫ్‌డబ్ల్యూ గైడ్‌లైన్స్ ● గైడ్‌లైన్స్ ప్రకారం కన్సల్టెన్సీ కోసం ఏఎంఆర్‌సీ టెండర్లు
● ఢిల్లీలో రామకృష్ణారెడ్డి బిజీ బిజీ ● లైట్ రైల్ ప్రాజెక్టుపై కేఎఫ్‌డబ్ల్యూ, ఏఎఫ్‌డీ సంస్థల సమావేశానికి హాజరు



లైట్ రైల్‌కు.. డీపీఆర్

(ఆంధ్రజ్యోతి, విజయవాడ): నగరానికి 'లైట్ రైల్' రవాణా వ్యవస్థకు సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) తయారు చేయటానికి రంగం సిద్ధం అవుతోంది. జర్మనీ ఆర్థిక సంస్థ కేఎఫ్‌డబ్ల్యూ డైరెక్షన్ మేరకు డీపీఆర్‌కు శ్రీకారం చుట్టాలని అమరావతి మెట్రో రైల్ కార్పొరేషన్ (ఏఎంఆర్‌సీ) భావిస్తోంది. డీపీఆర్ రూపకల్పనలో కేఎఫ్‌డబ్ల్యూ మార్గదర్శకాలను ఏఎంఆర్‌సీకి నిర్దేశించనుంది. కేఎఫ్‌డబ్ల్యూ సూచించే మార్గదర్శకాల మేరకు కన్సల్టెన్సీ కోసం టెండర్లు పిలవాలని నిర్ణయించింది. అతి తక్కువ వ్యవధిలోనే డీపీఆర్ ఇచ్చే విధంగా కన్సల్టెన్సీ సంస్థకు, ఏఎంఆర్‌సీ సూచించనుంది. లైట్ రైల్ ప్రాజెక్టుకు సంబంధించి ఢిల్లీలోకి ప్రధాన ఆర్థిక సంస్థలు కేఎఫ్‌డబ్ల్యూ, ఏఎఫ్‌డీల పిలుపు మేరకు ఏఎంఆర్‌సీ ఎండీ రామకృష్ణారెడ్డి ఢిల్లీ బయలుదేరి వెళ్ళారు. ఢిల్లీలో రెండు రోజుల పాటు ఆయన లైట్ రైల్ ప్రాజెక్టుకు సంబంధించి వివిధ దేశాలలో అమలు జరుగుతున్న విధానాలపై జరుగుతున్న చర్చలో పాల్గొన్నారు. అనేక దేశాలకు సంబంధించిన లైట్ రైల్ ప్రాజెక్టు ప్రజంటేషన్స్‌ను ఈ సందర్భంగా వీక్షించారు. విజయవాడలో ఏ విధంగా ఉంటే బాగుంటుందన్న దానిపై తర్వాత ఆర్థిక సంస్థలతో చర్చించటం జరిగింది. విజయవాడకు అనుగుణమైన లైట్ రైల్ ప్రాజెక్టు సాకారానికి సంబంధించి తగిన మార్గదర్శకాలను రూపొందించి ఇస్తామని ఆ దిశగా కన్సల్టెన్సీ సంస్థను టెండర్ల ద్వారా ఎంపిక చేసి డీపీఆర్ నివేదిక స్వీకరించాలని చెప్పినట్టు తెలుస్తోంది.

సర్వత్రా ఆసక్తి..

లైట్ రైల్ ప్రాజెక్టు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్య ప్రాజెక్టుగా ఉంటుందా? పీపీపీ విధానంలో చేపడతారా అన్న దానిపై మొదటి నుంచి ఆసక్తి నెలకొంది. ఏఎంఆర్‌సీ మాత్రం సాధ్యమైనంత మేర కేంద్ర, రాష్ట్ర భాగస్వామ్యంతో ముందుకు తీసుకు వెళ్లాలని భావిస్తోంది. విజయవాడ నగర జనాభాను, ఎఫ్ఐఆర్ఆర్ శాతం, ప్రాజెక్టు వ్యయానికి అవుతున్న ఖర్చును దృష్టిలో ఉంచుకుని ప్రత్యామ్నాయంగా లైట్ రైల్ ప్రాజెక్టు వైపు వెళ్లాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్న సంగతి తెలిసిందే. ఈ లైట్ రైల్ ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం అంగీకారం కావాల్సి ఉంటుంది. కేంద్ర ప్రభుత్వ అంగీకారం వస్తే.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో నిర్వహించటానికి అవకాశం ఉంటుంది. కేంద్ర ప్రభుత్వానికి నివేదించి అనుమతి తీసుకోవాలంటే.. ముందుగా లైట్ రైల్ ప్రాజెక్టుకు సంబంధించి డీపీఆర్ తయారు చేయించాలి.

ఈ డీపీఆర్‌ను రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించి, కేంద్ర ప్రభుత్వానికి పంపించాలి. సెంట్రల్ మానిటరింగ్ కమిటీ (సీఎంసీ) దీనిని ఆమోదించాల్సి ఉంది. దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం మెట్రో రైల్ ప్రాజెక్టుల పట్ల ఆసక్తి చూపిస్తోంది. మీడియం కంటే దిగువ మెట్రోలో లేదు. లైట్ రైల్ అనే ప్రత్యేక రవాణా వ్యవస్థలు ఉన్నాయి.

దేశవ్యాప్తంగా కేంద్రం మీడియం, హై మెట్రో ప్రాజెక్టులకు మాత్రమే ఇప్పటివరకు అనుమతి ఇచ్చింది. విజయవాడలో మెట్రో ప్రాజెక్టుల పట్ల ప్రభుత్వం ఆసక్తి చూపించటం లేదు. లైట్ రైల్ ప్రాజెక్టుకు సంబంధించి ఆసక్తి చూపిస్తోంది. లైట్ రైల్ ప్రాజెక్టుకు అనుమతి ఇవ్వాలంటే.. ముందుగా మెట్రోను ఉపసంహరించుకోవాల్సి ఉంటుంది. రాష్ట్ర విభజన చట్టం నిర్దేశించిన మేరకు మెట్రో ప్రాజెక్టు సంక్రమించిన నేపథ్యంలో, కేంద్ర ప్రభుత్వం దీనిని ఎలా తీసుకుంటుందన్నదే ప్రశ్నార్థకంగా ఉంది. సాధ్యమైనంతవరకు కేంద్రాన్ని ఒప్పించే అవకాశాలు ఉన్నాయి. ఒక వేళ కేంద్రం అంగీకరించకపోతే పీపీపీ విధానంలో ముందుకు వెళ్లాలని భావిస్తోంది.

రైతులకు విల్లా ప్లాట్ల కేటాయింపు

తుళ్లూరు: రాజధానికి భూములు ఇచ్చినందుకు ప్రతిగా కోరుకున్నవారికి శుక్రవారం విల్లా ప్లాట్లను కేటాయించారు. తుళ్లూరు సీఆర్‌డీయే కార్యాలయంలో భూ వ్యవహారాల డైరెక్టర్ చెన్నకేశవరావు కంప్యూటర్ ద్వారా లాటరీ తీసి రైతులుకు ప్లాట్ల కేటాయింపు చేశారు. వెంటనే కేటాయింపు పత్రాలను అందజేశారు. కేటాయింపు జరిగిన వెంటనే రైతుల ఫోన్‌లకు సమాచారం చేరింది. మొదట తుళ్లూరు క్లస్టర్ పరిధిలోని పిచుకల పాలెం, దొండపాడు, తుళ్లూరు గ్రామాలకు చెందిన 228 మంది రైతులకు 273 విల్లాలను కేటాయించారు. ఆ తరువాత రాయపూడి క్లస్టర్ పరిధిలో గల కొండమరాజుపాలెం, బోరుపాలెం, లింగాయపాలెం, వెలగపూడి, రాయపూడి గ్రామాల చెందిన 270 మంది రైతులకు 312 విల్లా ప్లాట్లను కేటాయింపు చేసారు. సాయంత్రం వెంకటపాలెం క్లస్టర్ పరిధిలోని మందడం, కృష్ణాయపాలెం, ఉద్దండ్రాయునిపాలెం, మల్కాపురం, వెంకటపాలెంకు చెందిన 320 మంది రైతులకు, 384 విల్లా ప్లాట్లను కేటాయింపు చేసి ప్రొవిజన్ పత్రాలను అదజేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ బెజవాడ నరేంద్రబాబు, ఎంపీపీ పద్మలత, తాడికొండ మార్కెట్ యార్డు చైర్మన్ బెల్లంకొండ నరసింహారావు, సీఆర్‌డీయే డిప్యూటీ కలెక్టర్లు గ్లోరియా, సాధన, ఉవ రాణి, ఏసురత్నం, శేషరెడ్డి, ఐటీ సిబ్బంది, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్లాట్లకు సంబంధించిన లేఅవుట్ మ్యాప్‌లను రైతులకు అందజేశారు.



కంప్యూటర్ బటన్ నొక్కి ప్లాట్లు కేటాయిస్తున్న అధికారులు

మన అమరావతి యాప్‌పై అవగాహన

ప్లాట్ల కేటాయింపు సందర్భంగా మన అమరావతి యాప్ గురించి ఐటీ డైరెక్టర్ అజయ్ రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన వటాఆడుతూ ఈ యాప్‌లో కనబడుతుంది. ప్లాటు అమ్మే/కొనే రైతు అందులో తమ ప్లాటు వివరాలను నమోదు చేసుకోవచ్చున్నారు. ఆధార్ నెంబరు ఎంటర్ చేస్తే ప్లాటు ఎక్కడుందో మ్యాప్‌తో సహా తెలుస్తుందన్నారు. గూగుల్ ప్లే స్టోర్‌లో దీనిని డౌన్‌లోడ్ చేసుకోవచ్చని తెలిపారు. రైతు, పౌరసేవలు, విచారణలు, సామాజిక ప్రయోజనాలు, సీఆర్‌డీయే ఫొటోలు వీడియోలు యాప్‌లో పొందుపరిచినట్టు వివరించారు.

ఏఎన్‌యూలో ఫిల్మ్ అండ్ టెలివిజన్ కోర్సులు

వీసీ ఆచార్య రాజేంద్రప్రసాద్



తెనాలి కల్చరల్ : ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో త్వరలో ప్రభుత్వం ఫిల్మ్ అండ్ టెలివిజన్ కోర్సులను ప్రారంభించనున్నట్లు వర్సిటీ వైస్ చాన్సలర్ రాజేంద్ర ప్రసాద్ తెలిపారు. బాలల నాటికల పోటీల్లో అతిథిగా పాల్గొన్న ఆయన శుక్రవారం ఆంధ్ర జ్యోతితో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం కళల కు, కళాకారులకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తుందన్నారు. ఈ కోర్సుల కోసం దర్శకులు, నిర్మాతలతో ప్రత్యేక కమిటీ నియమించిందన్నారు. దర్శకులు కె.విశ్వనాథ్, కె.రాఘవేంద్రరావు, నిర్మాత దగ్గుపాటి సురేష్ తదితరులతో కూడిన కమిటీ త్వరలో సమావేశం కానుందన్నారు. దీర్ఘకాలిక, సల్పకాలిక శిక్షణలు, యాక్టింగ్, డైరెక్షన్, ప్రొడక్షన్ తదితర అంశాలను చర్చించి పూణే ఫిల్మ్ ఇనిస్టిట్యూట్‌కు ధీటుగా ఏఎన్‌యూలో ప్రత్యేక విభాగం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం విశ్వవిద్యాలయంలో ఎన్టీఆర్ లలిత కళాపీఠం ఆధ్వర్యంలో కళా ప్రక్రియలపై శిక్షణ కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. మిమిక్రీ, న్యూస్ రీడింగ్, యాంకరింగ్ అంశాల్లో శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. దేవదాసు కనకాల, తుర్లపాటి కుటుంబరావు, కందిమళ్ల సాంబశివరావు పర్యవేక్షణలో శిక్షణ జరుగుతుందన్నారు.

కరవు ఎదుర్కొనేందుకు ప్రత్యామ్నాయ ప్రణాళిక

తాడేపల్లి: రాష్ట్ర విపత్తుల శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని కరువు పరిస్థితులపై ఆరు జిల్లాల వ్యవసాయ శాఖల జాయింట్ డైరెక్టర్లతో శుక్రవారం కుంచనపల్లిలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల శాఖ కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చిత్తూరు, కడప, నెల్లూరు, ప్రకాశం, అనంతపురం, కర్నూలు జిల్లాల అధికారులతో వ్యవసాయంపై ప్రస్తుత కరువు పరిస్థితులను ఎదుర్కోవడానికి తీసుకోవాల్సిన చర్యల గురించి స్పెషల్ ప్రభుత్వ చీఫ్ సెక్రెటరీ, ఐఏఎస్ అధికారి బి.రాజశేఖర్ పలు సూచనలు చేశారు. సాగు పద్ధతిలో వస్తున్న ఆధునిక పరిజ్ఞానం కరువు నిర్మూలనకు ఏవిధంగా దోహదపడుతుందనే అంశాలను ఆయన వివరించారు. ప్రత్యామ్నాయ ప్రణాళికలను అమలు చేయాలని, అవసరమైతే రెయిన్ గన్స్ ఉపయోగించాలని ఆయన సూచించారు. ఈడీ ఎండీ శివశంకరరావు, రాష్ట్ర విపత్తుల శాఖ కమిషనరు ఎంవీ శేష గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న ఐఏఎస్ అధికారులు

శాసనసభలో స్వాతంత్ర్య వేడుకలకు ఏర్పాట్లు

ఆంధ్రజ్యోతి, అమరావతి: శాసనసభలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు చేస్తున్నారు. రాష్ట్ర రాజధాని అమరావతిలోని వెలగపూడి సచివాలయం 6వ బ్లాక్ శాసనసభ భవనంలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఈ నెల 15వ తేదీ ఉదయం 8.15 గంటలకు స్పీకర్ కోడెల శివప్రసాదరావు జాతీయ జెండాను ఆవిష్కరిస్తారని స్పీకర్ కార్యాలయం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపింది. అదే విధంగా శాసనమండలిలో మండలి డిప్యూటీ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం ఉదయం 7.45 గంటలకు జాతీయ జెండాను ఆవిష్కరించనున్నారు.

రూ.17 కోట్లతో అనుపులో పర్యాటకాభివృద్ధి

టూరిజం ముఖ్యకార్యదర్శి ముఖేష్‌కుమార్ మోనా

విజయపురిసౌత్: కేంద్ర ప్రభుత్వ స్వదేశ్ దర్శన్ పథకంలో భాగంగా రూ.17 కోట్లతో అనుపులో పర్యాటకం అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర టూరిజం ప్రిన్సిపల్ సెక్రటరీ ముఖేష్‌కుమార్ మోనా తెలిపారు. శుక్రవారం ఆయన అమరావతి సర్కిల్ ఆర్కియాలజిస్ట్ తోట శ్రీలక్ష్మి, టూరిజం ఎండీ హిమాన్షుశుక్లాతో కలిసి అనుపును సందర్శించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లా శాలిహుండం, వైజాగ్‌లోని గుజ్జనకొండ, అమరావతితోపాటు పాపికొండల అభివృద్ధికి చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. అనుపులో ల్యాండ్‌స్కేప్స్, యాంపీ థియేటర్‌లో సౌండ్ అండ్ లైటింగ్ సిస్టమ్‌తోపాటు ఫుడ్ కోర్టు, స్పీడ్‌బోట్స్ ఏర్పాటు చేస్తామన్నారు. అనుపు నుంచి నాగార్జున కొండకు వెళ్లేందుకు పర్యాటకుల కోసం జట్టి ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపనున్నట్లు చెప్పారు. అనంతరం లాంచీస్టేషన్‌కు చేరుకొని పర్యాటకులకు అందుతున్న సౌకర్యాలను ఆరా తీశారు. శ్రీశైలం డీఎం రామచంద్రప్రసాద్, లాంచీ యూనిట్ మేనేజర్ సూర్య చంద్రరావు నుంచి పలు వివరాలు సేకరించారు. పర్యాటకులకు మెరుగైన వసతుల కల్పనకు ప్రతిపాదనలు పంపాలన్నారు. అనంతరం ఎత్తిపోతలను సందర్శించి మేనేజర్ దత్తుకు పలు సూచనలు చేశారు. ఆయన వెంట జేఎల్ఎల్ కన్సల్టెన్సీ ప్రతినిధులు ఉన్నారు.



అనుపులో అధికారులకు సూచనలిస్తున్న ముఖేష్‌కుమార్‌మోనా

'స్వతంత్ర పాఠశాల చట్టం'పై రాష్ట్ర సదస్సు రేపు

విజయవాడ సెంట్రల్ : స్వయం పోషక స్వతంత్ర పాఠశాలల చట్టం - 2017పై ఆదివారం ఉదయం 10 గంటలకు మహాత్మాగాంధీ రోడ్డులోని ఎంబీ విజ్ఞాన కేంద్రంలో ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య (ఫ్యాప్టో) ఆధ్వర్యంలో రాష్ట్ర సదస్సు ఏర్పాటు చేసినట్లు ఫ్యాప్టో ఛైర్మన్ పి.బాబురెడ్డి, సెక్రటరీ జనరల్ జి.హృదయరాజు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ చట్టం వస్తే విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు హక్కులు ఉండవని పేర్కొన్నారు. వ్యాపార ప్రయోజనాల ముసాయిదాను ఫ్యాప్టో వ్యతిరేకిస్తోందని తెలిపారు. సదస్సుకు విద్యార్థులు, తల్లిదండ్రులు, మేధావులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజాసంఘాలు, విద్యావేత్తలు హాజరుకావాలని కోరారు.

ఉద్యోగులకు కరవు భత్యం విడుదల

విజయవాడ సెంట్రల్ : 2016 జూలై నుంచి రావలసిన 3.668 శాతం కరవు భత్యం విడుదల చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసినట్లు యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఐ.వెంకటేశ్వర్‌రావు, పి.బాబురెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 2016 జూలై నుంచి 2017 ఆగస్టు వరకు 14 నెలల బకాయిలు పీఎఫ్ అక్కౌంట్‌లోకి జమ చేస్తారని పేర్కొన్నారు. 2017 సెప్టెంబర్ జీతాలతో పాటు పెరిగిన డీఏ నగదు రూపంలో చెల్లిస్తారని తెలిపారు. సీపీఎస్ ఉద్యోగులకు గడిచిన 14 నెలల బకాయిల్లో 10 శాతం సీపీఎస్ ప్రాన్ అకౌంట్స్‌లో జమ చేస్తారని పేర్కొన్నారు. 90 శాతం అక్టోబర్‌లో నగదుగా చెల్లిస్తారని తెలిపారు. 2017 డిసెంబర్‌లోగా రిటైర్ కాబోతున్న వారికి పెరిగిన డీఏ నగదు రూపంలో చెల్లిస్తారని వివరించారు. వీటితో పాటు పీఆర్‌సీ బకాయిలు, బకాయి ఉన్న డీఏలు కూడా చెల్లించాలని డిమాండ్ చేశారు.

ఈ-పోస్‌తోనే ఎరువుల అమ్మకాలు : కలెక్టర్

విజయవాడ : జిల్లా వ్యాప్తంగా ఈ-పోస్ విధానంలోనే ఎరువుల అమ్మకాలు జరగాలని కలెక్టర్ లక్ష్మీకాంతం ఆదేశించారు. క్యాంపు కార్యాలయంలో శుక్రవారం జరిగిన టెలి కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడుతూ జిల్లాలోని కో-ఆపరేటివ్ సొసైటీలు, ప్రైవేటు డీలర్లు ఎరువుల అమ్మకాల్లో పారదర్శకత పాటించాలన్నారు. కృత్రిమ కొరత సృష్టించేవారిపైన, ఈ పోస్ అమలు చేయని వారిపైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

అధికారం కోసం జగన్ అడ్డదారులు

● రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ వర్ల రామయ్య


సమావేశంలో మాట్లాడుతున్న వర్ల రామయ్య

విజయవాడ : వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి తన అధికార దాహం తీర్చుకునేందుకు అడ్డదారులు ఎంచుకున్నారని రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ వర్ల రామయ్య ఆరోపించారు. జిల్లా టీడీపీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నంద్యాల ఉప ఎన్నికల నేపథ్యంలో అంతర్రాష్ట్ర క్రిమినల్ ముఠాలు రాష్ట్రంలో దిగుతున్నట్లు తెలుస్తుందని అనుమానం వ్యక్తం చేశారు. లోటస్ పాండ్‌లో యూపీ, ఎంపీ, రాష్ట్రాలకు చెందిన వారు ఉన్నట్లు తెలుస్తోందని, దీనిపై పోలీసు శాఖ నిఘా పెట్టాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా టీడీపీ అధ్యక్షులు బచ్చుల అర్జునుడు మాట్లాడుతూ జగన్ లాంటి వారు ప్రతిపక్ష నేతగా ఉండటం రాష్ట్ర దౌర్భాగ్యమని వ్యాఖ్యానించారు.

ఓటమి భయంతోనే.. : వైవీబీ

ఉయ్యూరు : ఓటమి భయంతోనే జగన్ గొడవలు సృష్టించి ఎన్నికలు ఆపడానికి కుట్రపన్నుతున్నారని ఎమ్మెల్సీ వై.వి.బి.రాజేంద్రప్రసాద్ ఆరోపించారు. జగన్‌కుయుక్తులను నంద్యాల ప్రజలు కనిపెడుతున్నారని, ఓటుతో జగన్‌నోటికి తాళం వేస్తారన్నారు. జగన్ ఎంతగా పేట్రేగిపోయినా టీడీపీగెలుపు తథ్యమని ధీమా వ్యక్తం చేశారు.

బేస్‌బాల్ జిల్లా జట్ల ఎంపిక

లబ్బీపేట స్పోర్ట్స్ : కృష్ణాజిల్లా బేస్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా జట్ల ఎంపిక నిడమానూరులోని జడ్పీ హైస్కూల్‌లో శుక్రవారం జరిగింది. ఈ ఎంపికలో 108 బాలబాలికలు పాల్గొన్నగా, బాలుర విభాగంలో 79 మందిని, బాలికల విభాగంలో 29 మందిని ఎంపిక చేశారు. తుది జట్టుకు వీరి నుంచి 20 మందిని ఎంపిక చేశారు. ఈ ఎంపికలకు జిల్లా క్రీడాప్రాధికార సంస్థ పరిశీలకు నిగా టెన్నికోచ్ వై.శివరామకృష్ణ పాల్గొన్నగా, అసోసియేషన్ కార్య నిర్వహణాధికారి, ఎస్.వెంకటేశ్వరరావు, అధ్యక్షులు టి.తులసీరావు, కోశాధికారి డి.నవీన్‌కుమార్, జిల్లా కార్యదర్శి ఎమ్.వి.ఎస్.సత్యప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



జవహర్ బాలల ఆరోగ్యం గాలికి..



● బీరువాల్లో ఆరోగ్య కార్డులు ● పట్టించుకోని ఉన్నతాధికారులు

విజయవాడ సెంట్రల్ :
విద్యార్థుల ఆరోగ్యం కోసం 2010లో ప్రవేశపెట్టిన జవహర్ బాల ఆరోగ్య రక్ష పథకం అమలు చేయాల్సిన ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ, పాఠశాల విద్య శాఖ, జాతీయ గ్రామీణ ఆరోగ్య మిషన్, రాజీవ్ విద్యామిషన్ అధికారులు చేతులెత్తేశారు. బాలలకు ఈ పథకం మంచి చేస్తుందని అందరూ భావించినా ఆచరణలో విఫలమైంది.

● పథకం అమలు చేయాల్సింది ఇలా..

ఒకటి నుంచి 10వ తరగతి విద్యార్థుల్లో కొందరు అనారోగ్య కారణాల వల్ల తరగతులకు హాజరు కాలేకపోతున్నారు. దీనిని నివారించడంతో పాటు దేశానికి సంపూర్ణ ఆరోగ్యవంతమైన పౌరులను అందించాలన్న లక్ష్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ పథకానికి శ్రీకారం చుట్టాయి. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న బాలలకు వైద్య పరీక్షలు చేయించడం, వారిలో రుగ్మతలుంటే మందులు పంపిణీ చేయడం. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, ఏఎన్ఎంలు పాఠశాలలను సందర్శించి 6-15 ఏళ్లలోపు బాల బాలికలకు ఏడాదిలో రెండు సార్లు సీజనల్ వ్యాధులతో పాటు ఆరోగ్య సమస్యలపై వైద్యం అందించాలి.

వివిధ శాఖలు సమన్వయంతో వ్యవహరిస్తూ విద్యార్థులకు నిర్దేశించిన సమయాల్లో వైద్య పరీక్షలు నిర్వహించాలి. విద్యార్థుల్లో అనారోగ్య సమస్యలుంటే మందులు అందించాలి. అవసరమైన వారిని ఆస్పత్రులకు తీసుకెళ్ళి మెరుగైన వైద్యం అందించాలి.

బీరువాల్లోనే ఆరోగ్య కార్డులు..

ఏ లక్ష్యం కోసమైతే ఈ పథకాన్ని ఏర్పాటు చేశారో ఆ లక్ష్యం నీరుకారిపోవడంతో విద్యార్థుల ఆరోగ్యస్థితిని నమోదు చేయాల్సిన ఆరోగ్య కార్డులు పాఠశాల బీరువాల్లో మూలుగుతున్నాయి. పథకం ప్రారంభమై ఆరేళ్ళు గడుస్తున్నా ఏ కార్డులో 2-3 సార్లకు మించి వివరాలు నమోదు కాలేదు. పౌష్టికాహార లోపంతో జబ్బులకు గురవుతున్న విద్యార్థులను గుర్తించడం, అనారోగ్యానికి కారణాలు వెతకడం, వాతావరణం, ఆహార అలవాట్లు, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించడం లేదు. పేద విద్యార్థులను దృష్టిలో ఉంచుకుని వారి ఆరోగ్య రక్షణకు చర్యలు చేపట్టాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

సమావేశాలకే నోచుకోని కమిటీలు..

ప్రతి విద్యార్థికి వైద్యసేవలు అందించే విధంగా ప్రభుత్వ వైద్యులతో ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేశారు. ఈ పథకం అమలులో ఉపాధ్యాయులకూ బాధ్యత ఉంది. ప్రతి విద్యార్థికి ఆరోగ్య కార్డు అందేలా చూడాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదే. విద్యార్థి ఆరోగ్య సమాచారాన్ని కార్డుల్లో నింపి ఎంపీహెచ్ఏలకు సహకారం అందించాలి. తల్లిదండ్రులను పాఠశాలకు ఆహ్వానించి వారి పిల్లల ఆరోగ్య విషయాలను వారికి చెప్పడంతో పాటు రికార్డుల్లో నమోదు చేసి తల్లిదండ్రుల సంతకాలు సేకరించాలి. ఆరోగ్య విద్యపై పిల్లలకు అవగాహన కల్పించాలి. సమావేశాలు కానీ, తల్లిదండ్రులను పిలిచి పిల్లల ఆరోగ్య విషయాలు చెప్పడం కానీ జరగడం లేదు.

విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ బాధ్యత కేవలం తల్లిదండ్రులది మాత్రమే కాదు.. ప్రభుత్వానిది కూడా. ఈ విషయాన్ని గుర్తించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పాఠశాల విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు ప్రవేశ పెట్టిన జవహర్ బాల ఆరోగ్య రక్ష పథకం అటకెక్కింది. విద్యార్థులు శారీరకంగా, మానసికంగా ఎదిగి ఉత్తమ పౌరులుగా తయారవడానికి ప్రవేశ పెట్టిన ఈ పథకం అమలవుతున్న దాఖలాలు ఎక్కడా కనిపించడం లేదు. విద్యార్థుల ఆరోగ్య వివరాలను నమోదు చేసేందుకు ఇచ్చిన ప్రగతి కార్డులు పాఠశాలల బీరువాల్లో మగ్గుతున్నాయి.

● సమన్వయ లోపం..

ప్రభుత్వ, ఎయిడెడ్, మున్సిపల్, జిల్లా పరిషత్, మండల పరిషత్ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించాల్సి ఉంది. ఇప్పటి వరకు ఒక్కరికి కూడా వైద్య పరీక్షలు నిర్వహించలేదు. ఒక్క మందు బిళ్ల కూడా పంపిణీ చేయలేదు. అధికారుల మధ్య సమన్వయం లోపించడంతో బాల ఆరోగ్యరక్ష పథకం ఒకటి ఉందనే విషయాన్నే అందరూ మర్చిపోయారు. ఏడాదికి రెండు సార్లు ప్రతి విద్యార్థికి పరీక్షలు నిర్వహించాల్సిన పీహెచ్‌సీ వైద్యాధికారులను ఇదేమని అడిగితే పీహెచ్‌సీ నిర్వహణలో ఎన్నో ఇబ్బందులు ఉన్నాయని, వైద్యులు, సిబ్బంది కొరత కారణంగా పాఠశాలలకు వెళ్లలేకపోతున్నామని చెబుతున్నారు.

పిల్లలకు వైద్య సేవలు ఇలా...

● రక్తహీనత కలిగిన పిల్లలకు ఐరన్, ఫోలిక్ యాసిడ్ మందులు అందించాలి.
● ఏటా సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పిస్తూ సులిపురుగు నివారణ కోసం మందులు అందజేయాలి.
● ఐదేళ్లలోపు పిల్లలకు డీపీటీ వ్యాక్సిన్ వేయాలి.
● 10-15 సంవత్సరాల వయసు గల పిల్లలకు టీటీ బూస్టర్ డోస్‌ను అందించాలి.
● ఈఎన్‌టీ, దంతాలకు సంబంధించి ఏడాదికి రెండు సార్లు పరీక్షలు చేయాలి.

50 వసంతాల 'మజ్దూర్' ముద్ర

● బెజవాడ వేదికగా ఎన్ఎంయూ స్వర్ణోత్సవాలు

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)
ఏపీఎస్ఆర్‌టీసీ గుర్తింపు సంఘం నేషనల్ మజ్దూర్ యూనియన్ స్వర్ణోత్సవాలకు బెజవాడ వేదిక కాబోతోంది. ఈ వేడుకకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హాజరుకానున్నారు. ప్రభుత్వ రంగ సంస్థ ఏపీఎస్ఆర్‌టీసీలో కార్మికసంఘాలు అత్యంత బలంగా ఉంటాయి. అలాంటి వాటిలో ఐదు పదుల సుదీర్ఘ ప్రస్థానంతో గుర్తింపుసంఘంగా మజ్దూర్ యూనియన్ ఉంది. ఆ యూనియన్ స్వర్ణోత్సవాలపై ఆంధ్రజ్యోతి ప్రత్యేక కథనం..

ఆర్టీసీలో ఎంప్లాయీస్ యూనియన్ హవా సాగిస్తున్న కాలంలో 1967లో నేషనల్ మజ్దూర్ యూనియన్ ఉద్భవించింది. స్వర్గీయ పి.రామ్మోహన రావు దీని వ్యవస్థాపకులు. 1969లో జరిగిన గుర్తింపు ఎన్నికలలోనే విజయదుందుభి మోగించింది. తెలంగాణ ప్రాంతంలో బలీయమైన స్థానాన్ని సాధించిన తర్వాత, 1974లో కోస్తా జిల్లాల్లో ఆంధ్రా నేషనల్ వర్కర్స్ యూనియన్ మజ్దూర్‌యూనియన్‌లో విలీనం అయింది. దీంతో మజ్దూర్ యూనియన్ నేషనల్ మజ్దూర్ యూనియన్ (ఎన్ఎంయూ)గా రూపాంతరం చెందింది. నాటి నుంచి నేటి వరకు స్వతంత్ర సంఘంగా పనిచేస్తూ వస్తోంది.

● సమైక్యాంధ్ర ఉద్యమంలో కీలక పాత్ర :

శక్తివంతమైన ఆర్టీసీ కార్మిక సంఘాల ప్రవేశంతోనే సమైక్యాంధ్ర ఉద్యమం మహోధృత రూపం దాల్చింది. చిరకాల దాయాది అయిన ఎంప్లాయీస్ యూనియన్ (ఈయూ)తో కలిసి 60 రోజుల పాటు సమ్మెలో పాల్గొంది. 60 రోజుల పాటు కార్మికులు జీతాలు లేకుండా దుర్భర దారిద్ర్యం వెళ్ళబోసినా.. ఒక లక్ష్యం కోసం సంఘం ఇచ్చిన పిలుపు మేరకు కట్టు తప్పకుండా పనిచేశారు.

● నవ్యాంధ్రప్రదేశ్‌లో తొలిసారి పాగా

నవ్యాంధ్రలో తొలిసారిగా జరిగిన గుర్తింపు ఎన్నికలలో నేషనల్ మజ్దూర్ యూనియన్ ఘన విజయం సాధించింది. అమరావతి రాజధాని ప్రాంతంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా 13 జిల్లాల్లో కూడా పాగా వేసింది.


● ఆర్టీసీపై ప్రత్యేక పుస్తకం

ఆర్టీసీ అంపశయ్యపై ఉండటంతో కార్మిక సంఘంగా చలించిపోయిన ఎన్ఎంయూ.. సంస్థ పరిస్థితులను ప్రజలు, ప్రజా ప్రతినిధులకు వివరించటానికి ఒక పుస్తకాన్ని రూపొందించింది. ఈ పుస్తకాన్ని ప్రతి ఒక్క కార్మికుడికి అంద చేసింది. ఆర్టీసీ ఆవిర్భావం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వాటా ఏ విధంగా పెట్టడం జరిగింది? మోటార్ వెహికల్ చట్టం నిర్దేశించిన విధులు, ప్రైవేటు అక్రమరవాణా, సంస్థపై పన్నుల భారం, పలు రాష్ట్రాలలో ఆర్టీసీలో అమలు జరుగుతున్న విధానాలు, తక్షణం పరిష్కరించవలసిన సమస్యల గురించి దీనిలో వివరించింది.

● ధూమ్‌ధామ్‌గా స్వర్ణోత్సవాలు

స్వర్ణోత్సవాలను ఈ నెల మూడో వారంలో నిర్వహించటానికి ఎన్ఎంయూ ఏర్పాట్లు చేస్తోంది. ఆ రోజు భారీ బహిరంగ సభను నిర్వహించనున్నారు.

ఘనంగా నిర్వహిస్తాం
చల్లా చంద్రయ్య, రాష్ట్ర అధ్యక్షుడు



1967 ఆగస్టులో నేషనల్ మజ్దూర్ యూనియన్ ఆవిర్భవించింది. స్వర్ణోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించటానికి ఏర్పాట్లు చేస్తున్నాం. సీఎంను ఆహ్వానించాం. ఆయన తప్పకుండా వస్తానని చెప్పారు.

ఫార్మా విద్యార్థులకు ఉజ్వల భవిత

- స్పీకర్ కోడెల శివ ప్రసాదరావు
- నిమ్రాలో అట్టహాసంగా ఫార్మోరియా సదస్సు
- ఫార్మా రంగ ప్రముఖులతో విద్యార్థుల ముఖాముఖి



జ్యోతి వెలిగించి సదస్సును ప్రారంభిస్తున్న స్పీకర్ కోడెల శివ ప్రసాదరావు, చిత్రంలో మంత్రి దేవినేని ఉమ తదితరులు

జూపూడి(ఇబ్రహీంపట్నం): ఫార్మసీ రంగ విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉందని రాష్ట్ర శాసన సభాపతి డాక్టర్ కోడెల శివ ప్రసాదరావు అన్నారు. టైకీ ఇన్నోవేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు జరిగే ఫార్మోరియా సదస్సును శనివారం ఇబ్రహీంపట్నం వద్ద గల జూపూడిలోని నిమ్రా కళాశాల ప్రాంగణంలో మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కోడెల మాట్లాడుతూ అన్ని రంగాల్లో కంటే ఫార్మా రంగం పురోగతిలో ఉందని, భవిష్యత్తు అంతా ఫార్మా రంగానిదేనన్నారు. 1997-98లో అప్పటి ప్రభుత్వం విద్యా విధానంలో తీసుకువచ్చిన సంస్కరణల ఫలితంగానే నేటి యువతకు విద్య, ఉపాధితో పాటు పరిశ్రమల స్థాపనకు దోహదపడుతుందన్నారు. సంస్కరణలు రాక ముందు కేవలం కొన్ని వైద్య, ఇంజనీరింగ్, ఫార్మసీ కళాశాలలు నామమాత్రంగానే ఉన్నాయని, ఆ తరువాత వందల సంఖ్యలో ఇంజనీరింగ్, ఫార్మసీ, మేనేజ్‌మెంట్ కళాశాలలు వచ్చాయని గుర్తుచేశారు. ఈ నేడు ప్రపంచంలో ఏ దేశం వెళ్లినా భారతదేశం నుంచి వివిధ రంగాల్లో ప్రాధాన్యత సంపాదించినవారు ఉన్నారన్నారు. ఫార్మా రంగంలో ప్రధానంగా నాణ్యమైన డ్రగ్, క్రమశిక్షణతో కూడిన సేవలు ఎంతో ముఖ్యమన్నా రు. ఫార్మసీ పూర్తి చేసిన విద్యార్థులకు ఇలాంటి సదస్సులు మార్గదర్శం కానున్నాయని చెప్పారు. రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ ఫార్మా రంగంలో వివిధ సంస్థల ప్రముఖుల సలహాలు, సూచనలు తీసుకుని విద్యార్థులు ఉపాధి అవకాశాలు మెరుగుపరుచుకోవాలన్నారు. కార్యక్రమంలో నిమ్రా కళాశాల డైరెక్టర్ టి.నారాయణమూర్తి, టైకీ ఇన్నోవేషన్స్ సీఈవో డాక్టర్ భానుప్రతాప్, డాక్టర్ నరేన్, డాక్టర్ పి.రమేష్ పాల్గొన్నారు.

తరలివచ్చిన విద్యార్థులు

ఫార్మసీ రంగానికి ఉత్తమ భవిష్యత్తు అందించేందుకు టైకీ ఇన్నోవేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో మూడురోజుల పాటు జరిగే ఫార్మోరియా అవగాహన సదస్సుకు నిమ్రా విద్యాసంస్థల ప్రాంగణం వేదికగా మారింది. పంజాబ్, ఉత్తరప్రదేశ్, ఒడిషా, కేరళ, తమిళనాడు, కర్ణాటక, తెలంగణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన ఫార్మా-డి, బి-ఫార్మసీ విద్యార్థులు, ఫార్మా రంగ నిపుణులు, బోధనా సిబ్బంది పాల్గొన్నారు. ఫార్మసీ వ్యవస్థను మల్టీనేషనల్ కంపెనీలు ఆకర్షించే స్థాయికి తీసుకువేళ్లే విధంగా వినూత్నమైన ఆలోచనలు, ఆవిష్కరణల ద్వారా మంచి పునాది ఏర్పరచే విధంగా సదస్సును నిర్వహించారు. ఫార్మసీ పూర్తి చేసిన తరువాత ఏమి చేయాలనే అంశంపై విద్యార్థులతో నిపుణులు నేరుగా చర్చించారు. సదస్సులో పాల్గొనేందుకు వచ్చిన విద్యార్థులు, టైకీ ఇన్నోవేషన్స్ ప్రతినిధుల అభిప్రాయాలు.. వారి మాటల్లోనే....

విద్యార్థుల్లో అవగాహన పెరిగింది..



ఫార్మా ఇండస్ట్రీ విద్యార్థుల నుంచి ఏమి కోరుకుంటుందో తెలుసుకునేందుకు ప్రయత్నిస్తున్నాం. విద్యార్థులకు క్లినికల్ డెసిషన్ సపోర్ట్ సిస్టమ్ విత్ క్లినికల్ డాక్యుమెంటేషన్ డ్రగ్ ఇన్ఫర్మేషన్ ప్రొవైడ్ చేస్తున్నాము.

- డాక్టర్ భాను ప్రతాప్, సీఈవో, టైకీ ఇన్నోవేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్, విజయవాడ

కెరీర్ గైడెన్స్‌కు దోహదం



ఫార్మసీ రంగంలో కెరీర్ గైడెన్స్‌కు సదస్సు దోహదపడుతుంది. ప్రపంచ వ్యాప్తంగా ఫార్మసీ రంగంలో ఉద్యోగ అవకాశాలు, కొత్త ఆలోచనలకు ఈ సదస్సు పునాది వేస్తుంది. ఇందులో పాల్గొన్నాక ఫార్మసీ రంగంలో ఉజ్వల భవిష్యత్తు ఉందని అర్థమైంది.

- ఆర్.మోహనప్రియ, ఫ్యాకల్టీ, కర్నూలు

క్లినికల్ రీసెర్చ్‌కు ఉపయోగం



క్లినికల్ రీసెర్చ్ చేయాటనికి సదస్సులో చెప్పిన అంశాలు దోహద పడతాయి. డ్రగ్ గురించి తెలుసుకోవటం, ఫార్మా-డి పూర్తి చేసిన తరువాత ఎం.ఎస్ చేయటానికి గల అవకాశాలు తదితర వాటిపై సందేహాలు నివృత్తి చేసుకోవాటనికి ఎంతగానో దోహద పడింది.

- డి.దుర్గాప్రసాద్, చిత్తూరు

సాఫ్ట్‌వేర్ కొనుగోలు చేశాం..



ఫార్మోరియా సదస్సులో క్లినిరెక్స్ సాఫ్ట్‌వేర్‌ను కొనుగోలు చేశాం. దీని వలన రోగి రోగం పరిశీలన చేసేందుకు దోహద పడుతుంది. అంతే కాకుండా ఫార్మా-డి విద్యార్థులు, వైద్యులు, నర్సులు, ఫార్మసిస్టులకు డ్రగ్ భద్రత కూడ తెలియజేస్తుంది.

- ఎ.వి.బద్రినాథ్, కెవి.సుబ్బారెడ్డి ఫార్మా కళాశాల ప్రిన్సిపాల్, కర్నూలు

147 పరుగులకు శ్రీకాకుళం జట్టు ఆలౌట్



పోటీలో తలపడుతున్న గుంటూరు - శ్రీకాకుళం జట్లు

నరసరావుపేట టౌన్: ఆంధ్రా పబ్లిక్ స్కూల్ ఆవరణలో ఏసీఏ ఎస్కేఆర్‌బీఆర్ మైదానంలో ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అండర్ - 16 అంతర్ జిల్లాల క్రికెట్ పోటీలు జరిగాయి. శుక్రవారం గుంటూరు, శ్రీకాకుళం జట్లు తలపడ్డాయి. టాస్ గెలిచి బ్యాటింగ్ ప్రారంభించిన శ్రీకాకుళం జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 147 పరుగులకు ఆల్ అవుట్ అయింది. జట్టులోని సూర్య కిరణ్ 38, తేజ 25 పరుగులు చేశారు. గుంటూరు జట్టులోని అభిషేక్ నాలుగు, అక్షయ్ మూడు, అఖిల్ రెండు వికెట్లు చొప్పున సాధించారు. అనంతరం బ్యాటింగ్ ప్రారంభించిన గుంటూరు జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో ఆట ముగిసే సమయానికి 15 పరుగులు చేసింది. రషీద్ 11 పరుగులతో, అఖిల్ ఒక పరుగుతో ఆడుతున్నారు. శ్రీకాకుళం జట్టులోని యూ తరుణ్ రెండు వికెట్లు సాధించారు. శనివారం రెండవ రోజు ఆట కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు. పోటీలను అండర్ - 16 రాష్ట్ర సెలక్షన్ కమిటీ చైర్మన్ ఎల్ఎన్ ప్రసాదరెడ్డి, జిల్లా సెలెక్టర్ పీ అమరనాథ్, ఆంధ్రా అసోసియేషన్ కోచ్ యూ కృష్ణారావు, గ్రౌండ్ కో-ఆర్డినేటర్ కేవీ పురుషోత్తమరావులు పర్యవేక్షించారు.

బస్సు సర్వీసుల వివరాలతో యాప్

ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోటేశ్వరరావు



సమావేశంలో మాట్లాడుతున్న ఏడీ కోటేశ్వరరావు, ఆర్ఎం శ్రీహరి

గుంటూరు: ఆర్టీసీ బస్సులు ఎక్కడ ఉన్నాయో, సమీప బస్టాండుకు ఎంతసేపటికి వస్తాయో అనే సమాచారం ప్రయాణికులు తెలుసుకునే అవకాశం ఉందని ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎ.కోటేశ్వరరావు అన్నారు. స్థానిక ఆర్టీసీ బస్టాండ్‌లోని తిక్కన సమావేశ మందిరంలో డిపో మేనేజర్లు, ట్రాఫిక్ ఇన్‌చార్జిలు, ఏడీ, పీడీ, సూపర్‌వైజర్‌లకు శుక్రవారం చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో ఈ అవకాశం దూర ప్రాంత బస్సులకు మాత్రమే ఉండేదని, ప్రస్తుతం తెలుగువెలుగు బస్సులకు కూడా విస్తరింప చేయాలనే ఉద్దేశంతో యాప్‌ను రూపొందించామని తెలిపారు. సర్వీస్ నంబర్, బస్సు నెంబర్ యాప్‌లో రూపొందించినట్లు తెలిపారు. ఆర్ఎం జ్ఞానంగారి శ్రీహరి మాట్లాడుతూ గత సంవత్సరం జూలైతో పోల్చుకుంటే ఈ ఏడాది జూలై నెలకు 58 శాతం నష్టాలు తగ్గినట్లు వెల్లడించారు. ఇదేవిధంగా బాధ్యతాయుతంగా ఉద్యోగం చేసినట్లైతే ప్రయాణికులకు మరింత చేరువయ్యే ఆవ కాశాలు ఉంటాయన్నారు. తెల్లరేషన్ కార్డు దారులకు రూ.100తో కూడిన వనితా ఫ్యామిలీ కార్డులు అందించాలని, ఈ విషయమై గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సూచించారు. గ్యారేజీ ఇన్‌చార్జిలు తప్పనిసరిగా బస్సుల మరమ్మతులు, పరిశుభ్రత విషయంలో దృష్టిని కేంద్రీకరించలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ సీటీఎంలు వెంకటేశ్వరరావు, వాణిశ్రీ, డిప్యూటీ సీఎంఈలు శరత్‌బాబు, గంగాధర్‌లు, ఏటీఎం సుబ్బారావు, ఎం.రమేష్‌బాబు, షెడ్యూల్ సీఐ పిచ్చయ్య, కోర్ గ్రూప్ ఇన్‌చార్జి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో 5 వేల డిజిటల్ తరగతులు లక్ష్యం

- తానా పాలకమండలి అధ్యక్షుడు కొండ్రుకుంట చలపతిరావు

నరసరావుపేట టౌన్ : రాష్ట్రంలో 5 వేల పాఠశాలల్లో డిజిటల్ తరగతులకు సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా నిర్ణయించుకున్నామని ఉత్తర అమెరికా తెలుగు సంఘం(తానా) పాలక మండలి అధ్యక్షుడు కొండ్రుకుంట చలపతిరావు తెలిపారు. స్థానిక ఎన్‌జీవో కాలనీలోని తన సోదరుడి ఇంటికి శుక్రవారం వచ్చిన తానా పాలక మండలి అధ్యక్షుడు కొండ్రకుంట మాట్లాడుతూ ఇప్పటివరకు 1,650 డిజిటల్ తరగతులకు నిధులు అందజేశామన్నారు. డిజిటల్ తరగతుల కోసం 750 డాలర్లు (సుమారు రూ45 వేలు), అంగన్ వాడీ భవనాలకు రూ.3 లక్షలు అందజేస్తున్నామని, రూ.7 లక్షలు ప్రభుత్వం ఇస్తుందని చెప్పారు. 50 అంగన్ వాడీ భవనాలు పూర్తి చేశామని, వెయ్యి పూర్తి చేయాలనేది లక్ష్యమన్నారు. తెలుగు వారి సంస్కృతి, భాష, సంప్రదాయాలు తానా ప్రతిబింబిస్తుందని చెప్పారు. తెలుగు రాష్ట్రాలలో ఇండో అమెరికన్ హాస్పిటల్ సాయంతో క్యాన్సర్ స్క్రీనింగ్, శంకర్ నేత్రాలయం సాయంతో కంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. తానా అధ్యక్షుడు చలపతిరావును స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా స్పీకర్ కోడెల మాట్లాడుతూ నిధులు సద్వినియోగం అవుతాయని నమ్మకం కల్పిస్తే తానా ఎంతైనా ఇచ్చేందుకు సిద్ధంగా ఉందన్నారు. పారిశుధ్య పనులకు చలపతిరావు రూ .లక్షలు ఇచ్చారని, సత్తెనపల్లిలో 13 పాఠశాలల డిజిటలైజేషన్‌కు నిధులు, కేంద్రీయ విద్యాలయానికి రూ.2 లక్షలు విరాళం ఇస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. అమెరికా స్థిరపడిన ఆంధ్రులు కేవలం డబ్బులే కాకుండా సాంకేతిక పరిజ్ఞానాన్ని కూడా అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొండ్రుకుంట లక్ష్మి, కొండ్రుకుంట శ్రీనివాసరావు, పూనాటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఉప రాష్ట్రపతిగా ప్రమాణ స్వీకారం చేసిన వెంకయ్య నాయుడుకు శుభాకాంక్షలు..

ఉప రాష్ట్రపతిగా ప్రమాణ స్వీకారం చేసిన ఎం.వెంకయ్య నాయుడుకు ఏపీ ప్రజల తరపున శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు అన్నారు. సాధారణ వ్యవసాయ కుటుంబంలో పుట్టి ఈ స్థాయికి ఎదిగారని చెప్పారు. రాజ్యసభ చైర్మన్‌గా, భారత ఉపరాష్ట్రపతిగా విజయవంతం కావాలని ఆకాంక్షించారు.

కార్యాలయాల్లో కమిటీలు ఏవీ?

మహిళలకు రక్షణ కల్పించేందుకు 2013లో లైంగిక వేధింపుల నిరోధక చట్టం వచ్చిందని చాలా మందికి తెలియదు. 'కార్యాలయాల్లో ఎవరైనా లైంగికంగా వేధిస్తే మహిళలు ధైర్యంగా ఎదుర్కోవాలి. ధైర్యంగా ఫిర్యాదు చేసి దోషులకు శిక్షపడేలా నడుం బిగించాలి. ఎటువంటి ఆటంకాలు లేకుండా పనిచేయడం మహిళల హక్కు' అని చట్టం చెబుతోంది. చట్ట ప్రకారం ప్రతి కార్యాలయంలో పది మంది ఉద్యోగులతో ఒక కమిటీ ఏర్పాటు చేయాలి. బాధితురాలు ఆ కమిటీకి ఫిర్యాదు చేయాలి. ఆ కమిటీ సాక్ష్యాలు సేకరించాలి. బాధితురాలికి అండగా ఉండాలి. అయితే ఈ చట్టాన్ని పట్టించుకోకుండా పలు కంపెనీలు, కార్యాలయాలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయి. ఈ విషయాన్ని డబ్ల్యూసీడీ అధికారులు సీరియస్‌గా తీసుకున్నారు. ప్రతి కంపెనీలో కమిటీ ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేశారు.



- ఆన్‌లైన్‌లో నేరుగా కేంద్రానికి ఫిర్యాదు
- ప్రత్యేక కమిటీ పర్యవేక్షణ.. సత్వర చర్యలు
- వేధిస్తే ఎంతటి వారైనా తాట తీస్తారు!
- బాధితులు ధైర్యంగా ఫిర్యాదు చేయొచ్చు
- ఇప్పటికే 222 ఫిర్యాదులు, 60 కేసుల నమోదు
- కార్యాలయాల్లో కమిటీల ఏర్పాటుపై దృష్టి

బాస్ వేధింపులపై 5 పేజీల ఫిర్యాదు

లైంగిక వేధింపులకు భయపడకుండా, ధైర్యంగా ఫిర్యాదు చేయాలనే ఉద్దేశంతో మహిళా శిశు సంరక్షణ శాఖ షీ (సెక్సువల్ హరాస్‌మెంట్ ఎలక్ట్రానిక్) బాక్స్ పోర్టల్‌ను ప్రారంభించింది. ఇటీవల ఆ శాఖ మంత్రి మేనకా గాంధీ పోర్టల్‌ను ఆవిష్కరించారు. మహిళలు వారు పని చేసే కార్యాలయాల్లోనే వేధింపులకు గురవుతున్నారని, ఉన్నతాధికారులే వేధిస్తే తాము ఇంకెవరి వద్దకు వెళ్లాలని పలు రాష్ట్రాల నుంచి ఫిర్యాదులు మహిళా శిశు అభివృద్ధి (డబ్ల్యూసీడీ) శాఖ అధికారులకు అందాయి. ఒక మహిళ తన పట్ల బాసు ఏవిధంగా ప్రవర్తించాడో పూసగుచ్చినట్టు ఐదు పేజీల మెయిల్ పంపించారు. ఇలాంటి కేసులు ఎన్నో ఉండడంతో డబ్ల్యూసీడీ అధికారులు సీరియస్‌గా తీసుకున్నారు.

'షీ బాక్స్'తో వేధింపులకు చెక్



కామంతో చూస్తున్న కొన్ని వేల కళ్ల మధ్య నడవాల్సిన పరిస్థితి స్త్రీలది..! ఇది ఓ సినిమాలో డైలాగ్. ఆఫీసులు, బస్టాండ్లు, బజార్లు.. ప్రాంతమేదైనా మహిళలను ఏదో రకంగా వేధించే ప్రబుద్ధులు ఎక్కువే. బయటకి చెప్పుకోలేక ఎన్నో అవమానాలను, వేధింపులను మహిళలు పంటి బిగువన భరిస్తున్నారు. చట్టాలపై అవగాహన లేక, ధైర్యం చెప్పే వారు లేక కొందరు డిప్రెషన్‌కు లోనై ప్రాణాలు తీసుకుంటున్నారు. ముఖ్యంగా మహిళల పట్ల వేధింపులు వారు పని చేసే కార్యాలయాల్లోనూ అధికంగా ఉన్నాయని గణాంకాలు చెబుతున్నాయి. ఈ ఏడాది ఇప్పటి వరకు 222 ఫిర్యాదులు, 60కి పైగా కేసులు నమోదయ్యాయి. ఈ వేధింపులకు చెక్ పెట్టే లక్ష్యంతో మహిళా శిశు సంరక్షణ అధికారులు చట్టాన్ని అస్త్రంగా మలుచుకోవడానికి సిద్ధమయ్యారు. లైంగిక వేధింపుల నిరోధక చట్టం ప్రకారం దోషులకు శిక్ష పడేలా ప్రణాళికలు రచిస్తున్నారు. అంతేకాదు.. మహిళా ఉద్యోగులు తమపై వేధింపుల గురించి నేరుగా కేంద్రానికి ఫిర్యాదు చేసేలా 'షీ బాక్స్ పోర్టల్'ను రూపొందించారు.

దుష్ట బాస్‌లు.. మచ్చుకు కొన్ని ఫిర్యాదులు

- ఓ బాస్ తన వద్ద పనిచేసే యువతి పట్ల ఆమె ఉద్యోగంలో చేరినప్పటి నుంచి అసభ్యంగా ప్రవర్తించేవాడు. తన శరీర భాగాలను ఉద్దేశపూర్వకంగా తాకేవాడని బాధితురాలు ఫిర్యాదు చేసింది.
- తాను విధుల్లో ఉన్న సమయంలోనే ఆ మహిళా ఉద్యోగి విధులకు రావాలని ఓ ఉన్నతాధికారి హుకుం జారీ చేశాడు. ఫోన్‌లో అసభ్యకర సందేశాలు, వీడియోలు పంపించేవాడు. అసభ్యంగా ప్రవర్తించేవాడని, తనకు నచ్చినట్టు ఉంటే జీవితం బాగుంటుందనేవాడని బాధితురాలు ఫిర్యాదులో గోడు వెళ్లబోసుకుంది.
- "నువ్వు చాలా హాట్‌గా ఉంటావు. నీ ప్రొఫైల్ పిక్‌తో ఎఫ్‌బీ ఓపెన్ చేసి బిజినెస్ చేయొచ్చు" అంటూ అనుచితంగా ప్రవర్తించిన దుష్ట బాస్ గురించి మరో మహిళా ఉద్యోగి ఫిర్యాదులో పేర్కొంది.


ఎంతటివారైనా వదిలేది లేదు

కేంద్రం నుంచి వచ్చిన ఆదేశాలు అయినందువల్ల తప్పు చేసేది ఎంతటి వారైనా వదిలిపెట్టే ప్రసక్తే ఉండదని డబ్ల్యూసీడీ అధికారులు చెప్పారు. రెండు వారాల్లోపు సమస్యను పరిష్కరించాల్సి ఉంటుంది.

2011 గణాంకాల ప్రకారం దేశంలో 30.87 లక్షల మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు ఉంటే అందులో 3.37 లక్షల మంది మహిళలు ఉన్నారు. ఈ పోర్టల్‌లో ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేసే మహిళలు, తమ పట్ల ఏ అధికారి అయినా అసభ్యంగా ప్రవర్తిస్తే బాధితులు ఫిర్యాదు చేయొచ్చు. ఇప్పటికే వచ్చిన ఫిర్యాదుల్లో చాలా వరకు పరిష్కారమయ్యాయని అధికారులు తెలిపారు. త్వరలో రాష్ట్ర ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల ఉద్యోగులు కూడా ఫిర్యాదు చేసేలా పోర్టల్‌ను రూపొందిస్తామని చెప్పారు.

షీ బాక్స్‌లో ఫిర్యాదు ఇలా

దేశంలో ఎక్కడి నుంచైనా ఫిర్యాదు చేస్తే నేరుగా డబ్ల్యూసీడీ అధికారులకు అందేలా పోర్టల్‌ను రూపొందించారు. http://www.wcd-sh.nic.in/ పోర్టల్‌లో 'రిజిస్టర్ యువర్ కంప్లయింట్' అని సూచిక కనిపిస్తుంది. కింది భాగంలో ఆన్‌లైన్ ఫిర్యాదు టేబుల్ ఉంటుంది. అందులో పేరు, చిరునామా, కాంటాక్ట్ నంబర్, ఆధార్ నంబర్, వేధించిన వారి పేరు, పని చేసే కార్యాలయం తదితర వివరాలు ఇవ్వాలి. పూర్తిగా నింపిన అనంతరం సబ్‌మిట్ బటన్ నొక్కితే ఫిర్యాదు కేంద్రానికి వెళ్లిపోతుంది. ఫిర్యాదు చేసినప్పటి నుంచి సమస్య పరిష్కారం వరకు ప్రత్యేకంగా కమిటీ పర్యవేక్షిస్తుంది. అంతేకాదు బాధితురాలు తన ఫిర్యాదు స్టేటస్ ఎప్పటికప్పుడు తెలుసుకునే వీలుంది. అక్కడి అధికారులు ఇక్కడి అధికారులను అప్రమత్తం చేస్తారు.



New Trend

వంకర టింకర వయ్యారాలు..





- ఎంబ్రాయిడరీలూ ఎగుడుదిగుడుగానే...
- అందాలు చిందిస్తున్న ఎసెమ్మిట్రికల్ డ్రెస్‌లు
- అమ్మాయిల మనసు దోచేస్తున్న లేటెస్ట్ ట్రెండ్

సంప్రదాయ అనార్కలీ కావచ్చు... ఆధునిక ప్రింటెడ్ కుర్తీ కావచ్చు... ఏదైనా గానీ ఇది ఇప్పుడు కుదురుగా సమతలంగా ఉండటం లేదు. ముందో వెనకో కొంచెం పైకి వెడుతోంది. లేదంటే కొంచెం కిందకు సాగుతోంది. మొత్తమ్మీద ఎంత ఎగుడుదిగుళ్లు ఉంటే అంత లేటెస్ట్ ఫ్యాషన్‌గా ఒయ్యారాలు ఒలకబోస్తోంది. ర్యాంప్ ఫ్యాషన్లు వాడుకలోకి రావడం... అదీ సాధారణ ప్రజల్ని ఆకర్షించడం.. అనేది అరుదుగా జరుగుతుంటుంది. అలాంటి వాటిల్లో ఒకటి ఎసిమ్మెట్రికల్ (అసమతుల) అనార్కలీ. అటు సెలెబ్రెటీల్ని ఇటు సామాన్యుల్ని కూడా ఏకకాలంలో కట్టిపడేస్తోన్న సరికొత్త ఫ్యాషన్ అమ్మాయిల్ని ఎంతగా ఆకట్టుకుందో చూద్దామా..

-ఆంధ్రజ్యోతి, విజయవాడ ఫీచర్స్

ఒక్కోపొర.. అంచుల్లో ఎంబ్రాయిడరీ నగిషీలు

అనార్కలీ డ్రస్సులన్నీ పలుచని జార్జెట్, షిమ్మర్ జార్జెట్, షిఫాన్ నెట్ ఫ్యాబ్రిక్‌లతో పొరలుపొరలుగా అందాల గులాబీ మాదిరి విచ్చుకుంటున్నాయి. అవన్నీ దేనికదే కనిపించేలా ఒక్కొక్క పొరకీ అంచుల్లో గోటా ఎంబ్రాయిడరీలూ మెరుస్తున్నాయి. దాంతో ఈ గోటా అంచులున్న అనార్కలీ కమీజ్‌ల్లో ఈ అసమతలం మరింత కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. అలాగని ఇదేదో పూర్తిగా కొత్తదేం కాదు. అంతర్జాతీయ ఫ్యాషన్ ప్రపంచంలో ఎసిమ్మెట్రీ అనేది ఎప్పటి నుంచో ఉంటూనే ఉంది. కాకుంటే అప్పట్లో గౌనులు, స్కర్టులు, ఇతరత్రా డ్రెస్‌లు మాత్రమే అసమతుల కట్టింగులతో ఆకర్షించేవి. అత్యాధునిక గ్రాఫిక్ ప్లెయిన్ డ్రెస్సుల్లోనే ఈ స్టయిలిష్ కట్‌లు ఎక్కువగా కనిపిస్తుండేవి. మనదైన సంప్రదాయ డ్రస్సుల్లో వీటికి అంతగా స్థానం ఉండేది కాదు. కానీ చిత్రంగా ఇప్పుడివి అనార్కలీ డ్రెస్సుల్నే అత్యధికంగా ఆకట్టుకుంటున్నాయి. అసలే ఈ మధ్య పొడవు సాగిన అనార్కలీ హెవీ అనార్కలీ కుర్తీలకు ఈ అసమతల కట్‌లు కూడా తోడవడంతో అవి మరింత అందంగా వేడుకలు, పార్టీల్లో రెపరెపలాడుతున్నాయి.

ట్రెండీలుక్‌తో అదరగొట్టేస్తున్న భామలు



హెవీ ఎంబ్రాయిడరీలతో డిజైన్ చేసిన అనార్కలీ డ్రెస్సులతో పాటు క్యాజువల్ వేర్‌గా ధరించే సాదాసీదా కుర్తీలు కూడా ఈ ఎసెమ్మిట్రికల్ కట్‌లతో యువతను ఆకట్టుకుంటున్నాయి. కట్‌లే కాదు... వాటి మీద డిజైన్ చేసిన ఎంబ్రాయిడరీ అంచుల్ని కూడా అసమతలంగానే కుడుతున్నారు. డ్రెస్సులతో పాటు చీరలమీద బ్లౌజ్ కట్‌లు, వాటి మీదుండే డిజైన్లు ఈ కొత్త రకం కట్‌తో కనువిందు చేస్తున్నాయి. ఒకప్పుడు సినీతారలకు వాడిన ఈ ట్రెండీ కట్‌తో మగువలను తళుకులీనేలా చేసేస్తున్నారు నగరానికి చెందిన ఫ్యాషన్ డిజైనర్లు. ట్రెండీ లుక్‌తో కనిపిస్తున్న అందాలభామలను చూసిన మిగతా వారు ఊరుకుంటారా.. అందరూ అదే ఫాలో అయిపోతున్నారు. ఇప్పుడు ఎక్కడ చూసినా ఎవర్ని కదిపినా అంతా అసమతలం. అదో ఫ్యాషన్ మాయాజాలం.



దివ్యాంగుల్లో స్ఫూర్తి నింపడమే లక్ష్యం



ర్యాలీ ప్రారంభిస్తున్న డీజీపీ సాంబశివరావు

- సైకిల్ ర్యాలీ ప్రారంభంలో డీజీపీ సాంబశివరావు

వన్‌టౌన్ : దివ్యాంగుల్లో స్ఫూర్తి నింపడమే లక్ష్యంగా పారామిలిటరీ, బీఎస్‌ఎఫ్ జవాన్ల సైకిల్ ర్యాలీ అని డీజీపీ ఎన్.సాంబశివరావు అన్నారు. శుక్రవారం ఆదిత్యమెహతా ఫౌండేషన్ బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ ఆధ్వర్యంలో ప్రకాశం బ్యారేజి నుంచి నిర్వహించిన సైకిల్ ర్యాలీని డీజీపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయవాడ నుంచి ఒంగోలు మీదగా తిరపతి వరకు కొనసాగుతున్న సైకిల్ ర్యాలీ సామాజిక అంశాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తుందన్నారు. దివ్యాంగులు ఇలాంటి ర్యాలీ నిర్వహించడం గొప్ప విషయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో విజయవాడ నగర అదనపు పోలీసు కమిషనర్ రమణకుమార్, డీసీపీ కాంతిరానా టాటా ఇతర అధికారులు పాల్గొన్నారు.



సమస్యల పరిష్కారానికి రాష్ట్ర వ్యాప్త ఉద్యమాలు

- ఆదివాసీ ఐక్య సంఘ నాయకుల హెచ్చరిక

గాంధీనగర్: ఆదివాసీ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర వ్యాప్త ఉద్యమాలు చేపట్టనున్నట్లు ఆదివాసీ సంఘాల జాయింట్ వర్కింగ్ కమిటి (జేఏసీ) నాయకులు ప్రభుత్వానికి అల్టిమేటమ్ జారీ చేశారు. ఆదివాసీల సంక్షేమాన్ని ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని జిల్లాలకు చెందిన వివిధ సంఘాల నాయకులు శుక్రవారం గాంధీనగర్ ధర్నా చౌక్ వద్ద ఒక రోజు నిరాహార దీక్ష చేపట్టారు. బొజ్జగాని రామస్వామి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆదివాసీ సంఘ నాయకులు మెడా కృష్ణ వెంకట రామారావు, ఆర్. కృష్ణానాయక్, బాలాజీనాయక్, కందుల వెంకటేశ్వరరావు, తదితర నాయకులు పాల్గొని ప్రసంగించారు. గిరిజన శాఖ మంత్రిని నియమించిక పోవడం, ఎస్టీ కమిషన్‌ను ప్రత్యేకంగా ఏర్పాటు చేయకపోవడం, నామినేటెడ్ పదవులు ఇవ్వకపోవడం చూస్తుంటే గిరిజనుల సంక్షేమాన్ని ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని అర్థం అవుతోందన్నారు. నిరాహార దీక్షకు మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, కాంగ్రెస్ నాయకులు కొలనుకొండ శివాజీ సంఘీభావం తెలిపారు. వివేక్ నాయక్, ఎం.గురునాధం, కుడుమల రామచంద్రయ్య, గోవింద్, బాబు తదితరులు దీక్షలు చేశారు.

బీసీలకు రుణ సదుపాయం కల్పించాలి

ముదినేపల్లి: జాతీయ వెనుక బడిన తరగతుల ఆర్థికాభివృద్ధి సంస్థ ద్వారా బీసీలకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ఏపీలో పెద్ద సంఖ్యలో వర్తింప చేయాలని రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్లు బొల్లా వెంకన్న, ఎల్.ఎల్.నాయుడు, పి. చంద్రమౌళి, సుబ్రహ్మణ్యం కోరారు. వెలగపూడి సచివాలయంలో శుక్రవారం వారు మంత్రి అచ్చెన్నాయుడును కలిసి ఈ మేరకు మెమోరాండం అందజేశారు. బీసీ వర్గాలకు చెందిన వ్యవసాయ, చేతి వృత్తులు, చిన్న వ్యాపారాలు, చిన్న తరహా పరిశ్రమలు నిర్వహించుకునే వారికి జాతీయ బీసీ అభివృద్ధి సంస్థ నుంచి రుణ సదుపాయాలను కల్పించాలని కోరుతూ తక్కువ వడ్డీకి రూ.10 లక్షల నుంచి రూ. 20 లక్షల వరకు రుణాలు ఇచ్చే సదుపాయాన్ని బీసీలకు కల్పించాలని వారు కోరారు.

కాళ్లరిగిపోతున్నాయి..

● బెనిఫిట్స్ కోసం రిటైర్డు ఉద్యోగుల ఎదురుచూపులు
● కార్పొరేషన్ చుట్టూ ప్రదక్షిణలు ● పెండింగ్‌లో రూ.8కోట్ల 36లక్షలు

మూడేళ్లుగా రిటైర్మెంట్ బెనిఫిట్స్ కోసం కార్పొరేషన్ చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతున్నా పట్టించుకునేవారే లేరు. రేపు మాపు అంటూ తిప్పుతున్నారే తప్ప కనికరించడం లేదంటూ రిటైర్డు ఉద్యోగులు కన్నీటి పర్యంతం అవుతున్నారు. ఇంట్లో ఖర్చుల నిమిత్తం వడ్డీలకు అప్పు తెచ్చుకుంటూ కాలం వెళ్లదీస్తున్నామంటూ వాపోతున్నారు. ఇదీ కార్పొరేషన్లో రిటైర్డ్ ఉద్యోగుల ప్రస్తుత పరిస్థితి.

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)

'రిటైర్ అయినా.. కుటుంబ బాధ్యతల నుంచి విరమణ ఉండదు. బిడ్డల చదువులు, పెళ్లిళ్ల కోసమో, గృహ నిర్మాణాల కోసమో రూపాయితో ఉండే అవసరాలకు కామాలే తప్ప ఫుల్‌స్టాప్‌లు ఉండవు. అందాల్సిన సొమ్ము అందక పోయినా.. నెల తిరగ్గానే ఖర్చులు మాత్రం ఆగవు. తప్పని పరిస్థితుల్లో అప్పులు.. అవి తీర్చలేక తిప్పలు.' ఇదీ కార్పొరేషన్లో రిటైర్డ్ ఉద్యోగుల ప్రస్తుత పరిస్థితి. వీళ్ల పరిస్థితే ఇలా ఉంటే రేపో మాపో రిటైర్ అయ్యే తమ పరిస్థితి ఏంటంటూ విధుల్లో కొనసాగుతున్న ఉద్యోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

సుమారు 200 మందికిగానూ రూ.8కోట్ల 36లక్షల రిటైర్డు బెనిఫిట్స్ నేటికీ పెండింగ్‌లోనే ఉన్నాయి. జనరల్ ఫండ్స్, కార్పొరేటర్ ఫండ్స్ అంటూ ప్రతీ నెల కోట్లకు కోట్లు విడుదల చేస్తున్న కార్పొరేషన్ వీళ్లపై మాత్రం శీతకన్ను వేసింది. కార్పొరేషన్లో నిధులు లేని కారణంగా గత మూడేళ్లుగా వందల కొద్దీ రిటైర్డు ఉద్యోగుల ఎరియర్లు, గ్రాట్యుటీలు కోట్లలో పెండింగ్ ఉన్నాయి. కాంట్రాక్టర్లకు, ఉద్యోగులకు బిల్లులు చెల్లించకుంటే యూనియన్ల ద్వారా రాద్ధాంతం చేస్తారన్న భయంతో చెల్లింపులకు దిగుతారని, తమకు యూనియన్లు లేవన్న ధీమాతో పక్కన పడేస్తున్నారని రిటైర్డు ఉద్యోగులు వాపోతున్నారు.

మూడేళ్లుగా పెండింగ్

మూడేళ్లుగా రిటైర్డు ఉద్యోగుల బెనిఫిట్స్ అకౌంట్స్



విభాగంలో మూలుగుతున్నాయి. నిధులు లేవన్న కారణంగా ఆ ఫైళ్లను అధికారులు ఎపుడో అటకెక్కించేశారు. గత నాలుగు నెలల నుంచి చెల్లించింది కేవలం నలుగురికి మాత్రమే. రూ.20లక్షల లోపు సొమ్మును ఆ నలుగురికి అందించారు. వీరపాండియన్ కమిషనర్‌గా ఉండగా, రెండు విడతలుగా కోటి రూపాయలకుపైగా రిటైర్డు ఉద్యోగులకు బెనిఫిట్స్ అందించారు. ప్రస్తుత కమిషనర్ జె.నివాస్ ఇంకా ఆ దిశగా దృష్టి సారించకపోవడంతో సమస్య పేరుకుపోయిందని పలువురు అధికారులు వివరిస్తున్నారు. ఇటీవల రిటైర్డు ఉద్యోగుల కోసం రూ.3కోట్లను ఒకేసారి విడుదల చేయమని అధికారులకు నివాస్ ఆదేశాలు జారీ చేసినా.. పలు కారణాల రీత్యా ఆ ఆదేశం అటకెక్కింది.

వీఎంసీ రిటైర్డు ఉద్యోగుల బెనిఫిట్స్ పెండింగ్ వివరాలు

బెనిఫిట్స్	మొత్తం
గ్రాట్యుటీ	రూ.5కోట్ల 25లక్షల60వేలు
కమ్యుటేషన్	రూ.కోటి 60లక్షల50వేలు
ఫెన్షన్ ఎరియర్స్	రూ.కోటి 2లక్షల 15వేలు
డీఏ ఎరియర్స్	రూ.47లక్షలు

కాంట్రాక్టర్లకు చెల్లింపులు

రోడ్లు, డ్రెయిన్లు, పారిశుధ్యం తదితర కాంట్రాక్టు పనుల రీత్యా పెండింగ్‌లో ఉన్న సొమ్మును విడతల వారీగా కార్పొరేషన్ చెల్లిస్తూ వచ్చింది. గత కమిషనర్ వీరపాండియన్ బదిలీ అయ్యే ముందు కూడా సుమారు రూ.5కోట్ల బిల్లులను, ప్రస్తుత కమిషనర్ వచ్చిన కొత్తలో కూడా కాంట్రాక్టర్లకు సుమారు రూ.కోటి 60లక్షల బిల్లులను విడుదల చేశారు.

అనంతరం కార్పొరేటర్ల నిధుల కింద ఇటీవలే రూ.60లక్షల బిల్లులను అధికారులు విడుదల చేశారు. కాంట్రాక్టర్లతోపాటు వీఎంసీకి సేవలందించిన ఉద్యోగులకు కూడా నెలకు కనీసం ఐదుగురికి అయినా.. విడుదల చేయిస్తే తమ కష్టాలు తీరతాయంటూ రిటైర్డు ఉద్యోగులు వేడుకుంటున్నారు.

రేషియో పెంచాలి

గతంలో రిటైర్డు ఉద్యోగులకు రిటైర్డ్ బెనిఫిట్స్ బాగానే ఇచ్చేవారు. ప్రస్తుతం కూడా ఇస్తున్నారు. నాలుగు నెలలకు ముగ్గురు లేదా ఐదుగురు అంతే. ముందుగా ఆ రేషియో పెంచగలగాలి. ప్రతీ నెల జీతాలు ఎంత ముఖ్యమో, రిటైర్డు ఉద్యోగులకు బెనిఫిట్స్ కూడా అంతే ముఖ్యం. కమిషనర్ నివాస్ కూడా ఆ దిశగా ప్రయత్నాలు చేస్తున్నా, మరింత వేగం పెంచాల్సి ఉంది.

డి.ఈశ్వర్, జిల్లా ఏపీజేఏసీ అమరావతిఅధ్యక్షుడు

ఉన్నత పాఠశాలలను 15లోగా ఆన్‌లైన్ చేయాలి

డీఈవో దేవానందరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న డీఈవో దేవానందరెడ్డి

మచిలీపట్నం- టౌన్: నీతి అయోగ్ కార్యక్రమం అమలులో భాగంగా జిల్లాలో 400 పైబడి విద్యార్థులు ఉన్న ఉన్నత పాఠశాలలను ఈ నెల 15వ తేదీలోగా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని డీఈవో డి.దేవానందరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం డీఈవో కార్యాలయ సమావేశపు హాలులో ఎంఈవోలు, డీవైఈవోలతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో దేవానందరెడ్డి మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం ఎంపిక చేసిన పాఠశాలలకు అటల్ టింకరింగ్ లేబరేటరీలు మంజూరవుతాయన్నారు. ఇప్పటికే ఇలా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న రెండు పాఠశాలలకు రూ.50 వేల చొప్పున నిధులు మంజూరయ్యాయన్నారు.

డీఈవో పూల్‌లో ఉన్న 62 మంది టీచర్లకు ఖాళీ స్థానాలలో భర్తీ చేసేందుకు మళ్లీ కౌన్సెలింగ్ జరుగుతుందన్నారు. కాగా, అడ్‌హక్, పీఈటీ భాషా పండితులు 81 మంది వెంటనే రిలీవ్ అయి కోరుకున్న స్థానాలలో చేరాలన్నారు. నూతన పాఠశాలల్లో చేరిన ఉపాధ్యాయులకు సమానంగా పిరియడ్స్ కేటాయించాలన్నారు. ఎంఈవోలు, డీవైఈవోలు తరచూ పాఠశాలలను సందర్శిస్తూ నివేదికలు పంపాలన్నారు. పదో తరగతి విద్యార్థులపై ముందు నుంచి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. పాఠశాలల మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు దాతల సాయం కోరాలన్నారు. రాత్రి సమయాల్లో పాఠశాలల్లో జిల్లా అధికారులు బస చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో డీవైఈవోలు రవిసాగర్, గిరికుమారి, కమల కుమారి, సూపరింటెండెంట్లు యు.వి. సుబ్బారావు, వెంకటేశ్వ రరావు, ఎఎస్‌వో అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఏనుగులు చాలా తెలివైనవి. వాటికి జ్ఞాపకశక్తి ఎక్కువ. మనుషుల్లానే వాటికీ భావోద్వేగాలుంటాయి. మనుషులతో చాలా స్నేహంగా ఉంటాయి. కానీ రోజు రోజుకూ వాటి సంఖ్య తగ్గిపోతోంది. దంతాల కోసం, శరీర భాగాల కోసం అమానుషంగా వాటిని కొందరు చంపేస్తున్నారు. అయినా ఆ భారీ జంతువులకు మనుషుల మీద కోపం రాలేదు. ఆకారం భారీగా ఉన్నా అందరితో ప్రేమగా మెదిలే ఏనుగులను కాపాడాలనే ఉద్దేశంతో 'ప్రపంచ ఏనుగుల దినోత్సవం' మొదలైంది.



ఏనుగమ్మ.. ఏనుగు

ఏనుగులు మనుషులతో ఇట్టే కలిసిపోతాయి. భారతీయ సంస్కృతిలోనూ ఏనుగులకు విశిష్ట స్థానం ఉంది. నాలుగు వేల సంవత్సరాల నుంచి మానవులతో మైత్రి కొనసాగిస్తున్న గజరాజులకు.. మానవుల వల్లే ప్రమాదం పొంచి ఉంది. గత పది సంవత్సరాల్లో ఏనుగుల సంఖ్య 62 శాతం తగ్గింది. ప్రతిరోజు దాదాపు 100కు పైగా ఏనుగులు చనిపోతున్నాయి. ఏనుగు మాంసం, శరీర భాగాలు, దంతాల కోసం వేటగాళ్లు వాటిని చంపుతున్నారు. ఇది ఇలానే కొనసాగితే మరో పది హేను, ఇరవై సంవత్సరాల్లో ఏనుగులు అంతరించిపోతాయని అంటున్నారు పర్యావరణవేత్తలు. అరణ్యంలో దొరికిన అనాథ ఏనుగుల్ని 'టూరిజమ్ ఇండస్ట్రీ', 'సర్కస్', 'టూరిస్ట్ పార్కు'లకు విక్రయించడంతో పాటు, అడవుల సంఖ్య తగ్గడం వల్ల కూడా వీటి సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది. ఇది గమనించిన కెనడియన్ ఫిల్మ్‌మేకర్ ప్యాట్రిసియా సిమ్స్, 'థాయ్‌లాండ్ రీ ఇంట్రడక్షన్ ఫౌండేషన్' సాయంతో ఆగస్టు 12న 'ప్రపంచ ఏనుగుల దినోత్సవా'న్ని జరుపుకోవాలని పిలుపునిచ్చాడు. ఏనుగులను కాపాడుకోవటం అందరి బాధ్యతంటూ సిమ్స్ అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నాడు.

రక్షించుకుందాం !



- అరణ్యాల్లో పోలీసుల సంఖ్య పెంచడం వల్ల వేటగాళ్ల నుంచి ఏనుగులను రక్షించుకోవచ్చు.
- గాయపడ్డ ఏనుగులకు ప్రత్యేక చికిత్సలను అందిస్తే, ఎన్నో ఏనుగులను కాపాడుకోవచ్చు.
- అనాథ ఏనుగులను టూరిజం ఇండస్ట్రీకి ఇవ్వకుండా ప్రత్యేక చట్టాలను రూపొందించడం ద్వారా కూడా వీటిని రక్షించుకోవచ్చు.
- ఏనుగుల శరీర భాగాలను స్మగ్లింగ్ చేస్తున్న వారికి కఠిన శిక్షలు విధించడం వల్ల కూడా గజరాజులను కాపాడుకోవచ్చు.

ఎన్నెన్నో ఏనుగులు

ఆసియా ఏనుగులు:

- ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఏనుగుల్లో కేవలం పది శాతం మాత్రమే ఆసియా ఏనుగులున్నాయి. జన్యు వ్యత్యాసాల ఆధారంగా ఏనుగులను మూడు ఉప జాతులుగా విభజించారు. ఇవి ఇంచుమించు నాలుగు వేల నుంచి ఐదు వేల వరకు ఉన్నాయి.
- **శ్రీలంక ఏనుగు :** ఆసియా ఏనుగులన్నింటిలోనూ పెద్దది. ఇవి శ్రీలంకలో మాత్రమే ఉన్నాయి.



- **ఇండియన్ ఎలిఫెంట్ :** ఇవి భారత దేశం నుంచి ఇండోనేషియా వరకు విస్తరించి ఉన్నాయి. వీటి సంఖ్య దాదాపు 35 వేల వరకు ఉండొచ్చు.
- **సుమత్రా ఏనుగు :** ఇవి అన్నింటికన్నా చిన్న పరిమాణంలో ఉంటాయి.

ఆఫ్రికా ఏనుగులు :

- ఆఫ్రికా ఖండంలో 37 దేశాల్లో ఇవి విస్తరించి ఉన్నాయి.
- ఇవి ఆసియా ఏనుగులకంటే పెద్దవిగా ఉంటాయి. వీటి చెవులు చాలా విశాలంగా, చెవులు చూడటానికి ఆఫ్రికా ఖండం ఆకారంలో ఉండటం విశేషం.

టంగ్ ట్విస్టర్స్

1. I see a sea down by the seashore.But which sea do you see down by the seashore?
2. There those thousand thinkers were thinking where did those other three thieves go through.
3. Five frantic frogs fled from fifty fierce fishes.

నవ్వుల్ నవ్వుల్

తండ్రి : ఏరా! గౌరీ! ఆవుకి ఆ కళ్లద్దాలు ఎందుకు పెట్టావు రా?
గౌరి : ఈ రోజు పచ్చగడ్డి దొరకలేదు. అందుకే ఆవుకు ఎండుగడ్డి వేసి పచ్చ కళ్లద్దాలు పెట్టాను.
తండ్రి : !!!!!!!!!!!!


సుత్తివేలు : అరేయ్! నువ్వు నిద్రపోయి లేచేసరికి నీకో కోటి రూపాయలు వచ్చాయనుకో! ఏం చేస్తావ్?
మిస్టర్ మేధావి : మళ్లీ పడుకుని ఇంకో కోటి రూపాయలు వస్తాయేమో చూస్తా!
సుత్తివేలు : !!!!!!!!!!!!!!

రంగులు వేయండి




ఔనా!

- గోల్డెన్ ఈగల్ గంటకు 250 కిలో మీటర్ల వేగాన్ని కూడా అందుకోగలదు.
- ఇది ఆరు వేల అడుగుల ఎత్తు వరకు ఎగరగలదు.



చుక్కలు కలపండి




సూక్తి

మనిషికి వివేకాన్ని సంపాదించి పెట్టేవి అతనికి తగిలే ఎదురుదెబ్బలే.

చెప్పగలరా?

పదిలో ఉన్నాను కానీ గదిలో లేను
గర్వంలో ఉన్నాను కానీ సర్వంలో లేను
వాలులో ఉన్నాను కానీ వారులో లేను
అయితే నేనెవర్నో చెప్పగలరా?

దారి కనుక్కోండి



పదాలు గుర్తించండి

R	B	Z	B	V	S	W	W	H	K	F	C	T	Q	C
R	S	G	U	O	C	A	W	F	M	O	E	S	F	L
Y	H	M	T	N	K	T	V	X	R	O	B	I	N	K
W	O	Y	T	O	Q	G	R	E	E	N	Y	Q	W	Z
O	W	Z	E	C	T	T	O	X	T	L	A	Z	P	A
T	E	Y	R	L	I	K	R	O	E	V	H	M	W	Y
G	R	Z	F	E	P	D	J	Z	A	T	V	O	Y	K
A	S	D	L	A	Q	A	Y	S	P	P	B	A	G	T
R	I	M	Y	N	G	N	W	E	Y	N	L	J	V	B
D	K	W	K	I	S	D	T	S	I	Q	Y	D	L	L
E	P	A	Z	N	M	E	M	A	Y	F	A	I	W	O
N	G	N	V	G	V	L	R	S	B	I	E	S	H	S
U	L	I	O	Y	K	I	K	J	B	I	Y	T	Y	S
Z	Y	N	R	F	L	O	W	E	R	S	C	K	E	O
Y	Q	K	P	I	C	N	I	C	W	O	B	N	U	M

జంతర్‌మంతర్

1. కచిలు ▸ ....
2. రుప్పువ ▸ ....
3. పిప్పులు ▸ ....

జంబ్లింగ్ వర్డ్స్

1. STEA ▸ ....
2. RHUS ▸ ....
3. SLEA ▸ ....

జవాబులు

జంబ్లింగ్ వర్డ్స్ : 1. EAST/SEAT 2. RUSH 3. SALE/ SEAL

ఖాళీ స్థలాలపై ఆర్‌ఆర్ అస్త్రం

- డంపింగ్ యార్డుల్లా మారుతున్న స్థలాలపై కార్పొరేషన్ దృష్టి
- రెవెన్యూ శాఖతో సంప్రదింపులు
- పన్నులు చెల్లించని స్థలాల స్వాధీనానికి చర్యలు

ఖాళీ స్థలాలపై వీఎంసీ ప్రత్యేక దృష్టి సారించింది. దశాబ్దాల తరబడి కార్పొరేషన్‌కు తలనొప్పిగా మారిన పన్నుల బకాయిల వసూలుకు అస్త్రశస్త్రాలను సిద్ధం చేసుకుంటుంది. కోట్ల కొద్దీ పేరుకుపోతున్న పన్నులపై రెవెన్యూ రికవరీ (ఆర్‌ఆర్) యాక్టు సంధించనుంది. ఏడేళ్ల కిందట రవిబాబు కమిషనర్‌గా పనిచేస్తున్న సమయంలో ఈ ఆర్‌ఆర్ యాక్టుపై చర్చలు జరిగినా అమలు కార్యరూపం దాల్చలేదు. అయితే ప్రస్తుత కమిషనర్ జె.నివాస్ ఆధ్వర్యంలో ఈ యాక్టుపై మళ్లీ కదలిక వచ్చింది.

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)

నగరంలో వేకెండ్ ల్యాండ్ ట్యాక్స్ మొండిబకాయిదారులందరికీ ఈ యాక్టు వర్తింపజేయాలని వీఎంసీ ప్రయత్నిస్తోంది. అటు చూస్తే 15 వేల స్థలాలు, రూ.87కోట్ల పన్ను బకాయిలు, ఇటు చూస్తే కార్పొరేషన్‌కు రూ.300 కోట్ల అప్పులు. వీఎంసీలో ప్రతినెల దాదాపు కోటి రూపాయల జీతాల చెల్లింపునకు ఆదాయ మార్గాలను వెతుక్కోవాల్సిన దుస్థితి. గత మూడేళ్ల నుంచి ఖాళీ స్థలాల పన్నులు రూ.49కోట్ల నుంచి రూ.87కోట్లకు పెరగ్గా వసూళ్లు మాత్రం రూ.7కోట్లు నుంచి ఏయేటికాఏడు



కబేళా సెంటర్ వద్ద ఖాళీ స్థలంలో పిచ్చి మొక్కలు

పడిపోతూనే ఉన్నాయి. ఈ పరిస్థితికి ప్రత్యామ్నాయంగా ఆ యాక్టు అమలయితే వేన్నీళ్లకు చన్నీళ్లు తోడవుతాయన్నదికమిషనర్ ఆలోచన. ఎట్టిపరిస్థితుల్లోనూ ఈ చట్టాన్ని అమలు పరిచి కార్పొరేషన్ ఆర్థిక మూలాల్ని పటిష్ట పరచాలని కమిషనర్ దృఢ నిశ్చయంతో ఉన్నట్లుగా తెలుస్తోంది. అధికారులు కూడా ఆ దిశగా చురుగ్గా అడుగులు వేస్తున్నారు.

స్వాధీనానికి చర్యలు

రెవెన్యూ రికవరీ యాక్టుపై ఇప్పటికే రెవెన్యూ శాఖాధికారులతో చర్చించిన కార్పొరేషన్ అధికారులు త్వరలో ఆ చట్టాన్ని అమలు చేసేందుకు సన్నద్ధమవుతున్నారు. పన్ను బకాయిలు చెల్లించాల్సిందిగా కార్పొరేషన్ నుంచి వెళ్లే నోటీసులు ఎక్కువగా వెనక్కి వచ్చేస్తుంటాయి. ఇలా వెనక్కి వచ్చే అసెస్మెంట్లకు, మొండి బకాయిదారులకు అర్బన్ తహసీల్దార్ నుంచి ఫార్మ్-4 నోటీసును వీఎంసీ తరపున జారీ చేస్తారు. ఆ నోటీసు అందుకున్న 15 రోజుల్లోగా పన్ను చెల్లించని పక్షంలో ఫార్మ్-5 నోటీసును ఆస్తికి అటాచ్‌మెంట్ నోటీసును అధికారులు జారీ చేస్తారు. ఆ తర్వాత గెజిటెడ్ పబ్లికేషన్ వగైరా ప్రక్రియలకు కూడా స్థల యజమానులు



భవానీపురంలోని ఓ ఖాళీ స్థలంలో చెత్త

స్పందించని నేపథ్యంలో రెవెన్యూ శాఖ నేరుగా రంగంలోకి దిగుతుంది. స్థల స్వాధీనానికి కార్యరూపం సిద్ధం చేస్తుంది. ఒకదాని తర్వాత ఒకటిగా ఫార్మ్-6 నోటీసులను, ఆ స్థలాల విక్రయానికి చర్యలు తీసుకునేందుకు ముందస్తు నోటీసులుగా ఫార్మ్-7 నోటీసులను జారీ చేస్తుంది. అప్పటికీ స్పందించకుంటే చివరి దశలో ఫార్మ్-7ఏ నోటీసు ద్వారా విక్రయ తేదీని ఖరారు చేసి స్థల యజమానులకు నోటిఫికేషన్ పంపుతుంది. ఒక్కసారి ఫార్మ్-7ఏ విడుదలయితే యజమానులు స్థలాన్ని వెనక్కి తీసుకునేందుకు ఏ స్థాయిలో ప్రయత్నించినా కష్టమేనని అధికారులు వివరిస్తున్నారు.

పన్ను బకాయిల వివరాలు

సంవత్సరం	అసిస్మెంట్లు	డిమాండ్లు(కోట్లలో)	వసూలయినది	కావాల్సి ఉంది
2014-15	14,578	49,49,97,451	7,71,86,059	41,78,11,392
2015-16	14,915	58,39,50,480	8,49,15,872	49,90,34,608
2016-17	15,370	79,48,36,128	10,73,82,000	68,74,81,128
2017-18(9.8.17)	15,320	86,93,41,897	5,02,46,837	81,90,95,060

స్థలాలే ...డంపింగ్ యార్డులు కావు

నగరంలోని 15వేల ఖాళీ స్థలాలు డంపింగ్ యార్డులను తలపిస్తున్నాయి. ఇటీవల కురిసిన వర్షాలకు మరికొన్ని స్థలాలు చెరువులను తలపిస్తూ దోమల సంతానోత్పత్తికి కేంద్రంగా మారుతున్నాయి. గుబురు గుబురుగా పెరిగిన చెట్లు, వాటి మధ్యలో పేరుకుపోతున్న చెత్త, వ్యర్థాలు, దుర్వాసన కారణంగా స్థానికులు అష్టకష్టాలు అనుభవిస్తున్నారు. దాంతో స్థానిక నేతలకు ప్రతీరోజూ ఫిర్యాదుల పరంపర పెరిగిపోయింది. తాము ఎక్కడ కనిపించినా ఈ పని కూడా చేయించలేక పోతున్నారా? అంటూ స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారని కార్పొరేటర్లు మేయర్‌కు, వీఎంసీ అధికారులకు ఫిర్యాదులు చేస్తున్నారు.

మెరక వేస్తాం - వసూలు చేస్తాం

స్పందించిన కార్పొరేషన్ ఆ స్థలాల్లో మెరక వేయించేందుకు పూనుకుంటోంది. చెల్లించాల్సిన పన్నుతో పాటు మెరక వేయించేందుకు, వాహనాలు, డ్రైవర్లు తదితర ఖర్చులన్నింటినీ స్థల యజమానుల నుంచి వడ్డీ సహా వసూలు చేయాలనుకుంటోంది. స్థానికుల నుంచి అధిక సంఖ్యలో ఫిర్యాదులు అందిన స్థలాల్లో ముందుగా ఈ ప్రక్రియను అమలు చేయాలని అధికారులు భావిస్తున్నారు. పన్ను చెల్లించని ఖాళీ స్థలాల్లో ఎరుపు రంగు బోర్డులను పాతించిన నగర పాలక సంస్థ అధికారులు కొంత మేర పన్నులను రాబట్ట గలిగారు. అలాగే ఒక్కో ప్రణాళికను అమలు చేస్తూ కార్పొరేషన్ ఖజానా నింపే ప్రయత్నం చేస్తున్నామని రెవెన్యూ విభాగాధికారులు చెబుతున్నారు.



నంద్యాల టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డితో కలిసి ప్రచారం నిర్వహిస్తున్న సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు, అర్బన్‌నేత కళ్లే నాగేశ్వరరావు

నంద్యాలలో సెంట్రల్ టీడీపీ నేతల ప్రచారం

గడప గడప ప్రచారంలో ఎమ్మెల్యే బొండా ఉమా

అజిత్‌సింగ్‌నగర్: నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థికి మద్దతుగా సెంట్రల్ నియోజకవర్గ టీడీపీ శ్రేణులు విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తునారు. ఎన్నికల నోటిఫికేషన్ విడుదలకు ముందే నంద్యాలలో ముఖ్య నేతలు, నియోజకవర్గ పెద్దలను కలిసి టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డిని గెలిపించాలని సమావేశాలు నిర్వహించిన సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు ఎన్నికల సమయం దగ్గర పడుతుండడంతో గడప గడపకు ప్రచారం వేగవంతం చేశారు.

శుక్రవారం నంద్యాల పట్టణంలోని నందమూరినగర్, వైఎస్ నగర్ ప్రాంతాల్లో పర్యటించి, టీడీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించి, నంద్యాల అభివృద్ధి కోసం భూమా బ్రహ్మానందరెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అర్బన్ కార్యాలయ కార్యదర్శి కళ్లే నాగేశ్వరరావు, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ నందేపు జగదీష్, సెంట్రల్ నేతలు పాల్గొన్నారు.

జగన్ వ్యాఖ్యలకు నిరసనగా దిష్టిబొమ్మ దహనం

విజయవాడ: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై జగన్ చేసిన వ్యాఖ్యలపై టీడీపీ నేతలు భగ్గుమన్నారు. నిరసలు దిష్టి బొమ్మల దహనంతో నగరంలో టెన్షన్ వాతావరణం నెలకొంది. నంద్యాల రోడ్ షోలో ముఖ్యమంత్రిని ఉరి తీయాలంటూ జగన్ చేసిన వ్యాఖ్యలను సీరియస్‌గా తీసుకున్న నగర టీడీపీ నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న ఆధ్వర్యంలో నేతలు శుక్రవారం కేశినేని భవన్ ప్రాంగణంలో జగన్ దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ వెంకన్న మాట్లాడుతూ తమ నాయకుడిపై విమర్శలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ముఖ్య మంత్రిపై ఇలాంటి వ్యాఖ్యలు పునరావృతం అయితే జరగనున్న పరిణామాలకు జగన్ పూర్తి బాధ్యత వహించాలని తెలిపారు. ఈ



జగన్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న టీడీపీ నేతలు

కార్యక్రమంలో అర్బన్ ప్రధాన కార్యదర్శి పట్టాభి, అర్బన్ అనుబంధ సంఘాల ఇన్‌చార్జ్ కోగంటి రామారావు, అర్బన్ తెలుగు మహిళా నేత తాడి శకుంతల, కార్పొరేటర్లు బాల, మహేష్, నగర టీడీపీ నేతలు పాల్గొన్నారు.

ఆలిండియా పవర్ లిఫ్టింగ్ పోటీలకు అక్బర్



నందిగామ: ఆలిండియా పవర్ లిఫ్టింగ్ పోటీలకు నందిగామ కేవీఆర్ కళాశాలకు చెందిన అక్బర్ ఎంపికయ్యాడు. ఈనెల 14 నుంచి 19 వరకూ కేరళలో జరగనున్న ఆలిండియా సీనియర్ విభాగంలో అక్బర్ పోటీ పడనున్నాడు. శుక్రవారం అక్బర్‌ను కళాశాల ప్రిన్సిపాల్ ఎం.వెంకటేశ్వరరావు, చైర్మన్ గర్మిడి వీరభద్రరావు, ఫిజికల్ డైరెక్టర్ వాసిరెడ్డి నాగేశ్వరరావులు అభినందించారు.



రాష్ట్ర డీజీపీకి వినతి పత్రం అందిస్తున్న టీడీపీ నేతలు

జగన్‌పై చర్యలు తీసుకోండి

డీజీపీకి దేవినేని అవినాష్, బుచ్చిబాబు ఫిర్యాదు

విజయవాడ: ముఖ్యమంత్రి చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న ప్రతిపక్ష నేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ టీడీపీ యువనేత దేవినేని అవినాష్, సీనియర్ నేత కడియాల బుచ్చిబాబు డీజీపీ నండూరి సాంబశివరావుకు ఫిర్యాదు. విజయవాడలోని డీజీపీ కార్యాలయంలో ఆయనను శుక్రవారం కలిశారు. నంద్యాల ఉప ఎన్నికల నేపథ్యంలో ఆయన చేసిన వ్యాఖ్యలను పరిగణంలోకి తీసుకొని క్రిమినల్ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న ముఖ్యమంత్రిని కాల్చి చంపాలని ఒకసారి, ఉరి తీయాలని మరోసారి వ్యాఖ్యలు చేయడం వెనుక దాగివున్న కుట్రను బయటపెట్టాలని కోరారు.

ప్రయాణికుల పట్ల మర్యాదగా ప్రవర్తించండి

ఆటోడ్రైవర్లకు అవగాహన సదస్సులో ట్రాఫిక్ ఏసీపీ వెంకటేశ్వర్లు

బస్‌స్టేషన్ (వన్‌టౌన్) : బస్‌స్టేషన్‌లోని ప్రీపెయిడ్ ఆటోబూత్ వద్ద ట్రాఫిక్ ఏసీపీ వెంకటేశ్వర్లు శుక్రవారం ఆటోడ్రైవర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ విజయవాడ రాష్ట్ర రాజధాని ప్రాంతం కావటం, నగరానికి ఇతర ప్రాంతాల నుంచి కొత్త ప్రయాణికులు వస్తున్నారని, వారందరికి మార్గదర్శకంగా వుండాలని డ్రైవర్లకు సూచించారు.



బస్‌స్టేషన్‌లో ఆటోడ్రైవర్లతో మాట్లాడుతున్న ట్రాఫిక్ ఏసీపీ వెంకటేశ్వర్లు

ప్రీపెయిడ్ ఆటో బూత్‌లో సంబంధిత అధికారులు నిర్ణయించిన రేట్లను ప్రయాణికుల వద్ద నుంచి వసూలు చేయాలన్నారు. ప్రయాణికుల పట్ల మర్యాదగా వ్యవహరిస్తూ జాగ్రత్తగా వుండాలని, ఏవరైనా ఆటోలో సామాన్లు మర్చిపోయినా ప్రయాణికులకు గానీ, పోలీసులకు గానీ అప్పగించాలని తెలిపారు.

ప్రయాణికుల పట్ల మంచిగా వ్యవహరించిన డ్రైవర్లకు ప్రశంసాపత్రాలను అందజేశామని తెలిపారు. సదస్సులో ట్రాఫిక్ సీఐ మురళీకృష్ణ, ఎస్సై, సిబ్బంది పాల్గొన్నారు.

1976 మే 25 ఏ వారం అవుతుంది?



Panditi Meenakshi Pavan
Senior Faculty


Competitive Exams Special

మెంటల్ ఎబిలిటి

1. 200 కిమీ పొడవైన రహదారిపై రెండు కార్లు చెరోవైపు నుంచి ప్రయాణిస్తున్నాయి. మొదటి కారు 40 కిమీ ప్రయాణించిన తరవాత కుడివైపునకు తిరిగి 20 కిమీ ప్రయాణించింది. మరల ఎడమవైపునకు తిరిగి 35 కిమీ ప్రయాణించింది. తదుపరి ఎడమవైపునకు తిరిగి మెయిన్ రోడ్డుకు చేరుకొంది. రెండో కారు చిన్న లోపంతో కేవలం 55 కిమీ మాత్రమే ప్రయాణించింది. అయితే ప్రస్తుతం ఆ రెండు కార్ల మధ్య దూరం ఎంత?
ఎ) 60 కిమీ బి) 80 కిమీ సి) 75 కిమీ డి) 70 కిమీ
2. 6842109357 సంఖ్యలో మొదటి అంకెను రెండో స్థానంలోకి, రెండో అంకెను మొదటి స్థానంలోకి, మూడో అంకెను నాలుగో స్థానంలోకి, నాలుగో అంకెను మూడో స్థానంలోకి ఇలా అన్ని అంకెలు మారగా ఏర్పడిన కొత్త సంఖ్యలో ఎడమ నుంచి అయిదో అంకెకు గల మూడో కుడి అంకె?
ఎ) 9 బి) 5 సి) 3 డి) 4
3. కింది సంఖ్యలను ముందుగా వ్యతిరేక దిశలో రాసి తరవాత ఆ సంఖ్యలను అవరోహణ క్రమంలో రాస్తే మధ్య సంఖ్య మధ్య అంకె?
853, 942, 687, 439, 924, 168, 316
ఎ) 8 బి) 2 సి) 1 డి) 4
4. 80 మంది విద్యార్థులు ఉన్న ఒక వరసలో కిరణ్ ఎడమ నుంచి 32వ స్థానంలోను, తరుణ్ కుడి నుంచి 28వ స్థానంలోను ఉన్నారు. అయితే ప్రస్తుతం వారిద్దరి మధ్య గల విద్యార్థుల సంఖ్య?
ఎ) 20 బి) 40 సి) 28 డి) 26
5. ఒక వరసలో అచ్యుత్ ఎడమ నుంచి పదో స్థానంలోను, కుడి నుంచి ఆరోస్థానంలోను ఉన్నాడు. ఆ వరసలో మొత్తం సభ్యుల సంఖ్య 34 ఉండాలంటే ఎంతమంది వ్యక్తులు అవసరం?
ఎ) 12 బి) 19 సి) 21 డి) 18
6. వివేక్‌కు అతని సోదరి పుట్టిన రోజు ఆగస్టు 20, 25 మధ్య అని గుర్తు. అతని తండ్రికి తమ కుమార్తె పుట్టిన రోజు సెప్టెంబరు 23, 28 మధ్య అని గుర్తు అయితే వివేక్ సోదరి పుట్టిన రోజు ఎప్పుడు?
ఎ) ఆగస్టు 24 బి) సెప్టెంబరు 24
సి) చెప్పలేం డి) ఏదీకాదు
7. పాట్నాకు ఒక రైలు ప్రతి 80 నిలకు ఉంది. విచారణాధికారి తనను కలసిన ప్రయాణి కుడితో రైలు వెళ్లిపోయి 15నిలు అయింది. తరవాతి రైలు గం.10.15నిలకు అని చెప్పాడు. అయితే ఈ సమాచారాన్ని విచారణాధికారి ప్రయాణికుడితో ఏ సమయంలో చెప్పాడు?
ఎ) గం. 9.10 ని. బి) గం. 10.20 ని.
సి) గం. 9.30 ని. డి) ఏదీకాదు
8. కింది సిరీస్‌లో ముందు సరిసంఖ్య, తరవాత బేసి సంఖ్య గల సరి సంఖ్యలు ఎన్ని ఉన్నాయి?
8 4 3 9 8 6 5 9 2 3 6 8 4 2 7 9 2 8 3 9
ఎ) రెండు బి) మూడు సి) నాలుగు డి) ఏమీ లేవు
9. ప్రశ్నార్థకం గుర్తు గల స్థానంలో వచ్చే సంఖ్యను తెలపండి

8	5	961
7	8	522
9	3	?

ఎ) 843 బి) 441 సి) 924 డి) 462
10. ప్రశ్నార్థకం గుర్తు గల స్థానంలో వచ్చే సంఖ్యను తెలపండి



ఎ) 65 బి) 92 సి) 48 డి) 64
11. ఒక అంకె 3 కన్నా పెద్దది 7 కన్నా చిన్నది. అదే అంకె 5 కన్నా పెద్దది, 9 కన్నా చిన్నది. అయితే ఆ అంకె?
ఎ) 8 బి) 4 సి) 6 డి) 9
12. 1976 మే 25 ఏ వారం అవుతుంది?
ఎ) గురువారం బి) మంగళవారం
సి) బుధవారం డి) సోమవారం
13. కింది సిరీస్‌లో ముందు సరిసంఖ్య, తరవాత బేసి సంఖ్య గల బేసి సంఖ్యలు ఎన్ని ఉన్నాయి?
8 4 3 9 2 5 6 8 5 2 7 3 4 6 8 7 9 2 1 4 8 9 3
ఎ) నాలుగు బి) మూడు సి) రెండు డి) ఏమీలేవు
14. ఇంటర్వ్యూ నిర్వహించడానికి మేనేజింగ్ డైరెక్టర్ గం. 11.00 కంటే 15 ని.లు ముందుగా వచ్చారు. ఈయన చైర్మన్ కంటే 25ని.లు ముందు వచ్చారు. చైర్మన్ ఇంటర్వ్యూ సమయం కంటే 20 నిలు ముందు వచ్చారు. అయితే ఇంటర్వ్యూని ఎప్పుడు నిర్వహించాలనుకొన్నారు?
ఎ) గం. 11.00 ని. బి) గం. 11.30 ని.
సి) గం. 11.15 ని. డి) ఏదీకాదు
15. కింది పదాలను నిఘంటువు ప్రకారం అమర్చిన తరవాత మధ్యలో వచ్చే పదాన్ని తెలపండి?
1. Mobile 2. Master 3. Manner
4. Market 5. Minister
ఎ) Master బి) Minister
సి) Market డి) Mobile
16. అపసవ్యదిశ వర్ణమాల ప్రకారం కుడి నుంచి 12 వ అక్షరానికి గల అయిదో ఎడమ అక్షరం?
ఎ) P బి) R సి) Q డి) J
17. వర్ణమాలలోని మొదటి సగం అక్షరాలను సవ్య దిశలో రాసి రెండో సగం అక్షరాలను అపసవ్య దిశలో రాశారు. దీని ప్రకారం ఎడమ నుంచి పదో అక్షరానికి గల అయిదో కుడి అక్షరం?
ఎ) Z బి) Y సి) X డి) W
18. సవ్యదిశ వర్ణమాలలో కుడి ఆరో అక్షరం నుంచి పది అక్షరాలను అపసవ్యదిశలో రాసి మిగిలిన అక్షరాలను యథాతథంగా రాశారు. దీని ప్రకారం ఎడమ నుంచి పదో అక్షరానికి గల నాలుగో కుడి అక్షరం?
ఎ) U బి) R సి) T డి) S
19. 1956 ఆగస్టు 2న ఏవారమవుతుంది?
ఎ) శుక్రవారం బి) శనివారం
సి) గురువారం డి) బుధవారం
20. ఈ రోజు ఆగస్టు 19 గురువారం. ఇది లీపు సంవత్సరమయితే మూడేళ్ల క్రితం ఇదే తేదీకి ఏ వారం వస్తుంది?
ఎ) ఆదివారం బి) శనివారం
సి) సోమవారం డి) బుధవారం
21. 2001 జనవరి 1 శుక్రవారం అయితే తదుపరి వచ్చే ఏ సంవత్సరంలో జనవరి 1 శుక్రవారమవుతుంది?
ఎ) 2001 బి) 2007 సి) 2008 డి) ఏదీకాదు
22. ఈ రోజు నవంబరు 14 గురువారం. ఇది లీపు సంవత్సరం. అయితే అయిదేళ్ల తరవాత ఇదే తేదీకి ఏ వారమొస్తుంది?
ఎ) బుధవారం బి) మంగళవారం
సి) గురువారం డి) ఏదీకాదు
23. గడియారంలో సమయం గం.1.30ని. అయితే నిముషాల ముల్లు, గంటల ముల్లు మధ్య కోణం?
ఎ) 180° బి) 120° సి) 135° డి) 140°
24. విక్రం 50 మీ ఉత్తరానికి నడచిన తరవాత కుడివైపునకు తిరిగి 40 మీ నడిచాడు. మరల కుడివైపునకు తిరిగి 35 మీ నడచిన తరవాత కుడివైపునకు తిరిగి 25 మీ నడిచాడు. చివరగా ఎడమవైపునకు తిరిగి 15 మీ నడిచాడు. అయితే ప్రస్తుతం విక్రం బయలుదేరిన స్థానం నుంచి ఎంత దూరంలో ఏ దిశలో ఉన్నాడు?
ఎ) 15 మీ తూర్పు బి) 15 మీ పడమర
సి) 15 మీ ఉత్తరం డి) 15మీ దక్షిణం
25. గడియారంలో సమయం గం.12.00 అయింది. గంటల ముల్లు తూర్పును చూపిస్తోందనుకొంటే గం3.30నిల సమయంలో నిముషాల ముల్లు ఏ దిక్కును సూచిస్తోంది?
ఎ) తూర్పు బి) ఉత్తరం సి) దక్షిణం డి) పడమర

26 - 30

A, B లు భార్యాభర్తలు. X, Y లు సోదరులు. A కుమార్తె K. Y తల్లి B. M తండ్రి Y. Z కుమార్తె M. F భార్య K. T కుమారుడు A. K కుమారుడు N. పై సమాచారం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి?

26. T కి B ఏమవుతారు?
ఎ) కోడలు బి) అత్తగారు
సి) మామగారు డి) ఏదీకాదు
27. M కి K ఏమవుతారు?
ఎ) మేనల్లుడు బి) మేనత్త
సి) మేనమామ డి) మేనకోడలు
28. Z కి A ఏమవుతారు?
ఎ) అత్తగారు బి) కోడలు
సి) అల్లుడు డి) మామగారు
29. X కి N ఏమవుతారు?
ఎ) మేనకోడలు బి) మేనమామ
సి) మేనల్లుడు డి) మేనత్త
30. B కి F ఏమవుతారు?
ఎ) అల్లుడు బి) కోడలు
సి) మేనల్లుడు డి) మేనకోడలు

31 - 35

1. ఒక కళాశాలలో A, B, C, D, E, F, G, H, I, J అనే పది పరీక్షలను వారం రోజుల్లో నిర్వహించదలిచారు. ఆదివారం సెలవు. ప్రతి రోజు ఒకటి/ రెండు పరీక్షలు జరుగుతాయి.
2. B పరీక్షతోపాటు మరో పరీక్ష ఉంటుంది. కాని గురువారం కాదు.
3. A తో పరీక్షలన్నీ మంగళవారం మొదలౌతాయి
4. చివరి రోజు, శుక్రవారంనాడు ఒక పరీక్ష మాత్రమే ఉంటుంది. శుక్రవారం నాడు J పరీక్ష నిర్వహిస్తారు.
5. H పరీక్ష, D తరవాత ఉంటుంది. D పరీక్ష, F తరవాత ఉంటుంది.
6. చివరి రోజున E పరీక్ష ఉంటుంది. J పరీక్ష తరవాతి రోజు G, సెలవు రోజుకి ముందు రోజు I పరీక్ష ఉంటాయి. ఈ సమాచారం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి

31. సెలవు రోజుకి ముందు నిర్వహించే పరీక్షలు?
ఎ) D, B బి) G, I సి) H, C డి) ఏదీకాదు
32. H పరీక్ష రోజున ఉన్న మరో పరీక్ష?
ఎ) B బి) F సి) C డి) ఏదీకాదు
33. బుధవారం రోజున ఉన్న పరీక్ష?
ఎ) C, H బి) B, D సి) G, I డి) ఏదీకాదు
34. C పరీక్ష తరవాతి రోజు ఉండే పరీక్ష?
ఎ) E బి) F సి) J డి) ఏదీకాదు
35. మొదటి రోజు జరిగే పరీక్షలు?
ఎ) A, F బి) C, H సి) G, I డి) D, B
36. వినయ్ పడమరకు 80 మీ నడచిన తరవాత ఎడమవైపునకు తిరిగి 30 మీ నడిచాడు. మరల ఎడమకు తిరిగి 20 మీ నడిచాడు. చివరగా ఉత్తరానికి 110 మీ నడిచాడు. అయితే ఇప్పుడు వినయ్ బయలు దేరిన స్థానం నుంచి ఎంత దూరంలో ఏ దిశలో ఉన్నాడు?
ఎ) 100 మీ నైరుతి బి) 100 మీ వాయవ్యం
సి) 100 మీ ఈశాన్యం డి) 100 మీ ఆగ్నేయం

37 - 38

కింది పదాలకు అర్థవంతమైన రీతిలో సరైన క్రమాన్ని meaningful sequence of order తెలపండి

37. 1. Walls 2. Windows 3. Foundation
4. Roof 5. Room 6. Floor
ఎ) 3, 2, 5, 4, 1, 6 బి) 3, 1, 2, 4, 6, 5
సి) 3, 1, 2, 6, 4, 5 డి) 3, 1, 2, 4, 5, 6
38. 1. Rain 2. Rainbow 3. Child
4. Sun 5. Happy
ఎ) 1, 4, 2, 3, 5 బి) 1, 2, 3, 4, 5
సి) 1, 2, 4, 5, 3 డి) 1, 3, 4, 2, 3

సమాధానాలు

1) డి	7) ఎ	13) ఎ	19) సి	26) ఎ	33) బి
2) ఎ	8) సి	14) బి	20) ఎ	27) బి	34) సి
3) సి	9) బి	15) ఎ	21) బి	28) డి	35) ఎ
4) ఎ	10) ఎ	16) సి	22) ఎ	29) సి	36) బి
5) బి	11) సి	17) బి	23) సి	30) ఎ	37) బి
6) సి	12) బి	18) డి	24) ఎ	31) బి	38) ఎ
			25) డి	32) సి	

ఉద్యోగాలు

టిఎస్‌సిఎబి

తెలంగాణ స్టేట్ కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ లిమిటెడ్ (టిఎస్‌సిఎబి)- ఆర్‌బిఐ/ నాబార్డ్ సహకారంతో కింది అయిదు డిసిసిబి బ్యాంకుల్లో చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదల చేసింది.
డిసిసిబి బ్యాంకులు: హైదరాబాద్, మహబూబ్‌నగర్, కరీంనగర్, ఖమ్మం, వరంగల్.
వయసు: 55 ఏళ్లు మించరాదు
అర్హత: పీజీ/ సీఏ/ డిగ్రీ + సిఏఐఐబి/ డిబిఎఫ్/ డిప్లొమా(కో ఆపరేటివ్ బిజినెస్ మేనేజ్‌మెంట్)/ పీజీడిసిఆర్ఎస్ పూర్తిచేసి ఉండాలి. బ్యాంకింగ్ రంగంలో కనీసం ఎనిమిదేళ్లు మిడిల్/ సీనియర్ మేనేజ్‌మెంట్ కేడర్‌లో పనిచేసి ఉండాలి.
దరఖాస్తు ఫీజు: రూ.500
ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్ నుంచి దరఖాస్తుఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకొని నింపి కింది చిరునామాకు పంపుకోవాలి.
దరఖాస్తు డౌన్‌లోడింగ్‌కు ఆఖరు తేదీ: ఆగస్టు 31
దరఖాస్తు సబ్మిషన్‌కు ఆఖరు తేదీ: సెప్టెంబరు 7
చిరునామా: Managing Director, TSCAB, Head Office, Troop Bazar, Hyderabad- 500001
వెబ్‌సైట్: www.tscab.org

నోటిఫికేషన్

టైమ్-క్యాట్ మాక్ టెస్ట్

మేనేజ్‌మెంట్ ఎంట్రెన్స్ టెస్ట్‌లకు శిక్షణ ఇచ్చే ప్రముఖ సంస్థ '**టైమ్**' క్యాట్ ఔత్సాహికుల కోసం దేశ వ్యాప్తంగా ఆగస్టు 13న ఆల్ ఇండియా ఫ్రీ మాక్ టెస్ట్‌ను నిర్వహించనుంది. ఇన్విజిలేట్, నాన్ ఇన్విజిలేట్ పద్ధతుల్లో ఈ మాక్ టెస్ట్ ఉంటుంది. ఈ టెస్ట్‌లో చక్కని ప్రతిభ చూపిన వారికి 2017/18 క్యాట్ క్లాస్ రూమ్ ప్రోగ్రామ్, టెస్ట్ సిరీస్‌లపై ఫీజులో రాయితీ ఇస్తారు. అయితే ఈ అవకాశం ఇన్విజిలేట్ మోడ్‌ను ఎంపిక చేసుకున్న వారికి మాత్రమే వర్తిస్తుంది. రియల్ టైమ్ ఎగ్జామ్ ఎక్స్‌పిరీయెన్స్ కల్పించేలా ఈ మాక్ టెస్ట్‌ను రూపొందించినట్లు టైమ్ క్యాట్ కోర్స్ డైరెక్టర్ రామనాథ్ కనకదండి తెలిపారు.
రిజిస్ట్రేషన్ లింక్: http://www.time4education.com/local/articlecms/page.php?id=1030
వెబ్‌సైట్: www.time4education.com

మెదడులోని ఏ భాగాన్ని ఆల్కహాల్ ప్రభావితం చేస్తుంది?

మానవ శరీరం

1. మానవ శరీరంలోని అతిపెద్ద గ్రంథి ఏది?
ఎ) అవటు గ్రంథి బి) క్లోమ గ్రంథి
సి) కాలేయం డి) పీయూష గ్రంథి
2. మానవ దేహంలోని అతి పెద్ద అవయవం ఏది?
ఎ) కాలేయం బి) చర్మం
సి) అవటు గ్రంథి డి) గుండె
3. మానవ శరీరంలోని అంతర్గత అవయవాల్లో పెద్దది?
ఎ) కాలేయం బి) చర్మం
సి) గుండె డి) పీయూష గ్రంథి
4. మానవ దేహంలో యూరియా సంశ్లేషణ జరిగే ప్రదేశం?
ఎ) మూత్రపిండాలు బి) ప్లీహం
సి) క్లోమం డి) కాలేయం
5. మానవ శరీరంలో పొడవైన ఎముక ఏది?
ఎ) స్టెపిస్ బి) ఫిమర్ సి) టిబియ డి) టార్సస్
6. మానవ శరీరంలోని చిన్న ఎముక ఏది?
ఎ) స్టెపిస్ బి) ఫిమర్ సి) టిబియ డి) టార్సస్
7. వయోజన మానవునిలో ఉండే మొత్తం ఎముకలెన్ని?
ఎ) 180 బి) 306 సి) 156 డి) 206
8. మానవునిలో ఉండే పక్కటెముకల సంఖ్య?
ఎ) 33 బి) 26 సి) 12 జతలు డి) 14
9. వయోజన మానవుని వెన్నుముకలో ఎన్ని ఎముకలుంటాయి?
ఎ) 33 బి) 26 సి) 22 డి) 14
10. మానవుని కపాలంలో ఎన్ని ఎముకలుంటాయి?
ఎ) 22 బి) 14 సి) 8 డి) 18
11. మానవుని పుర్రెలో ఎన్ని ఎముకలుంటాయి?
ఎ) 14 బి) 8 సి) 22 డి) 26
12. మానవుని ముఖ భాగంలో ఉండే ఎముకలు ఎన్ని?
ఎ) 14 బి) 22 సి) 8 డి) 30
13. మానవ శరీరంలోని థర్మోస్టాట్ అని దేన్ని పిలుస్తారు?
ఎ) థైమస్ బి) కాలేయం
సి) హైపోథాలమస్ డి) ప్లీహం
14. మానవ శరీరంలో రక్తనిధి అని దేన్ని పిలుస్తారు?
ఎ) కాలేయం బి) ప్లీహం సి) గుండె డి) ఎముక
15. ఎర్రరక్త కణాల శ్మశానవాటిక అని దేన్ని అంటారు?
ఎ) ఎముక బి) గుండె సి) కాలేయం డి) ప్లీహం
16. మెదడులోని ఏ భాగాన్ని ఆల్కహాల్ ప్రభావితం చేస్తుంది?
ఎ) మస్తిష్కం బి) అనుమస్తిష్కం
సి) ద్వారగోర్థం డి) హైపోథాలమస్
17. జ్ఞాపకశక్తిని నియంత్రించే మెదడులోని భాగం?
ఎ) మస్తిష్కం బి) అనుమస్తిష్కం
సి) ద్వారగోర్థం డి) హైపోథాలమస్
18. కోపాన్ని నియంత్రించే మెదడులోని భాగం?
ఎ) ద్వారగోర్థం బి) హైపోథాలమస్
సి) అనుమస్తిష్కం డి) మస్తిష్కం
19. మెదడులోని ఏ భాగాన్ని అనుమస్తిష్కం అని అంటారు?
ఎ) ముందు భాగం బి) మధ్య భాగం
సి) వెనుక భాగం డి) హైపోథాలమస్
19. పోరాట, పలాయన హార్మోన్ అని దేన్ని పిలుస్తారు?
ఎ) థైరాక్సిన్ బి) ఎపినెఫ్రిన్
సి) పారాథైరాక్సిన్ డి) ఇన్సులిన్
21. మాస్టర్ గ్రంథి అని దేన్ని పిలుస్తారు?
ఎ) పీయూష గ్రంథి బి) అవటు గ్రంథి
సి) క్లోమ గ్రంథి డి) అధివృక్క గ్రంథి

పోటీ పరీక్షల ప్రత్యేకం - బయాలజీ

22. ఆడమ్స్ ఆపిల్ గ్రంథి అని దేన్ని పిలుస్తారు?
ఎ) అవటు గ్రంథి(థైరాయిడ్) బి) పీయూష గ్రంథి
సి) అధివృక్క గ్రంథి డి) క్లోమం
23. కింది వాటిలో మిశ్రమ గ్రంథి ఏది?
ఎ) క్లోమం బి) కాలేయం సి) థైమస్ డి) పైవన్నీ
24. మూత్రపిండాలపై ఉండే గ్రంథి?
ఎ) థైమస్ బి) క్లోమం
సి) అధివృక్క గ్రంథి డి) అవటు గ్రంథి
25. ఇన్సులిన్ హార్మోన్‌ను స్రవించే గ్రంథి?
ఎ) క్లోమం బి) కాలేయం
సి) ప్లీహం డి) పీయూష గ్రంథి
26. మరుగుజ్జుల్లో తక్కువగా ఉండే హార్మోన్ ఏది?
ఎ) ఇన్సులిన్ బి) థైరాక్సిన్
సి) పెరుగుదల హార్మోన్ డి) పైవన్నీ
27. 'క్రెటినిజం' వ్యాధి ఉన్న పిల్లల్లో ఏ హార్మోన్ తక్కువగా ఉంటుంది?
ఎ) థైరాక్సిన్ బి) ఇన్సులిన్
సి) వాసోప్రెసిన్ డి) ఎపినెఫ్రిన్
28. ప్రసవ సమయంలో ఉత్పత్తి అయ్యే హార్మోన్ ఏది?
ఎ) ఆక్సిటోసిన్ బి) ప్రొజెస్టిరాన్
సి) ప్రోలాక్టిన్ డి) ఈస్ట్రోజన్
29. రక్తంలో ఉండే పొటాషియం స్థాయిని నియంత్రించే గ్రంథి?
ఎ) అవటు గ్రంథి బి) పార్శ్వ అవటు గ్రంథి
సి) పీయూష గ్రంథి డి) క్లోమ గ్రంథి
30. ఉరఃకుహరంలో ఉండే గ్రంథి?
ఎ) థైమస్ బి) పీయూష గ్రంథి
సి) అవటు గ్రంథి డి) ఏదీకాదు
31. పేస్ మేకర్ ఏ అవయవానికి సంబంధించింది?



ఆర్. సురేష్
సీనియర్ ఫ్యాకల్టీ

ఎ) గుండె బి) మూత్రపిండం
సి) కాలేయం డి) మెదడు
32. లింఫోసైట్ కణాలను ఉత్పత్తి చేసే గ్రంథి?
ఎ) క్లోమం బి) కాలేయం
సి) థైమస్ డి) జఠర గ్రంథి
33. లాలాజల గ్రంథులు స్రవించే ఎంజైమ్ ఏది?
ఎ) ట్రిప్సిన్ బి) పెప్సిన్ సి) లైపేజ్ డి) టైలిన్
34. జఠర గ్రంథులు స్రవించే ఎంజైమ్ ఏది?
ఎ) ట్రిప్సిన్ బి) పెప్సిన్ సి) లైపేజ్ డి) అమైలేజ్
35. ఎంజైములు, హార్మోన్‌లను ఉత్పత్తి చేసే గ్రంథి?
ఎ) పీయూష గ్రంథి బి) కాలేయం
సి) క్లోమం డి) జఠర గ్రంథి
36. క్లోమ గ్రంథి స్రవించే ఎంజైమ్ ఏది?
ఎ) ట్రిప్సిన్ బి) లైపేజ్ సి) అమైలేజ్ డి) పైవన్నీ
37. డయాబెటిస్ ఇన్ సిపిడస్ వ్యాధి ఉన్నవారిలో ఏ హార్మోన్ తక్కువగా ఉంటుంది?
ఎ) ఇన్సులిన్ బి) థైరాక్సిన్
సి) వాసోప్రెసిన్ డి) గ్లూకగాన్
38. టిటనీ వ్యాధి ఉన్నవారిలో ఏ హార్మోన్ లోపిస్తుంది?
ఎ) పారాథైరాక్సిన్ బి) థైరాక్సిన్
సి) ప్రోలాక్టిన్ డి) ఇన్సులిన్
39. మెదడులోని ఏ భాగాన్ని చిన్న మెదడు అని అంటారు?



ఎ) మస్తిష్కం
బి) అనుమస్తిష్కం
సి) హైపోథాలమస్
డి) ద్వారగోర్థం
40. వ్యాధికారక బ్యాక్టీరియాను చంపే రక్తకణాలు?
ఎ) రక్త ఫలకికలు బి) ఎర్రరక్త కణాలు
సి) తెల్లరక్త కణాలు డి) పైవన్నీ
41. వయోజన మానవుని శ్వాసక్రియ రేటు?
ఎ) 32 బి) 18 సి) 72 డి) 10
42. మెదడు : మెనింజెస్ :: ఊపిరితిత్తులు : ....
ఎ) వాయుగోణులు బి) క్లయ
సి) ప్లూరా డి) వృక్కాలు
43. హిమోసైటోమీటర్‌ను దేని కోసం ఉపయోగిస్తారు?
ఎ) రక్త పీడనం కొలిచేందుకు
బి) రక్తకణాలను లెక్కించేందుకు
సి) రక్తాన్ని శుద్ధి చేయడం కోసం
డి) గుండె పనితీరు తెలుసుకోవడం కోసం
44. ఎర్రరక్త కణం సగటు జీవితకాలం ఎన్ని రోజులు?
ఎ) 180 బి) 90 సి) 120 డి) 13
45. మానవునిలో ఉండే జ్ఞానదంతాలు ఎన్ని?
ఎ) 4 బి) 2 సి) 8 డి) 6
46. కింది ఏ జంతువులో రథనికలు క్షీణించి ఉంటాయి?
ఎ) పులి బి) గేదె సి) కుక్క డి) ఏదీకాదు
47. మానవ శరీరంలోని అతిచిన్న కణం?
ఎ) అండం బి) నాడీకణం
సి) ఎర్రరక్తకణం డి) శుక్రకణం
48. ఏ అవయవం పనిచేయనప్పుడు డయాలసిస్ చేస్తారు?
ఎ) గుండె బి) ఊపిరితిత్తులు
సి) మూత్రపిండాలు డి) కాలేయం
49. పైత్య రసాన్ని స్రవించే గ్రంథి ఏది?
ఎ) కాలేయం బి) క్లోమం
సి) థైమస్ డి) ప్లీహం



50. కింది వాటిలో జ్ఞానేంద్రియం కానిది?
ఎ) చర్మం బి) కన్ను సి) నాలుక డి) ఉండుకం
51. ఫారన్ హీట్ డిగ్రీల్లో మానవుని సాధారణ ఉష్ణోగ్రత ఎంత?
ఎ) 37 బి) 72 సి) 98.4 డి) 104
52. ఎలర్జీ ఉన్న వ్యక్తి రక్తంలో ఏ కణాలు పెరుగుతాయి?
ఎ) రక్తఫలకికలు బి) ఎర్రరక్త కణాలు
సి) ఇసినోఫిల్స్ డి) లింఫోసైట్లు
53. ఆరోగ్యవంతుడైన మానవుని నాడీ పీడనం ఎంత?
ఎ) 72 బి) 120 సి) 40 డి) 18
54. బ్లడ్ బ్యాంకుల్లో రక్తాన్ని నిల్వ చేసేందుకు రక్తంలో కలిపే పదార్థం?
ఎ) సోడియం క్లోరైడ్ బి) సోడియం సిట్రేట్
సి) అమ్మోనియం క్లోరైడ్ డి) పైవన్నీ
55. మానవ గర్భావధి కాలం?
ఎ) 360 రోజులు బి) 270 రోజులు
సి) 180 రోజులు డి) 240 రోజులు

సమాధానాలు

1) సి	9) బి	17) ఎ	27) ఎ	37) సి	47) డి
2) బి	10) సి	18) ఎ	28) ఎ	38) ఎ	48) సి
3) ఎ	11) సి	19) సి	29) బి	39) బి	49) ఎ
4) డి	12) ఎ	20) బి	30) ఎ	40) సి	50)డి
5) బి	13) సి	21) ఎ	31) ఎ	41) బి	51) సి
6) ఎ	14) బి	22) ఎ	32) సి	42) సి	52) సి
7) డి	15) డి	23) ఎ	33) డి	43) బి	53) సి
8) సి	16) డి	24) సి	34) బి	44) సి	54) బి
		25) ఎ	35) సి	45) ఎ	55) బి
		26) సి	36) డి	46) బి	

JOBS ఉద్యోగాలు

పిజెటిఎస్ఎయు

హైదరాబాద్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ స్టేట్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్(ఎస్సీ& ఎస్టీ బ్యాక్‌లాగ్) పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 18
విభాగాలవారీ ఖాళీలు: అగ్రికల్చర్ 10, అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ & టెక్నాలజీ 5, హోం సైన్స్ 3
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 12
దరఖాస్తు హార్డ్ కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 21
వెబ్‌సైట్: www.pjtsau.ac.in

ఐటిబిపి

ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్(ఐటిబిపి)- సబ్ ఇన్‌స్పెక్టర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 21 (మహిళలకు 3, పురుషులకు 18)
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 22
వెబ్‌సైట్: www.recruitment.itbpolice.nic.in
www.itbpolice.nic.in

విఎస్ఎస్‌సి

ఇస్రో ఆధ్వర్యంలోని విక్రం సారాభాయ్ స్పేస్ సెంటర్ (విఎస్ఎస్‌సి)- **టెక్నీషియన్ అప్రెంటిస్‌ల** భర్తీకి ప్రకటన విడుదల చేసింది.
మొత్తం ఖాళీలు: 158
విభాగాలవారీ ఖాళీలు: ఆటోమొబైల్ 8, కెమికల్ 25, సివిల్ 8, కంప్యూటర్ సైన్స్ 15, ఎలక్ట్రికల్ 10, ఎలక్ట్రానిక్స్ 40, ఇన్‌స్ట్రుమెంట్ టెక్నాలజీ 6, మెకానికల్ 46
ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
అర్హత: 60 శాతం మార్కులతో సంబంధిత విభాగంలో మూడేళ్ల డిప్లొమా పూర్తిచేసి ఉండాలి. అయితే 2015 ఏప్రిల్ తరవాత డిప్లొమా పూర్తిచేసినవారు మాత్రమే దరఖాస్తుకు అర్హులు. శాండ్‌విచ్ డిప్లొమాస్/ ప్రైవేట్ డిప్లొమాస్/ షార్ట్ టర్మ్ కోర్సులు/ సర్టిఫికెట్ కోర్సులను పరిగణనలోకి తీసుకోరు.
వయసు: ఇంటర్వ్యూ నాటికి 30 ఏళ్లు మించరాదు
స్టయిపెండ్: నెలకు రూ.3542
ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా **ఇంటర్వ్యూ:** ఆగస్టు 19
వేదిక: Govt.polytechnic College, kalamassery, Ernakulam District, Kerala
ఆసక్తిగల అభ్యర్థులు ముందుగా www.mhrdnats.gov.in/ www.sdcentre.org వెబ్‌సైట్‌లో రిజిస్టర్ చేసుకోవాలి.
వెబ్‌సైట్: http://www.vssc.gov.in/VSSC V4/images/

కొచ్చిన్ షిప్‌యార్డ్

కొచ్చిన్ షిప్‌యార్డ్ లిమిటెడ్- **గ్రాడ్యుయేట్, టెక్నీషియన్ అప్రెంటిస్‌ల** భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
గ్రాడ్యుయేట్ అప్రెంటిస్ ఖాళీలు: 72
విభాగాలవారీ ఖాళీలు: ఎలక్ట్రికల్ 12, మెకానికల్ 27, ఎలక్ట్రానిక్స్ 6, సివిల్ 12, కంప్యూటర్ సైన్స్/ కంప్యూటర్ అప్లికేషన్స్/ ఐటి 8, సేఫ్టీ 3, మెరైన్ 2, నేవల్ ఆర్కిటెక్చర్ & షిప్ బిల్డింగ్ 2
అర్హత: సంబంధిత విభాగంలో బిఇ/ బిటెక్ పూర్తిచేసి ఉండాలి.
ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
స్టయిపెండ్: నెలకు రూ.8,000
టెక్నీషియన్ అప్రెంటిస్ ఖాళీలు: 100
విభాగాలవారీ ఖాళీలు: ఎలక్ట్రికల్ 22, మెకానికల్ 28, ఎలక్ట్రానిక్స్ 8, ఇన్‌స్ట్రుమెంటేషన్ 7, సివిల్ 9, కంప్యూటర్ 6, కమర్షియల్ ప్రాక్టీస్ 20
అర్హత: సంబంధిత విభాగంలో డిప్లొమా పూర్తిచేసి ఉండాలి.
ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
స్టయిపెండ్: నెలకు రూ.7,000
ఎంపిక: అకడమిక్ మెరిట్ ఆధారంగా
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: www.cochinshipyard.com/ career/ Notification

మెడికల్ బీ కేటగిరి సీట్లు భర్తీ

ఎంబీబీఎస్ సీ, బీడీఎస్ బీసీ కేటగిరీలకు నేడు కౌన్సెలింగ్

(ఆంధ్రజ్యోతి. విజయవాడ)

ఎన్‌టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వ విద్యాలయంలో ఎంబీబీఎస్, బీడీఎస్‌లో ప్రవేశానికి శుక్రవారం నిర్వహించిన రెండో విడత కౌన్సెలింగ్‌లో కడప ఫాతిమా మైనారిటీ కాలేజీలో ఏడు ఎంబీబీఎస్ సీట్లు తప్ప మిగతా బీ కేటగిరి ఎంబీబీఎస్ సీట్లన్నీ భర్తీ అయ్యాయి. సి కేటగిరీ సీట్లు మిగిలి వున్నాయి. బీడీఎస్‌లో బీసీ కేటగిరిల్లో సీట్లు మిగిలాయి.. శనివారం సి కేటగిరీ ఎంబీబీఎస్ సీట్లు, బీడీఎస్ బీసీ కేటగిరి సీట్ల భర్తీకి కౌన్సెలింగ్ జరుగుతుంది. యూనివర్సిటీ రిజిస్ట్రార్ అప్పలనాయుడు, సహాయ రిజిస్ట్రార్ అనురాధ పర్యవేక్షించారు. మరో అధికారి సుబ్బారావు. ఇంకా ఇతర అధికారులు సహకరించారు కౌన్సెలింగ్ హాలులోకి మెరిట్ ఆర్డర్ ప్రకారం విద్యార్థులను పిలిచారు. అధికారుల పర్యవేక్షణతో కౌన్సెలింగ్ ప్రక్రియ వేగవంతంగా సాగింది.

మూడో విడత కౌన్సెలింగ్‌కు త్వరలో నోటిఫికేషన్

ఈ నెలాఖరులోగా కన్వీనర్ కోటాలో మిగిలిన సీట్లకు, బీ,సీ కేటగిరీల్లో మిగిలిన సీట్లకు మూడో విడత కౌన్సెలింగ్ నిర్వహించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. కన్వీనర్ కోటాలో సీట్లు పొందిన విద్యార్థులు ఏ కారణం చేతనైనా చేరకపోయినట్లయితే వాటిని ఖాళీగా ఉంచుతారు. అలాగే బీ,సీ కేటగిరి సీట్లలో రెండో విడత కౌన్సెలింగ్ అనంతరం మిగిలిన సీట్లను మూడో విడత కౌన్సెలింగ్‌లో భర్తీ చేస్తారు. అప్పటికీ మిగిలి ఉంటే సీట్ల వివరాలను ఎంసీఐకి అప్పగిస్తారు. ఎంసీఐ పరిస్థితిని బట్టి ఆ సీట్ల భర్తీకి ఆమోదం తెలిపే అవకాశం ఉంది.

150 ఎంబీబీఎస్ సీట్ల కేటాయింపు నకు మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఎంసీఐ) తాజాగా ఆమోదం తెలిపింది. ఈ సీట్లను మూడో విడత కౌన్సెలింగ్‌లో భర్తీ చేయనున్నట్లు అధికారులు తెలిపారు.


కౌన్సెలింగ్‌కు హాజరైన విద్యార్థులు , వారి తల్లిదండ్రులు

ఎంసీఐకి విద్యార్థుల సమాచారం

ఎంసీఐ ఇటీవల వైద్య విద్యా రంగంలో ప్రామాణికాలను పాటించేందుకు నీట్‌లో ర్యాంక్ పొందిన విద్యార్థులకు మెరిట్ ఆర్డర్ మేరకు సీట్లు కేటాయించాలని హెల్త్ యూనివర్సిటీలకు, కాలేజీలకు కచ్చితమైన ఆదేశాలు జారీ చేసింది. ఎవరైనా వక్రమార్గంలో కాలేజీలో సీట్లు పొందినట్లయితే వారిపై చర్యలు తీసుకుంటామని కూడా స్పష్టం చేసింది.

సీట్ల భర్తీకి కౌన్సెలింగ్ పూర్తయిన తరువాత ఏయే కళాశాలల్లో ఎంతమంది చేరారు. వారి ర్యాంకుల వివరాలు తమకు పంపాలని కూడా సూచించింది. ఈమేరకు ఈనెలాఖరు తరువాత అన్ని సీట్లకు సంబంధించిన వివరాలను హెల్త్ యూని వర్సిటీ అధికారులు ఎంసీఐకి పంపించనున్నారు.

స్వర్ణకారుల సమస్యల పరిష్కారానికి కృషి

మంత్రి కొల్లు రవీంద్ర

వన్‌టౌన్ : స్వర్ణకారుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఏపీ రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. శుక్రవారం పాతబస్తీ రామ్‌గోపాల్‌వీధిలోని టుబాకో హల్‌లో నవ్యాంధ్ర కామాక్షి స్వర్ణకార సంఘం ప్రమాణ స్వీకారం జరిగింది. కొల్లు రవీంద్ర మాట్లాడుతూ స్వర్ణకారుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోందన్నారు. స్వర్ణకారులు ఎదుర్కొంటున్న సమస్యలు తెలియపరిస్తే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. డీసీపీ క్రాంతిరానా మాట్లాడుతూ స్వర్ణకార వ్యాపారస్తులందరూ దుకాణాల్లో తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. గవర్నరుపేటలో ఇటీవల జరిగిన బంగారు నగల చోరీలో సీసీ కెమెరాలు లేనందున దొంగలను పట్టుకోవటంలో కొంత ఇబ్బందులు ఏర్పడ్డాయని ఆయన గుర్తు చేశారు. అనంతరం సంఘం నగర అధ్యక్షుడుగా జింకా దివ్యనారాయణ, ప్రధాన కార్యదర్శి కె.వెంకటేశ్వరరావు, కోశాధికారి ఎస్‌కె.కాజావలి, కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం మంత్రిని నూతన కమిటీ ఘనంగా సన్మానించింది. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కర్రి వేణుమాధవ్ అధ్యక్షత వహించారు. గుంటూరు జిల్లా స్వర్ణకార సంఘం అధ్యక్షుడు పి.మహేష్, జిల్లా అధ్యక్షుడు ఎస్.రాజేంద్రప్రసాద్, ప్రధాన కార్యదర్శి, డి.సూర్యప్రకాష్, వన్‌టౌన్ సీఐ డి.కాశీవిశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.


మంత్రి కొల్లు రవీంద్రను సన్మానిస్తున్న సంఘం నూతన కమిటీ

అగ్నిమాపక శాఖ అధికారుల నియామకం

● వీఎంసీకి ఒకరు

● ఈస్ట్రన్ రీజియన్‌కు మరొకరు

(ఆంధ్రజ్యోతి, విజయవాడ):

శ్రీకాకుళం నుంచి కృష్ణా జిల్లా వరకు అగ్నిమాపక శాఖ ఈస్ట్రన్ రీజియన్‌కు, నగర పాలక సంస్థకు అగ్నిమాపక శాఖ అధికారులను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. తూర్పు గోదావరి జిల్లాలోని కాకినాడలో పనిచేస్తున్న టి.ఉదయ్‌కుమార్‌ను వీఎంసీ ఫైర్ ప్రివెన్షన్‌వింగ్‌లో నియమించారు.

అలాగే తిరుపతి కార్పొరేషన్లో జిల్లా ఫైర్ ఆఫీసరుగా పనిచేసిన జి.శ్రీనివాసులను ఈస్ట్రన్ రీజియన్‌కు అధికారిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

యువతకు ఉపాధి కల్పనే లక్ష్యం

జాబ్ మేళాలో కలెక్టర్ లక్ష్మీకాంతం

ఆటోనగర్ : నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు జాబ్‌మేళాలు నిర్వహిస్తున్నామని కలెక్టర్ బి.లక్ష్మీకాంతం తెలిపారు. ఆటోనగర్‌లోని ఇండస్ట్రియల్ ఎస్టేట్ మాన్యుఫాక్చరర్స్ అసోసియేషన్ కౌన్సిల్ హాలులో జిల్లా పరిశ్రమల శాఖ జాబ్ మేళా ఏర్పాటు చేసింది. కలక్టర్ లక్ష్మీకాంతం మాట్లాడుతూ నైపుణ్యం వున్న యువతకే ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయన్నారు. ప్రతి ఒక్కరూ విద్య అనంతరం ఆయా రంగాలలో శిక్షణ పొంది నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలన్నారు.

ముఖ్యంగా పరిశ్రమల యజమానులతో నిరంతరం సమావేశాలు నిర్వహించి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా పరిశ్రమల శాఖ .జీఎం ఎ.సుధాకర్ మాట్లాడుతూ నైపుణ్యం గల యువతకు ఉపాధి కల్పించడమే తమ శాఖ లక్ష్యం అన్నారు. ఇబ్రహీంపట్నం, జగ్గయ్యపేట ప్రాంతాల్లోని పారామెడికల్ పరిశ్రమల యజమానులతో సంప్రదించి ఈ జాబ్‌మేళా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

పారిశ్రామిక రంగంలో ఉద్యోగావకాశాలు కల్పించేందుకు నైపుణ్య శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఏపీఐఐసీ జడ్ఎం శరత్‌బాబు, పరిశ్రమల శాఖ డిప్యూటి డైరెక్టర్లు వెంకటరావు, శ్రీనివాసరావు, అసిస్టెంట్ డైరక్టర్లు డి.సుధాకర్ , విజయకుమార్, లక్ష్మి ఆర్గానిక్స్, సాయిగ్రూఫ్ ఆఫ్ ఫార్మాస్యూటికల్స్, ఇన్‌కమ్ ల్యాబ్స్, నిఫ్టి ల్యాబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.


జాబ్‌మేళాకు హాజరైన యువతీ యువకులు


సర్టిఫికెట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ లక్ష్మీకాంతం

ఓటు హక్కుపై ప్రచారం చేయాలి

వీడియో కాన్ఫరెన్స్‌లో అధికారులతో భన్వర్‌లాల్


రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి భన్వర్‌లాల్‌తో జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ లక్ష్మీకాంతం, జేసీ గంధం చంద్రుడు తదితరులు

విజయవాడ : ఓటరు నమోదు ప్రకియలో ఓటు హక్కు వినియోగంపై విస్తృత ప్రచారం చేయాలని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి భన్వర్‌లాల్ జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ జరిగింది. ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రాంతాల్లో బ్యానర్లు, సినిమా థియేటర్లలో స్లైడ్స్ వంటి ప్రకటనలతో ప్రచారం చేసి నమోదు ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. కలెక్టర్ బి.లక్ష్మీకాంతం మాట్లాడుతూ యువత ఓటరుగా నమోదు చేసుకోవడానికి ఆయా కళాశాలల్లో అవగాహన సదస్సులు నిర్వహించనున్నట్లు వివరించారు. జాయింట్ కలెక్టర్లు గంధం చంద్రుడు, జేసీ-2 మార్కండేయులు పాల్గొన్నారు.

రేపటి నుంచి పవిత్రోత్సవాలు


ముస్తాబైన సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయం

ముదినేపల్లి : సింగరాయపాలెం -చేవూరుపాలెం సెంటర్‌లోని వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి దేవస్థానంలో ఈ నెల 13 నుంచి మూడు రోజుల పాటు పవిత్రోత్సవాలు ప్రారంభం కానున్నాయి. 15వ తేదీ స్వామివారి కల్యాణంతో ముగుస్తాయి. 13న ఆలయంలో సుప్రభాత సేవ, గోపూజ, నీరాజన, మంత్రపుష్పం తదితర కార్యక్రమాలతో పాటు సాయంత్రం అఖండ స్థాపన విఘ్నేశ్వర పూజ, హోమ కార్యక్రమాలు చతుర్వేద స్వస్తి, 14వ తేదీ ఉదయం వివిధ పూజలతో పాటు వాస్తు హోమం, మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, దేవతామూర్తులకు పట్టు వస్త్రాల సమర్పణ సాయంత్రం ప్రధాన హోమం, ఆలయ బలిహరణ, 15న గోపూజ, మహాపూర్ణాహుతి, మహాకుంభాభిషేకం, పవిత్ర జల సంప్రోక్షణ జరుగుతాయని దేవస్థానం ఏసీ ఎం.శారదాకుమారి, చైర్మన్ పరసా విశ్వేశ్వరరావు తెలిపారు. 15వ తేదీ స్వామివారి జన్మ నక్షత్రం సందర్భంగా మాస కల్యాణం జరుగుతుంది. 18న సామూహిక వరలక్ష్మి వ్రతాలు జరుగుతాయి.

మచిలీపట్నంలో రూ. 39 లక్షల నూనె నిల్వలు స్వాధీనం

(ఆంధ్రజ్యోతి- మచిలీపట్నం)

రికార్డుల్లో లెక్కలు తేడాలు ఉండటంతో రూ. 39 లక్షల నూనె నిల్వలను అధికారులు శుక్రవారం మచిలీపట్నంలో స్వాధీనం చేసుకున్నారు. కలెక్టర్ లక్ష్మీకాంతం ఆదేశాల మేరకు ఏజీపీవో (అసిస్టెంట్ గ్రేన్ పర్చేజింగ్ ఆఫీసర్) మచిలీపట్నం ఇన్‌చార్జి రెహమత్‌ఖాన్, పౌర సరఫరాల శాఖ ఏఎస్‌వో కోమలి పద్మ, ఎన్‌ఫోర్సుమెంట్ డిప్యూటీ తహసీల్దార్ వైకుంఠరావు ఈ నిల్వలను స్వాధీనం చేసుకున్నట్టు జిల్లా పౌరసరఫరాల శాఖాధికారి నాగేశ్వరరావు తెలిపారు. మచిలీపట్నం కోనేరు సెంటర్‌లోని బాపనయ్య సన్స్ ఆయిల్ షాపులో అక్రమ నూనె నిల్వలు ఉన్నట్టు అధికారులకు ఫిర్యాదులొచ్చాయి. వెంటనే వారు ఈ షాపును తనిఖీ చేశారు. షాపులో నూనె నిల్వలకు రికార్డుల్లోని లెక్కలకు వ్యత్యాసాలు గుర్తించిన అధికారులు 56,293 కేజీల నూనెను స్వాధీనం చేసుకోగా, దాని విలువ 39.24 లక్షలుగా గుర్తించారు. రెండు శాతం వరకు అదనపు నిల్వలను పరిగణనలోకి తీసుకోరు. కానీ ఈ దుకాణంలో ఆరు శాతానికి పైబడి అదనపు నిల్వలు ఉండటంతో మొత్తం సరుకును స్వాధీనం చేసుకున్నట్లు ఏపీజీవో తెలిపారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 3, 8

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. ప్రేమానుబంధాలు బలపడతాయి. చిట్‌ఫండ్‌లు, పొదుపు పథకాలు లాభిస్తాయి. చిన్నారుల వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది. సంకల్పం నెరవేరుతుంది.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): దూరంలో ఉన్న ప్రియతములు ఇల్లు చేరుతారు. వేడుకలు, బృందకార్యక్రమాలకు ఏర్పాట్లు చేస్తారు. రాజకీయ, సినీరంగాల వారు కీలక పదువులు అందుకుంటారు. కీలక పత్రాలు అందుకుంటారు.

మిథునరాశి: (మే21-జూన్21): బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారం లభిస్తుంది. సమావేశాలు, చర్చలు ఫలిస్తాయి. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): ఆర్థిక విషయాల్లో పెద్దల సహకారం లభిస్తుంది. వృత్తి, వ్యాపారాల్లో ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. ప్రముఖుల్ని కలుసుకుంటారు. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు. లక్ష్యం నెరవేరుతుంది.

సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): కొత్త వ్యూహాలు అమలు చేసి సత్ఫలితాలు సాధిస్తారు. న్యాయ, బోధన, రవాణా రంగాల వారికి అనుకూలం. నూతన ప్రాజెక్టులను విజయవంతంగా చేపడతారు. మనసు ఉల్లాసంగా ఉంటుంది.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సంస్మరణలు, ఆధ్యాత్మిక సమావేశాల్లో పాల్గొంటారు. పూర్వ మిత్రులకు సంబంధించిన చర్చలు ఫలిస్తాయి. దీర్ఘకాలిక పెట్టుబడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. యోగ, ధ్యానాలపై దృష్టి పెడతారు.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. సమావేశాలు ఉల్లాసం కలిగిస్తాయి. పందాలు, పోటీల్లో విజయం సాధిస్తారు. ప్రేమలు ఫలిస్తాయి.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఆస్పత్రులు, ఫార్మా, రెస్టారెంట్లు, రిక్రియేషన్ రంగాల వారు పైఅధికారుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. వ్యవసాయం, పరిశ్రమల రంగాల వారికి ప్రోత్సాహకరం. విందు వినోదాల్లో ఉల్లాసంగా పాల్గొంటారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. ప్రియతములకు సంబంధించిన కీలక సమాచారం అందుకుంటారు. బంధుమిత్రులతో సమావేశాలు, వేడుకల్లో పాల్గొంటారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): గృహావసరాల కోసం అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. ఆర్థిక విషయాల్లో కుటుంబ సభ్యుల సహకారం లభిస్తుంది. రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకర సమయం.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): బంధుమిత్రుల కలయిక ఆనందం కలిస్తుంది. జనసంబంధాలు విస్తరిస్తాయి. స్టేషనరీ, ప్రింటింగ్, కమ్యూనికేషన్ల రంగాల వారికి శుభప్రదం. ప్రియతములతో ఉల్లాసంగా గడుపుతారు.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): ప్రమోషన్లు, ఇంక్రిమెంట్లకు అనుకూలం. సహోద్యోగుల ఆర్థిక విషయాల్లో జోక్యం చేసుకోవాల్సి రావచ్చు. బ్యాంకులు, ఆర్థిక సంస్థలు, చిట్‌ఫండ్‌లలో పనిచేసే వారికి ప్రోత్సాహకరం

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

సినిమా గైడ్

అలంకార్	నేనేరాజు నేనేమంత్రి
అన్నపూర్ణ	నేనేరాజు నేనేమంత్రి
అప్సర	జయ జానకి నాయక
శ్రీదుర్గాకళామందిర్	శ్రీనివాస కల్యాణం
జయరామ్	జయ జానకి నాయక
కళ్యాణచక్రవర్తి	లంక
కపర్ధి	ఫిదా
నవరంగ్	లై
నీలిమ	నేనే రాజు నేనే మంత్రి
రాజ్	జయ జానకి నాయక/నేనేరాజు నేనేమంత్రి/లై/ఫిదా
రామ్‌గోపాల్	నేనేరాజు నేనేమంత్రి
రాజకుమారి	లై
రాఘవేంద్ర	లై
స్వర్ణప్యాలెస్	జయ జానకి నాయక
శకుంతల	లై
శైలజ	లై
శ్రీనివాసమహల్	నేనేరాజు నేనేమంత్రి
స్వాతి	లై
సౌమ్య	జయ జానకి నాయక
వెంకటేశ్వరప్యాలెస్	గౌతమ్‌నంద
వెంకటస్వర్ణప్యాలెస్	నేనేరాజు నేనేమంత్రి
యువరాజ్	జయ జానకి నాయక/ నేనేరాజు నేనే మంత్రి/లై/ఫిదా

పాయకాపురం

రవీంద్ర సినిమాస్	జయ జానకి నాయక/నేనేరాజు నేనేమంత్రి/లై
స్వర్ణలక్ష్మి	జయ జానకి నాయక
శ్రీవెంకటేశ్వరడీలక్స్	జయ జానకి నాయక

పటమట

దుర్గామహల్	నేనేరాజు నేనేమంత్రి
రామకృష్ణ	ఫిదా
వినాయక్	లై
విజయలక్ష్మి (కానూరు)	లై

పోరంకి

బాలాజీ సినీవిల్లా	లై
వెంకటకృష్ణ	నేనేరాజు నేనేమంత్రి
శ్రీనివాస	జయ జానకి నాయక

కంకిపాడు

శ్రీవిజయలక్ష్మి	లై
శ్రీచంద్ర	జయ జానకి నాయక
శ్రీరామచంద్ర	నేనేరాజు నేనేమంత్రి

గన్నవరం

శాంతి	లై
శ్రీవెంకటేశ్వర	నేనేరాజు నేనేమంత్రి

ఇబ్రహీంపట్నం

బాలాజీ	లై
శ్రీవెంకటేశ్వరడీలక్స్	నేనేరాజు నేనేమంత్రి
శివకృష్ణ(కొండపల్లి)	జయ జానకి నాయక

ఊర్వశి ఐనాక్స్: జయ జానకి నాయక, నేనేరాజు నేనేమంత్రి, లై, టాయ్‌లెట్

మీరజ్ సినిమాస్: జయ జానకి నాయక, నేనేరాజు నేనేమంత్రి, లై

వైస్క్రీన్స్: జయ జానకి నాయక, నేనేరాజు నేనేమంత్రి, లై

పీవీఆర్ సినిమాస్:జయ జానకి నాయక, నేనేరాజు నేనేమంత్రి, లై, టాయ్‌లెట్, ఫిదా

క్యాపిటల్ సినిమాస్:జయ జానకి నాయక, నేనేరాజు నేనేమంత్రి, లై, టాయ్‌లెట్, ఫిదా, ఎమోజిమూవీ

ఎల్ఈపీఎల్ఐనాక్స్:జయ జానకి నాయక, నేనేరాజు నేనేమంత్రి, లై, టాయ్‌లెట్, ఫిదా

బ్రాయిలర్ ధరలు

అమరావతి (రూపాయల్లో)

బ్రాయిలర్ బర్డ్	82, 89, 99
చికెన్ విత్ స్కిన్	158
చికెన్ స్కిన్‌లెస్	168

వెన్‌కాబ్ (రూపాయల్లో)

ఫారం ధర	78
రిటైల్ ధర	92
చికెన్ విత్ స్కిన్	129
చికెన్ స్కిన్‌లెస్	152

నెక్ కోడిగుడ్ల ధర

విజయవాడ జోన్ రైతు ధర
రూ. 3.46

బులియన్

బిస్కెట్ (100 గ్రా)	రూ.3,00,000
బిస్కెట్ బంగారం22 క్యారెట్లు(10గ్రా)	రూ.28,800
వెండి (కిలో)	రూ.40,300
వెండి (10 గ్రా)	రూ.403



శిక్షణకు ఎంపిక కోసం హాజరైన అభ్యర్థులు

ఎయిర్ ఫోర్సు ఉద్యోగాల శిక్షణకు ఎంపిక

మచిలీపట్నం-రూరల్: ప్రీ ఎయిర్ ఫోర్సు సెలక్షన్‌కు ఎంపికైన యువకులు సదవకాశాన్ని ఉపయోగించుకోవాలని స్టెప్, క్రిషి విజయవాడ ఫీల్డ్ అధికారి సుబ్బారావు అన్నారు. ఎయిర్‌ఫోర్సులో ఉద్యోగాల సాధనకు శిక్షణ ఇచ్చేందుకు శుక్రవారం పట్టణంలోని నేషనల్ కాలేజ్‌లో ఎంపిక కార్యక్రమం నిర్వహించారు. డివిజన్ స్థాయిలో 160 మంది దరఖాస్తు చేయగా 147 మందిని ఎంపిక చేసినట్టు సుబ్బారావు చెప్పారు. వీరికి ఇబ్రహీంపట్నం మండలం కేతనకొండ సి.బి.ఆర్ స్పోర్ట్స్ అకాడమీలో నెల రోజుల శిక్షణను స్టెప్, క్రిషి విజయవాడ ముఖ్య కార్యనిర్వహణాధికారి ఆర్.యుగంధర్ ఆధ్వర్యంలో ఇవ్వనున్నట్టు పేర్కొన్నారు. నేషనల్ కాలేజి పీఈటీ ప్రసాద్, బీఈడీ పీడీ రామకృష్ణ, పోలీసు, వైద్య అధికారులు పాల్గొన్నారు.

సిటీ డైరీ

ప్రారంభం

విషయం: స్వదేశీ జాగరణమంచ్ వెబ్‌సైట్ ప్రారంభం
సమయం:సాయంత్రం3 గంటలకు
వేదిక: ప్రెస్‌క్లబ్

వేడుక

విషయం: నవహారతుల ప్రథమ వార్షికోత్సవం వేడుక
సమయం:సాయంత్రం6 గంటలకు
వేదిక: పవిత్రసంగమం, ఇబ్రహీంపట్నం

సదస్సు

విషయం: మున్సిపల్ ఇంజనీర్స్ కార్మికుల రాష్ట్ర సదస్సు
సమయం:ఉదయం 11 గంటలకు
వేదిక: దాసరిభవన్

అన్నదానం

విషయం: రోగులకు అన్నదాన వితరణ కార్యక్రమం
సమయం:మధ్యాహ్నం12 గంటలకు
వేదిక: కొత్తప్రభుత్వాసుపత్రి

హోమం

విషయం: లక్ష్మీగణపతి హోమం
సమయం:ఉదయం 10 గంటలకు
వేదిక: టోయోటా షోరూమ్ పక్క వీధి, ప్రసాదంపాడు

అవగాహన

విషయం: మైగ్రెన్‌పై అవగాహన
సమయం:మధ్యాహ్నం 12 గంటలకు
వేదిక: వాసవ్యనర్సింగ్‌హోమ్

శిబిరం

విషయం: నేస్తం ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం
సమయం:ఉదయం 10 గంటలకు
వేదిక: రోటరీ రెడ్‌క్రాస్ బ్లడ్‌బ్యాంక్, గాంధీనగర్

ప్రమాణస్వీకారం

విషయం: లయన్స్‌క్లబ్ మైత్రీ ప్రమాణస్వీకారం
సమయం:ఉదయం 10 గంటలకు
వేదిక: వెన్యూ ఫంక్షన్ హాల్



వరలక్ష్మీ దేవి అవతారంలో దర్శనమిస్తున్న దుర్గమ్మ, వ్రతాల్లో పాల్గొన్న భక్తులు

ముగిసిన గురువుల శిక్షణా శిబిరం

వన్‌టౌన్: దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థాన మహామండపంలో జరుగుతున్న భజన గురువుల శిక్షణ కార్యక్రమాలు శుక్రవారంతో ముగిశాయి. కనకదుర్గమ్మ ప్రచార పరిషత్, హింధూ ధర్మ సంరక్షణ ట్రస్ట్, సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత నెల 27న ఈ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. శిక్షణ పొందిన వారికి ఆలయ ఏఈవో శ్రవణ అచ్యుతరామయ్య ప్రశంసాపత్రాలను అందజేశారు.

సామూహిక వ్రతాలు

శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించుకుని మల్లికార్జున మహామండపంలో సామూహిక వరలక్ష్మీ వ్రతాలను నిర్వహించారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని వ్రతాలను ఆచరించారు. ఈ కార్యక్రమంలో ఈవో సూర్యకుమారి పాల్గొన్నారు.



సామాజిక తనిఖీ ప్రజావేదికలో పాల్గొన్న రాజగోపాల్, ఇతర అధికారులు

ఉపాధి పనులు పారదర్శకంగా జరగాలి

డ్వామా పీడీ రాజగోపాల్

ఇబ్రహీంపట్నం: ఎంజీఎన్ఆర్ఈజీఎస్ పనులు పారదర్శకంగా జరిగే విధంగా చూడాలని డ్వామా పీడీ రాజగోపాల్ అన్నారు. 2016 మే1 నుంచి 2017 ఏప్రిల్ 1వ తేదీ వరకు జరిగిన మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ ప్రజా వేదిక కార్యక్రమం శుక్రవారం మండల పరిషత్ కార్యాలయం వద్ద జరిగింది. జడ్పీటీసీ సభ్యురాలు చెన్నుబోయన రాధ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరూ ఎక్కువ వేతనం వచ్చే విధంగా పనిచేసి వ్యక్తిగత అభివృద్ధితోపాటు గ్రామాభివృద్ధికి దోహదపడాలన్నారు. పనులు ప్రదేశంలో ఉపాధి హామీ కూలీలకు మౌలిక వసతుల కల్పన తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఉపాధి హామీ కూలీలు సంతృప్తి వ్యక్తం చేశారు. సామాజిక తనిఖీలో సుమారు 700 పనులకు రూ.కోటి70లక్షల పనులు పూర్తి చేసినట్లు గుర్తించారు. వాటిలో తప్పులు దొర్లిన కారణంగా రూ.11,938 ఫీల్డ్ అసిస్టెంట్ల నుంచి రికవరీ చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో డ్వామా అదనపు డైరెక్టర్ జ్యోతిబసు, విజిలెన్స్ అధికారి సుభాషిణి, క్వాలిటీ కంట్రోల్ డీఈ శ్రీనివాస్ పాల్గొన్నారు.



టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న రైల్వే అధికారులు వేణుగోపాలరావు తదితరులు, క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న అధికారులు

స్నేహపూర్వక వాతావరణంలో ఆడాలి

అడిషనల్ డివిజనల్ రైల్వే మేనేజర్ వేణుగోపాలరావు

లబ్బీపేట స్పోర్ట్స్: భారతదేశ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా నిర్వహిస్తున్న వాలీబాల్ చాంపియన్‌షిప్‌లో క్రీడాకారులందరూ స్ఫూర్తిదాయక, స్నేహపూర్వక వాతావరణంలో ఆడాలని అడిషనల్ డివిజనల్ రైల్వే మేనేజర్ కె.వేణుగోపాలరావు అన్నారు. విజయవాడ డివిజనల్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రైల్వే ఇన్‌స్టిట్యూట్‌లో 12వ డీఆర్ఎం కప్ వాలీబాల్ టోర్నమెంట్‌ను ఆయన శుక్రవారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ టోర్నమెంట్‌లో పాల్గొనే జట్లకు శుభాకాంక్షలు తెలిపారు. ఉద్యోగుల మధ్య స్నేహపూర్వక వాతావరణానికి ఇటువంటి పోటీలు దోహదం చేస్తాయన్నారు. ఈ టోర్నమెంట్‌లో మొత్తం 11 జట్లు పాల్గొన్నాయి. బెస్ట్ టీమ్‌గా ఎంపికైన జట్టు సెప్టెంబర్‌లో సికింద్రాబాద్‌లో జరగనున్న ఇంటర్ డివిజనల్ వాలీబాల్ చాంపియన్‌కు ఎంపిక చేస్తారు. నాకౌట్, గ్రూప్ మ్యాచ్‌లు జరగనున్నాయి. ఈ కార్యక్రమంలో సీనియర్ డివిజనల్ పర్సనల్ ఆఫీసర్ పి.నెహేమియా, రైల్వే ఇన్‌స్టిట్యూట్ సెక్రటరీ ఎస్‌కె.కరీంభాషా, అర్జునరావు తదితరులు పాల్గొన్నారు. శుక్రవారం జరిగిన మ్యాచ్‌లో ఎలక్ట్రికల్ (జిఎస్), కమర్షియల్, ఎలక్ట్రికల్ (టీఆర్ఎస్ఓ) ఇంజనీరింగ్, మెకానికల్ (పి అండ్ డబ్ల్యూ) జట్టు గెలుపొందాయి.



శ్రావణ మహాలక్ష్మి పోటీలలో విజేతగా నిలిచిన కరమ్ కౌర్‌కు కిరీటాన్ని ధరిస్తున్న నటి అనితా నాయుడు

శ్రావణ మహాలక్ష్మి విజేత కరమ్ కౌర్

పటమట: శ్రావణ మాసం సందర్భంగా ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ విజయవాడ మిడ్‌టౌన్, జెమ్స్ ఫెమీ వరల్డ్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రావణ మహాలక్ష్మి విజేతగా కరమ్ కౌర్ ప్రథమ స్థానంలో నిలిచారు. ఈ పోటీలకు ముఖ్య అతిథిగా పాల్గొన్న సినీ నటి అనిత నాయుడు ఆమెకు కిరీటాన్ని ధరించారు. ద్వితీయ విజేతగా పి. లలిత, తృతీయ విజేతగా సి. ప్రమీలా రాణిలు నిలిచారు. పోటీల్లో పాల్గొన్న వారికి బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఫెమీ వరల్డ్ ఎండీ డాక్టర్ శ్రీదేవి, ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ విజయవాడ మిడ్‌టౌన్ ప్రెసిడెంట్ కె.ఎల్. అనీష, కార్యదర్శి భువన్య పాల్గొన్నారు.



రైల్వే హెడ్ కానిస్టేబుల్ భార్యకు చెక్‌ను అందజేస్తున్న రైల్వే ఎస్పీ కెవి.మోహనరావు

చెక్ అందజేత

రైల్వేస్టేషన్ : రైల్వే హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తూ అనారోగ్యంతో మృతి చెందిన నరసింహారావు సతీమణికి రైల్వే ఎస్పీ కెవి.మోహనరావు రూ.నాలుగు లక్షల చెక్‌ను అందజేశారు. భద్రతా పథకంలో భాగంగా ఎస్పీ మోహన్‌రావు ఈ చెక్‌ను ఆమెకు అందించారు. సిబ్బంది ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా వుండాలని, ఒత్తిడికి దూరంగా వుండాలని, యోగా శిక్షణ కూడా త్వరలో ఇప్పించనున్నట్లు ఎస్పి తెలిపారు.

'నిడ్' విద్యార్థులు కలంకారీ హౌస్ సందర్శన

పెడన : విజయవాడలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిజైన్ కళాశాలకు చెందిన విద్యార్థులు తమ క్షేత్ర పర్యటనలో భాగంగా శుక్రవారం పట్టణంలోని శ్రీనివాస కోరమండల్ కలం కారీ హౌస్‌ను సందర్శించారు. ఈ హౌస్‌లో కలంకారీ వస్త్రాల తయారీ విధానాన్ని వారు పరిశీలించారు. హౌస్ అధినేత పిచ్చుక వరుణ్‌కుమార్ కలంకారీ వస్త్రాల తయారీలోని వివిధ దశల గురించి విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించారు. అనంతరం విద్యార్థులు కలంకారీ బ్లాక్‌లను తయారు చేయడంలో పేరొందిన కొండ్రు గంగాధర్‌కు చెందిన కలంకారీ బ్లాక్ మేకింగ్ యూనిట్‌ను సందర్శించారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ అర్నాబ్ సేనాపతి నేతృత్వంలో విద్యార్థులు ఈ క్షేత్ర పర్యటన జరిపారు.

● కల్యాణం....కమనీయం





మాజీ ఎమ్మెల్యే యలమంచిలి రవి, రాధాకృష్ణల కుమారుడు కౌషల్, సిటీ కేబుల్ ఎండీ పొట్లూరి సాయిబాబు, భారతిల కుమార్తె మేఘనల వివాహం శుక్రవారం నగరంలోని ఏ కన్వెన్షన్ హాల్‌లో వైభవంగా జరిగింది. ఈ వివాహ వేడుకలకు ఆంధ్రజ్యోతి-ఏబీఎన్ మేనేజింగ్ డైరెక్టర్ వేమూరి రాధాకృష్ణ హాజరై వధూవరులను ఆశీర్వదించారు. మంత్రులు దేవినేని ఉమామహేశ్వరరావు, ప్రత్తిపాటి పుల్లారావు, కె.నారాయణ, ఎంపీలు కేశినేని నాని, కొనకళ్ల నారాయణ, ఎమ్మెల్సీలు బుద్దా వెంకన్న, బాబు రాజేంద్రప్రసాద్, మేయర్ కోనేరు శ్రీధర్, ఎమ్మెల్యేలు, దుర్గగుడి చైర్మన్ గౌరంగబాబు, టీడీపీ యువనేత దేవినేని అవినాష్, సీనియర్ నేత కడియాల బుచ్చిబాబు, ఇంటెలిజెన్స్ ఐజీ ఎ.బి.వెంకటేశ్వరరావు తదితరులు హాజరయ్యారు.



ప్లేస్‌మెంట్స్ సాధించిన విద్యార్థులకు నియామక పత్రాలను అందజేస్తున్న రామకృష్ణారావు



బెల్లీ డాన్స్ చేస్తున్న విద్యార్థులు

అదరగొట్టేశారు..



ర్యాంప్ వాక్ చేస్తున్న విద్యార్థులు

- ● వెస్టిన్ కళాశాల ఫ్రెషర్స్ డే వేడుకలు
- ● సంప్రదాయ నృత్యాలు, విచిత్ర వేషధారణలో విద్యార్థులు

ఆంధ్రజ్యోతి, విజయవాడ సిటీలైఫ్ : ప్రతిభ ఒక్కొక్కరిలో ఒక్కోలా ఉంటుంది. అప్పుడే కళాశాలల్లో అడుగుపెట్టిన విద్యార్థుల్లో ప్రతిభను బాహ్య ప్రపంచానికి తెలియజేస్తున్నాయి ఫ్రెషర్స్ డే వేడుకలు. విజయవాడలోని వెస్టిన్ కళాశాల శుక్రవారం నిర్వహించిన ఫ్రెషర్స్ డే వేడుకల్లో విద్యార్థినీ విద్యార్థులు తమ టాలెంట్‌ను ప్రదర్శించారు. సంప్రదాయ, వెస్ట్రన్స్ డ్యాన్స్‌లతోపాటు విచిత్ర వేషధారణ, నాటిక ప్రదర్శనలు చేసి అతిథులతో శభాష్ అనిపించుకున్నారు. ర్యాంప్ వాక్‌ల్లోనూ మోడల్స్‌ను మించిపోయారు. ఈ వేడుకలకు కృష్ణా వర్సిటీ ఉపకులపతి ఎస్.రామకృష్ణారావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. వివిధ దేశాల్లో హోటళ్లలో ప్లేస్‌మెంట్స్ దక్కించుకున్న విద్యార్థినీ విద్యార్థులకు ఆయన నియామక ఉత్తర్వులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వెస్టిన్ డైరెక్టర్ కె.దుర్గాప్రసాద్, ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.





వేడుకలకు హాజరైన విద్యార్థులు



వెస్ట్రన్స్ డ్యాన్స్ చేస్తున్న విద్యార్థులు



అవార్డులు అందుకున్న విజేతలు

బ్యాడ్మింటన్ విజేతలకు అవార్డులు

● ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటర్ ఇన్‌స్టిట్యూషనల్ పోటీలు

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)

ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఏఏఐ) నిర్వహించిన బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్ - 2017 విజేతలను అఫియేటింగ్ ఎయిర్‌పోర్ట్ డైరెక్టర్ కె.రామాచారి అభినందించారు. నగరంలో నాలుగు రోజులుగా నిర్వహించిన ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి ఫన్‌టైమ్స్ క్లబ్ ఆవరణలో అవార్డులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ప్రతీ సంవత్సరం ఈ పోటీలను నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం విజేతలకు బహుమతుల ప్రదానం జరిగింది. బ్యాడ్మింటన్ పోటీల్లో విజేతలుగా నిలిచిన ఏఏఐ క్రీడాకారులు నిలవగా, రన్నరప్‌గా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా క్రీడాకారులు నిలిచారు. మూడో స్థానంలో లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా నిలిచింది. ఇండివిడ్యువల్ ఈవెంట్స్‌లో నిర్వహించిన మెన్స్ సింగిల్స్‌లో ఏఏఐకు చెందిన ఎమ్.కనిష్క్, ఉమెన్స్ సింగిల్స్‌లో ఏఏఐకు చెందిన ఆకర్షి కష్యప్, మెన్స్ డబుల్స్‌లో శివరామ్ శర్మ, సుంజిత్ (ఆర్బీఐ), ఉమెన్ డబుల్స్‌లో జె.మేఘన, పూర్విషా ఎస్.రాము విజేతలుగా నిలిచారు. మిక్స్‌డ్ డబుల్స్‌లో శివరామ్ శర్మ, పూర్విషా ఎస్ రామ్ (ఆర్బీఐ) గెలుపొందారు. ఈ కార్యక్రమంలో ఐఆర్ఎస్ వీసీ అండ్ ఎమ్‌డీ, ఏపీఎమ్‌డీసీ సి.హెచ్. వెంకయ్య చౌదరి తదితరులు పాల్గొన్నారు.



ప్రథమ బహుమతిని అందుకుంటున్న ఎంఎస్ఎస్ రమ్యశ్రీ

గెలుపు రుచి మధురం

పాలిటెక్నిక్ రాష్ట్ర టాపర్స్‌కు అవార్డు ప్రదానోత్సవ సభలో టెక్నికల్ ఎడ్యుకేషన్ జాయింట్ డైరెక్టర్ కె.సంధ్యారాణి

గుడ్లవల్లేరు : విజయం చాలా బాగుంటుందని, ఒక్కసారి రుచి చూస్తే వదిలి పెట్టలేరని రాష్ట్ర టెక్నికల్ ఎడ్యుకేషన్ జాయింట్ డైరెక్టర్ కె.సంధ్యారాణి అన్నారు. శుక్రవారం గుడ్లవల్లేరు ఎఎన్ఎం అండ్ వీవీఆర్ఎస్ఆర్ పాలిటెక్నిక్ కళాశాలలో రాష్ట్ర టాపర్స్‌కు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అందించే వీవీఆర్ఎస్ఆర్ స్మారక అవార్డుల ప్రదానోత్సవంలో సంధ్యారాణి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. మూడు సంవత్సరాలుగా అవార్డులు సాధించి హ్యాట్రిక్ సాధించి, 2017లో కూడా ఈ మూడు అవార్డులను గుడ్లవల్లేరు విద్యార్థులే సాధించడం అభినందనీయమన్నారు.

ఆకట్టుకున్న నృత్యాలు

తొలుత విద్యార్థులు ప్రదర్శించిన స్వాగత నృత్యం, దేశభక్తి నృత్యాలు ఆకట్టుకున్నాయి. అనంతరం స్టేట్ మొదటి ర్యాంక్‌ను సాధించిన ఎలక్ట్రికల్ విద్యార్థిని ఎంఎస్ఎన్ రమ్యశ్రీకి, ద్వితీయ ర్యాంకు సాధించిన ఎలక్ట్రానిక్స్ విద్యార్థిని పి.పద్మావతికి బంగారు పతకాలు, నగదు పురస్కారం, ప్రశంసాపత్రాలను అందజేశారు.

సీఎం సహాయనిధి చెక్కు అందజేత

వీరపనేనిగూడెం(గన్నవరం) : మండల పరిధిలోని వీరపనేనిగూడెం గ్రామానికి చెందిన బొమ్మారెడ్డి రోసిరెడ్డికి మంజూరైన రూ.1.08లక్షలు సీఎం సహాయనిధి చెక్కును శుక్రవారం టీడీపీ నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ పార్టీ నాయకులు, నీటి సంఘం అధ్యక్షుడు ఆరుమళ్ల కృష్ణారెడ్డి మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందజేస్తున్న ఘనత ఎమ్మెల్యే వంశీకే దక్కుతుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అందడమే వంశీ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పడమట సురేష్, ఏఎంసీ డైరెక్టర్ గొన్నూరు సీమయ్య, పార్టీ నాయకులు మెండెం రాంబాబు, కాగితాల సురేంద్ర, నరేష్, సొంగ నరేంద్ర పాల్గొన్నారు.


చెరువును పరిశీలిస్తున్న సీఆర్డీఏ అధికారులు, టీడీపీ నేతలు

ఊరచెరువు పరిశీలన

గన్నవరం : గన్నవరం నియోజకవర్గం అభివృద్ధిలో దూసుకుపోతుందని మండల టీడీపీ అధ్యక్షుడు పడమట సురేష్ అన్నారు. శుక్రవారం రూ.కోటితో అభివృద్ధి చేయనున్న ఊర చెరువును సీఆర్డీఏ అధికారులు పరిశీలించారు. ప్లానింగ్ ఎస్ఈ బిఎస్.శ్రీనివాసరావు, ఈఈ ఎంబి సుబ్బారావు, డీఈ శ్రీధర్‌బాబులు ఊరచెరువును పరిశీలించారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ చొరవతో మురుగునీటితో దుర్వాసన వెదజల్లే చెరువుకు మోక్షం కలిగిందన్నారు. చెరువును అద్భుతంగా తయారు చేసేందుకు ప్రణాళిక సిద్ధమైందన్నారు. వాకింగ్ ట్రాక్, ఆహ్లాదకరమైన వాతావరణం, గ్రీనరీ ఉంటుందని చెప్పారు. సాయంత్రం వేళల్లో సేదతీరేందుకు తగిన ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. చెరువు అభివృద్ధితో ఈ ప్రాంతంలో చక్కటి వాతావరణం నెలకొంటుందన్నారు. ఏఎంసీ డైరెక్టర్ గొన్నూరు సీమయ్య పాల్గొన్నారు.


కుంకుమ పూజలో మహిళలు

లక్ష్మీతిరుపతమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

గన్నవరం : స్థానిక లక్ష్మీ తిరుపతమ్మ ఆలయంలో శ్రావణ మాసం శుక్రవారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. సత్య సాయి సేవా సమితి ఆధ్వర్యంలో సామూహిక వరలక్ష్మీ వ్రతంను జరిపారు. పరిసర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో మహిళలు వచ్చి భక్తి శ్రద్ధలతో కుంకుమార్చనలు చేశారు. అమ్మవారిని దర్శించుకుని విశేష పూజలు చేశారు. మానుకు పూజలు జరిపి పాలపొంగళ్లు సమర్పించారు. ఆలయ నిర్వాహకులు జాస్తి శ్రీధర్, సేవా సమితి సభ్యులు తాడికొండ నాంచారయ్య, మండవ సుజాత పాల్గొన్నారు.


మాట్లాడుతున్న రైతు సంఘం నేత రావుల వెంకయ్య

రైతులను నట్టేట ముంచిన సీఎం

గన్నవరం : రుణమాఫీ చేస్తానని అధికారంలోకి వచ్చిన సీఎం చంద్రబాబు రైతులను నట్టేట ముంచారని రైతు సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు రావుల వెంకయ్య విమర్శించారు. మూడవ విడత రైతు రుణ ఉపశమన నిధులను తక్షణమే విడుదల చేసి ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేస్తూ స్థానిక రైతు సాధికార సంస్థ కార్యాలయం ఎదుట శుక్రవారం ధర్నా చేశారు. రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెవివి ప్రసాద్ మాట్లాడారు.

రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు వెలగపూడి అజాద్ అధ్యక్షతన జరిగిన సభలో ప్రధాన కార్యదర్శి మల్లేడు యలమందారావు, కౌలు రైతు సంఘం అధ్యక్షుడు ముక్కామల ఉమామహేశ్వరరావు, సీపీఐ నాయకులు నార్ల వెంకటేశ్వరరావు, కొండా వీరాస్వామి, సీతారావమ్మ లక్ష్మణరావు అరుణ్ కుమార్ పాల్గొన్నారు.

మొక్కలు నాటడం అందరి బాధ్యత

- ఎన్‌డీఆర్ఎఫ్ కమాండెంట్ జాహిద్ ఖాన్
- కొండపావులూరులో మొక్కలు నాటిన ఎన్‌డీఆర్ఎఫ్ సిబ్బంది
- భవన నిర్మాణాలకు లేఆవుట్ పూర్తి
- త్వరలో పనులు ప్రారంభం

కొండపావులూరు(గన్నవరం) : మొక్కలను నాటి సంరక్షించినప్పుడే కాలుష్యాన్ని అధిగమించవచ్చునని పదవ బెటాలియన్ ఎన్‌డీఆర్ఎఫ్ కమాండెంట్ జాహిద్‌ఖాన్ పేర్కొన్నారు. మండల పరిధిలోని కొండపావులూరు సర్వే నెంబర్ ఆరులో పదవ బెటాలియన్‌కు కేటాయించిన ప్రాంతంలో శుక్రవారం మొక్కలు నాటారు. భవనాలు నిర్మించేందుకు శంకుస్థాపన చేసిన స్థలాన్ని, మొత్తం తమకు కేటాయించిన భూమిని పరిశీలించారు. ఈ సందర్భంగా కమాండెంట్ మాట్లాడుతూ అంతరించిపోతున్న వృక్షజాతిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైన ఉందన్నారు. వాతావరణంలో కాలుష్యం పెరిగిపోతుందన్నారు. దాని నివారణకు మొక్కలు నాటడమే మార్గమని చెప్పారు. వేప, మ ర్రి, రావి, కంజ, సున్‌క్రైసలా చెట్లు లేఆవుట్ ప్రకారం 700 మొక్కలు నాటినట్లు తెలిపారు.

త్వరలో భవన నిర్మాణాలు ప్రారంభం..

సీపీడబ్ల్యూడీ లేఆవుట్ ప్లాన్‌ను సిద్ధం చేసిందని త్వరలోనే భవన నిర్మాణాలు ప్రారంభించనున్నట్లు జాహిద్‌ఖాన్ అన్నారు. . మొదటి ఫేజ్‌లో రూ.76కోట్లు మంజూరు అయ్యాయని చెప్పారు. అడ్మినిస్ట్రేటీవ్ బ్లాక్, ఫ్యామిలీ క్వార్టర్స్, ఆఫీసర్స్ మెస్ భవనాలు ముందుగా పూర్తి అవుతాయని చెప్పారు. ఎన్‌డీఆర్ఎఫ్‌కు ఈ ప్రాంతం బాగుంటుందని చెప్పారు. కార్యక్రమంలో సెకండ్ ఇన్ కమాండెంట్ లవకుమార్ డిప్యూటీ కమాం డెంట్స్ కులదీప్‌సింగ్, సంతోష్‌కుమార్, మధుసూధన్‌రెడ్డి, అసిస్టెంట్ కమాండెంట్స్ డిఎన్ సింగ్, సెంథిల్ కుమార్, సూరంపల్లి సర్పంచ్ దేవరపల్లి కోటేశ్వరరావు, లింగయాస్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీదేవి పాల్గొన్నారు.


మొక్క నాటుతున్న కమాండెంట్ జాహిద్ ఖాన్

ప్రజా సమస్యలపై దృష్టి సారించాలి

ఎమ్మెల్యే వల్లభనేని వంశీ

నున్న (విజయవాడ రూరల్) : టీడీపీ నాయకులు గ్రామాల్లో ప్రజా సమస్యలపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని గన్నవరం ఎమ్మెల్యే వల్లభనేని వంశీ మోహన్ అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అభిమతం నెరవేరాలంటే గ్రామాల్లో ప్రజా సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించాలని, అప్పుడే గ్రామాల్లో టీడీపీ జెండా రెపరెపలాడుతుందని తెలిపారు. విజయవాడ రూరల్ మండలం నున్న టీడీపీ గ్రామశాఖ అధ్యక్షుడు కలకోటి శ్రీనివాస్‌రెడ్డి జన్మదినోత్సవ వేడుకలలో ఎమ్మెల్యే వంశీ శుక్రవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన శ్రీనివాస్‌రెడ్డితో కేకు కట్ చేయించి తినిపించారు.

అనంతరం పార్టీ క్యాడర్‌ను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ నాయకులు గ్రామాల్లో తిరుగుతూ ప్రజా సమస్యలను అడిగి తెలుసుకోవాలన్నారు. గ్రామస్థాయిలో పరిష్కారం కాకపోతే తన దృష్టికి తీసుకురావాలన్నారు. నున్న, పాతపాడుల్లో పేదలకు ఇంటి పట్టాలను అందించటమే తన లక్ష్యంగా చెప్పారు. చెరువు స్థలాలను ఇళ్ల స్థలాలుగా ఇచ్చేందుకు నిబంధనలు అంగీకరించటంలేదని, అందువల్ల ప్రభుత్వ, రెవెన్యూ భూములనే పేదలకు పంపిణీ చేయాలని భావిస్తున్నట్లు చెప్పారు. నియోజకవర్గంలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేపట్టేందుకు తన వంతు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా కార్యదర్శి పోలారెడ్డి సాంబిరెడ్డి, వైఎస్ఎంపీపీ జీతం శ్రీనివాసరావు, పార్టీ నున్న ప్రధాన కార్యదర్శి కె. శ్రీనివాసరావు, కార్యనిర్వాహక కార్యదర్శి మాదు శివరామ్ ప్రసాద్, మండల ప్రచార కార్యదర్శి అంగజాల హనుమా, ఉప సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


శ్రీనివాస్‌రెడ్డికి కేకు తినిపిస్తున్న ఎమ్మెల్యే వల్లభనేని వంశీ

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

హనుమాన్‌జంక్షన్: గుడివాడ -హనుమాన్ జంక్షన్ ప్రధాన రహదారిపై పెరికీడు అంబేద్కర్ విగ్రహం ఎదుట జరిగిన రోడ్డు ప్రమాదంలో కానుమోలుకు చెందిన ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. చెన్నుబోయిన దుర్గహనుమంతు, నవీన్‌కుమార్‌లు ద్విచక్రవాహనంపై హనుమాన్ జంక్షన్ నుంచి కానుమోలు వెళుతుండగా ఎదురుగా వస్తున్న కారు ఢీ కొట్టడంతో వారికి తీవ్ర గాయాలయ్యాయి. వీరిని ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

వరకట్న వేధింపుల కేసు నమోదు

హనుమాన్‌జంక్షన్: బాపులపాడు మండలం కె.సీతారాంపురం గ్రామానికి చెందిన పి.సంధ్యా ప్రియదర్శినిని ఆమె భర్త అశోక్ వరకట్నం కోసం వేధిస్తున్నాడంటూ శుక్రవారం హనుమాన్‌జంక్షన్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. పదినెలల క్రితం వీరిద్దరికి వివాహం కాగా కొద్దిరోజులుగా అత్తదుర్గ, భర్త అశోక్ కట్నంకోసం వేధింపులకు పాల్పడుతున్నారని ప్రియదర్శిని ఫిర్యాదు చేసింది.

గొల్లనపల్లి రోడ్లు చూడతరమా..!

గొల్లనపల్లి(గన్నవరం) : మండల పరిధిలోని గొల్లనపల్లిలో అంతర్గత రహదారులు బురదకయ్యగా మారాయి. స్థానికులు నడవాలంటే అవస్థలు పడుతన్నారు. గ్రామంలోని దళితవాడ, బీసీ కాలనీలలో ఈ దుస్థితి నెలకొంది. కొద్దిపాటి వర్షాలకే రోడ్లపైకి నీరు చేరుతుంది. ఆ ప్రాంత వాసులు బయటకు రావాలంటే ఆ బురదనీటిలోనే రావాల్సి వస్తుందని ఆవేదన చెందుతున్నారు. పంచాయతీ వారు తాత్కాలిక చర్యలు కూడా తీసుకోవటం లేదని అంటున్నారు. విద్యార్థులు పాఠశాలలకు వెళ్లే సమయంలో వారి బాధలు వర్ణతీతంగా మారాయి. కొందరు పిల్లలు బురదలో పడిన సంఘటనలు ఉన్నాయి. ఇప్పటికైన అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని గొల్లనపల్లి వాసులు కోరుతున్నారు.


దళితవాడలో రోడ్డుపైన నీరు


బురదకయ్యగా మారిన రోడ్డు

మీ ఇంటికి మీ భూమితో భూ సమస్యలు పరిష్కారం

బిబిగూడెం(గన్నవరం) : మీ ఇంటికి మీ భూమి గ్రామ సభలు శుక్రవారం చిక్కవరం, బిబిగూడెంలో జరిగాయి. డిప్యూటీ తహసీల్దార్ శ్రీలత, మండల సర్వేయర్ విజయవర్మ, ఆర్ఐ సునీల్ కుమార్, వీఆర్వోలు ప్రవీణ్ కుమార్, సుబ్బారావు పాల్గొని రైతుల సందేహాలను నివృత్తి చేశారు. సమస్యల అర్జీలను స్వీకరించారు. రైతుల భూ సమస్యలు పరిష్కారానికి ఇది చక్కటి వేదికని చెప్పారు. బిబిగూడెం మాజీ సర్పంచ్ బోయపాటి బసవపూర్ణయ్య, మాజీ వైస్ ఎంపీపీ ఆంజనేయులు, నీటి సంఘం అధ్యక్షుడు వెంకటేశ్వరరావుపాల్గొన్నారు.


మండల పరిషత్ ఆవరణలో నీరు


అధ్వానంగా పిచ్చి మొక్కలు


గోడ పక్కన సంచరిస్తున్న పందులు

అపరిశుభ్రతకు నిలయం

- చెరువును తలపిస్తున్న ప్రభుత్వ కార్యాలయాల ఆవరణ
- ఉపాధి కార్యాలయం వెనుక పెరిగిన పిచ్చి మొక్కలు
- యథేచ్ఛగా పందుల సంచారం

గన్నవరం: స్థానిక మండల పరిషత్ కార్యాలయం అపరిశుభ్ర వాతావరణానికి నిలయంగా ఉంది. కార్యాలయ ఆవరణలో పంచాయితీ రాజ్, వ్యవసాయశాఖ, ఉపాధి హామీ, వెలుగు, మానవ వనరుల కేంద్రం, ఎంపీపీ పాఠశాలతో పాటు కొత్తగా గ్రంథాలయ కార్యాలయాలు ఉన్నాయి. ఐసీడీఎస్ కార్యాలయం నిర్మాణంలో ఉంది. ఇక్కడకు నిత్యం వందలాది మంది ప్రజలు, రైతులు తమ పనుల నిమిత్తం వస్తుంటారు. చినుకుపడితే బురదమయంగా మారుతుంది. అన్ని గ్రామాలు శుభ్రంగా ఉండాలని చెప్పే అధికారులకు కార్యాలయ ఆవరణలో ఉన్న చెత్త, పిచ్చ మొక్కలు, చినుకు పడితే చెరువులా తలపించే నీరు కనిపించకపోవటం విడ్డూరంగా ఉందని ప్రజలు విమర్శిస్తున్నారు. పిచ్చి మొక్కలు విపరీతంగా పెరిగాయి. పాములు తిరుగుతున్నాయి. ఉపాధి కార్యాలయం వెనుక దట్టంగా పిచ్చి మొక్కలు పెరిగాయి. అసంపూర్తిగా ఇంకుడు గుంత ఉంది. గ్రామాల్లో ఇంకుడు గుంతలు తవ్వించే ఎన్ఆర్ఈజీఎస్ అధికారులు తమ కార్యాలయం ఎదుట సగంలో వదిలేశారు. పక్కరోడ్డులో చెత్త వేయటం వలన పందులు సంచరిస్తున్నాయి. దీంతో కార్యాలయాల్లోకి దుర్వాసన వెదజల్లుతుంది. ఉపాధి, వెలుగు కార్యాలయాలకు వచ్చేవారు ముక్కు మూసుకోవాల్సిందే. మధ్యాహ్న సమయంలో విపరీతమైన దుర్వాసన వస్తుందని ఉద్యోగులు ఆవేదన చెందుతున్నారు. వనరుల కేంద్రం ఎదుట నీరు నిలిచి ఉండటంతో ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు తక్షణం కార్యాలయ ప్రాంగణంలో పారిశుధ్య పనులు చేపట్టి గడ్డి, ముళ్ల చెట్లను తొలగించాలని నీరు నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.


ఎంఆర్ వ్యాక్సిన్ కార్యక్రమంలో పుట్టగుంట సతీష్ కుమార్

చిన్నారులకు ఎంఆర్ వ్యాక్సిన్ వేయించాలి

హనుమాన్‌జంక్షన్: హనుమాన్‌జంక్షన్ లయన్స్‌క్లబ్ సేవా కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం ఎంఆర్‌వ్యాక్సిన్ కార్యక్రమం నిర్వహించారు. బాపులపాడు జడ్పీ ఉన్నత పాఠశాలలో దాదాపు 500మంది చిన్నారులకు ఎం.ఆర్ వ్యాక్సిన్‌లు వేశారు. వ్యాక్సిన్‌ల శిబిరాన్ని లయన్స్ జీఎస్టీ కో-ఆర్డినేటర్ పుట్టగుంట సతీష్‌కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొమ్మిది నుంచి 15సంవత్సరాల్లోపు వయస్సు ఉన్న పిల్లలందరూ తట్టు, రుబెల్లా వ్యాక్సిన్‌లు విధిగా వేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ అభివృద్ధి కమిటీ ఛైర్మన్ వీరమాచినేని సత్యప్రసాద్, సర్పంచ్ కాకాని అరుణ, ఎంపీపీ తుమ్మల కోమలి, గూడపాటి రత్నశేఖర్, మూల్పూరి సురేంద్రకుమార్, అక్కినేని శ్రీనివాస ఫణేంద్ర, మాలిన కృష్ణ, కలపాల రంగారావు, పీహెచ్‌సీ వైద్యుడు డాక్టర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలి


విజేతలతో ప్రిన్సిపాల్

గన్నవరం : చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణిస్తేనే గుర్తింపు వస్తుందని ప్రిన్సిపాల్ శ్రావణ్ కుమార్ తివారీ అన్నారు. స్థానిక నారాయణ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు బి.పార్థవ కృష్ణ, సిహెచ్.ఎన్ సింధూరి ఇటీవల తిరుపతిలో రంగస్థల సకల వృత్తి కళాకారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జాతీయ స్థాయి క్లాసికల్ ఫోక్ డాన్స్ ఉత్సవాలు నిర్వహించారు. వీటిల్లో పాల్గొన్న ఇరువురు బాల నర్తకీ అవార్డును కైవసం చేసుకున్నారు. శుక్రవారం విజేతల అభినందన సభ నిర్వహించారు.

రామన్నగూడెంలో ఇరు కుటుంబాలపై కేసులు

హనుమాన్‌జంక్షన్: బాపులపాడు మండలం రామన్నగూడెంలో తరచూ ఘర్షణలకు పాల్పడుతూ గ్రామంలో అశాంతి కలిగిస్తున్న రెండుకుటుంబాల వారిపై హనుమాన్‌జంక్షన్ పోలీసులు శుక్రవారం బైండోవర్ కేసులు నమోదు చేశారు. గ్రామానికి చెందిన కె.ధనలక్ష్మి ఆమె సోదరుడు కర్నాటి పానకాలు కుటుంబాల మధ్య విభేదాల కారణంగా కొద్దికాలంగా తరచూ ఘర్షణలకు పాల్పడుతున్నారు. వీరి పై ఇప్పటికే ఐదు కేసులు నమోదు కావడంతో జంక్షన్ పోలీసులు రెండు కుటుంబాలకు చెందిన ఆరుగురిపై బైండోవర్ కేసు నమోదు చేశారు.

అధికారులు అప్రమత్తంగా ఉండాలి

కంకిపాడు : డెంగ్యూ వంటి తీవ్రమైన జ్వరాలు ప్రబలకుండా వైద్య, ఆరోగ్య సిబ్బందితోపాటు మండల స్థాయి అధికారులు అప్రమత్తంగా ఉండాలని మండల పరిషత్ అధ్యక్షుడు దేవినేని రాజా అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలోని ఆయన చాంబర్‌లో శుక్రవారం మండల పరిషత్, రెవెన్యూ, వైద్య, ఆరోగ్య శాఖ అధికారులతో నిర్వహించిన అత్యవసర సమావేశంలో ఆయన మాట్లాడుతూ నంద్యాల ఉప ఎన్నికల ప్రచారంలో ఉన్న ఎమ్మెల్యే బోడె ప్రసాద్ కంకిపాడులో డెంగ్యూ లక్షణాలతో యువతి మృతి చెందిన సమాచారాన్ని తెలుసుకుని దిగ్భ్రాంతి వ్యక్తం చేశారన్నారు. ఫోన్ చేసి మండలంలో పరిస్థితి సమీక్షించాలని ఆదేశించినట్లు తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాల్లో పారిశుధ్య సమస్యపై ఎప్పటికప్పుడు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని మండల పరిషత్ అధికారులను కోరారు. ప్రతి గ్రామంలో, వార్డులో వైద్య, ఆరోగ్య సిబ్బంది పర్యటించి జ్వరాలు ఉన్నాయా లేవా అన్న దానిపై నివేదిక అందజేయాలని సూచించారు. సమావేశంలో మండల ప్రత్యేక అధికారి వెంకటరమణారెడ్డి, డిప్యూటీ సీఈవో ఎం.కృష్ణమోహన్, తాహసీల్దార్ ఎల్లారావు, ఉప్పులూరు పీహెచ్‌సీ ఇన్‌చార్జ్ వైద్యురాలు మంజూష పాల్గొన్నారు.


మంజూరు పత్రాన్ని అందజేస్తున్న రామకృష్ణ

సీఎం సహాయనిధి మంజూరు పత్రం అందజేత

ఉంగుటూరు: తేలప్రోలు గ్రామానికి చెందిన గాలి కృష్ణబాబుకు సీఎం సహాయనిధి రూ.2.50లక్షలు మంజూరు పత్రాన్ని మండల తెలుగు యువత ప్రధాన కార్యదర్శి భీమవరపు యతేంద్ర రామకృష్ణ శుక్రవారం అందజేశారు. కృష్ణబాబు ఎముకలకు సంబంధించిన క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ స్థానిక నాయకుల సహాయంతో గన్నవరం ఎమ్మెల్యే వల్లభనేని వంశీ మోహన్‌ను ఆశ్రయించాడు. స్పందించిన ఎమ్మెల్యే సీఎం సహాయ నిధి నుంచి రూ.2.50లక్షలు మంజూరు చేయించారు. రోడ్డు ప్రమాదంలో తీవ్రగాయాలకు గురై ఆర్థికంగా బాధపడుతున్న బీజా రాంబాబుకు వైద్య ఖర్చులకు సీఎం రిలీఫ్ ఫండ్ రూ.1,18,590 మంజూరు చేయించారు. ఈ కార్యక్రమంలో మెండెం రాంబాబు, చళ్లపల్లి అన్నపూర్ణ, చింతల వెంకటేశ్వరరావు, చెరుకూరి కృష్ణమోహన్, గంటా సుందర్‌రావు పాల్గొన్నారు.

పోలీసుల అదుపులో ముగ్గురు యువకులు

పునాదిపాడు (కంకిపాడు) : పునాదిపాడు సెంటర్‌లో అనుమానాస్పదంగా సంచరిస్తున్న ముగ్గురు యువకులను పోలీసులు గురువారం అర్ధరాత్రి అదుపులోకి తీసుకున్నారు. పెనమలూరు మండలం పెనమలూరుకు చెందిన మర్ల నాగకుమార్, వంగల ధర్మేష్, అద్దాల సాయిప్రసాద్‌లు పునాదిపాడులో అనుమానాస్పదంగా సంచరిస్తుండగా పోలీసులు అడ్డుకున్నారు. వారిని ప్రశ్నించగా సరైన సమాధానం రాలేదు. దీంతో వారిని అదుపులోకి తీసుకొని విచారించగా వారివద్ద నుంచి సిగరెట్ ప్యాకెట్లు, అగ్గిపెట్టెలు, సబ్బులు పెద్ద సంఖ్యలో కన్పించాయి. దీంతో వారిని అదుపులోకి తీసుకొని విజయవాడ సీసీఎస్ పోలీసులకు అప్పగించినట్లు తెలిపారు.

చనుపల్లివారిగూడెంలో న్యాయ విజ్ఞాన సదస్సు


మాట్లాడుతున్న జడ్జి వెంకటేశ్వరరావు

చనుపల్లివారిగూడెం(గన్నవరం) : ఖాళీ నోట్లపై సంతకాలు చేయరాదని గన్నవరం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ఎం.వెంకటేశ్వరరావు అన్నారు. మండల పరిధిలోని చనుపల్లివారిగూడెంలో శుక్రవారం సాయంత్రం బార్ అసోసి యేషన్ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు న్యాయవాది దాసరి భాగ్యలక్ష్మి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. రోజురోజుకు చట్టాల్లో మార్పులు వస్తున్నాయని చెప్పారు. నిర్భయ చట్టం కఠినంగా ఉంటుందన్నారు. మహిళల పట్ల సోదర భావంతో ఉండాలన్నారు. గ్రామంలో శాంతియుత వాతావరణం ఉండేలా అందరూ కృషి చేయాలన్నారు. అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి డి.షర్మిళ, మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అనుమోలు వెంకటేశ్వరరావు, ఎల్.వేణుబాబు, భగిరధి పాల్గొన్నారు.

వృక్ష సంపదను పెంచేందుకు ప్రభుత్వం కృషి


మొక్కను నాటుతున్న ఎమ్మెల్యే వంశీ

అల్లాపురం(గన్నవరం): మండల పరిధిలోని అల్లాపురంలో ఎవెన్యూ ప్లాంటేషన్‌లో భాగంగా శుక్రవారం ఎమ్మెల్యే వల్లభనేని వంశీ మొక్కలు నాటారు. డ్వాక్రా సంఘాల ఆధ్వర్యంలో 252 మొక్కలు నాటారు. తొలి మొక్కను ఎమ్మెల్యే నాటి మాట్లాడుతూ ప్రభుత్వం వృక్ష సంపదను పెంచేందుకు అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. సర్పంచ్ అనగాని రవి, గ్రామ టీడీపీ అధ్యక్షుడు డొక్కు సాంబశివ వెంకన్నబాబు, మండల పార్టీ అధ్యక్షుడు పడమట సురేష్, తెలుగు యువత నాయకులు చంటిబాబు, హరిబాబు, వెంకటప్పయ్య, వీవో ప్రెసిడెంట్ దయ్యాల లక్ష్మి పాల్గొన్నారు.

ప్రతి చిన్నారికి ఎంఆర్ టీకా వేయించాలి

వేల్పూరు (కంకిపాడు) : తట్టు, పొంగు వ్యాధులు రాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన ఎంఆర్ వ్యాక్సిన్‌ను 15 ఏళ్లలోపు చిన్నారులకు తప్పకుండా వేయించాలని టీడీపీ జిల్లా నేత కొణిజేటి రాజా బాబు అన్నారు. వేల్పూరు ప్రాథమిక పాఠశాలలో చేపట్టిన ఎంఆర్ వ్యాక్సిన్ కార్యక్రమాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు.

110 మందికి ఉచిత వైద్య పరీక్షలు



ఉయ్యూరు : యార్లగడ్డ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో శుక్రవారం 20వ వార్డులో ఏర్పాటు చేసిన వైద్యశిబిరంలో 110 మందికి ఉచిత వైద్య పరీక్షలు చేసి మందులు అందజేశారు. మధుమేహ వ్యాధిపై తీసుకోవలసిన జాగ్రత్తలు, డెంగ్యూ వ్యాప్తించే అవకాశాలు తెలియజేసి డెంగ్యూ నివారణకు హోమియో మందులు అందజేశారు. శిబిరంలో డాక్టర్ అచ్యుత సేవలందించారు.

పరీక్షలు చేస్తున్న డాక్టర్ అచ్యుత

మూన్నాళ్ల ముచ్చటగా సండే సంబరాలు

● కలెక్టర్ ఆదేశాలు బేఖాతరు

పెనమలూరు : జిల్లాలో ప్రతినెల మొదటి ఆదివారం గ్రామ ప్రజలందరూ కలిసి ఆనందోత్సవాలు జరుపుకోవాలని ప్రవేశపెట్టిన సండే సంబరాలు మండలంలో మూన్నాళ్ల ముచ్చటగా మారాయి. ఒకటి, రెండు నెలలు తప్ప తరువాత వాటిని పట్టించుకున్న నాథుడే లేడు. అన్నివర్గాల ప్రజలు కలిసి ఓ వేదికగా గ్రామ నడిబొడ్డున మొదటి ఆదివారం గంటసేపు ఒకరి ఆనందం మరొకరు పంచుకొని సమస్యలు, బాధలు మర్చిపోవాలన్న ఉద్దేశంతో కలెక్టర్ ప్రారంభించారు. మండలంలో పది గ్రామాల్లోనే రెండు మూడు పంచాయతీల్లో సంబరాలు చేశారు. తరువాత మర్చిపోయారు. ఈ ఖర్చు ఎవరు భరిస్తారని, పంచాయతీ నిధుల్లోంచి తీస్తే జేబులకు చిల్లులు పడతాయని అభిప్రాయం వ్యక్తమవుతోంది. మండల అధికారి బాధ్యత వహించాల్సి ఉండగా, ఆమె ఈ సంబరాలంటే ఏమిటని ప్రశ్నిస్తున్నట్లు తెలిసింది. కొన్ని గ్రామాల్లో అసలు సంబరాలే జరగ లేదు. మండల అధికారికి చిత్తశుద్ధి లేకపోవడంతో గ్రామ కార్యకర్తలకు ఆడింది ఆట పాడింది పాటగా మారింది. కలెక్టర్ ఆదేశాలు తుంగలో తొక్కి సంబరాలకు మండలంలో గుడ్‌బై చెప్పేస్తున్నారు. ఇప్పటికైనా వీటికి దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు.

పోలీసుల అదుపులో ముగ్గురు యువకులు

పునాదిపాడు (కంకిపాడు) : పునాదిపాడు సెంటర్‌లో అనుమానంగా సంచరిస్తున్న ముగ్గురు యువకులను పోలీసులు గురువారం అర్థరాత్రి అదుపులోకి తీసుకున్నారు. పెనమలూరు మండలం పెనమలూరుకు చెందిన మర్ల నాగకుమార్, వంగల ధర్మేష్, అద్దాల సాయిప్రసాద్‌లు పునాదిపాడులో అనుమానాస్పదంగా సంచరిస్తుండగా పోలీసులు అడ్డుకున్నారు. ఎవరు మీరు, ఎక్కడకు వెళ్తున్నారని ప్రశ్నించగా వారినుంచి సరైన సమాధానం రాలేదు. దీంతో వారిని అదుపులోకి తీసుకొని విచారించగా వారివద్ద నుంచి సిగరెట్ ప్యాకెట్లు, అగ్గిపెట్టెలు, సబ్బులు పెద్ద సంఖ్యలో కన్పించాయి. దీంతో వారిని అదుపులోకి తీసుకొని విజయవాడ సీసీఎస్ పోలీసులకు అప్పగించినట్లు తెలిపారు.

బ్యాంక్ అకౌంట్ నుంచి నగదు మాయం

కంకిపాడు : ఆన్‌లైన్ ద్వారా ఖాతాదారుని అకౌంట్ నుంచి నగదు మాయం చేసిన ఘటనపై పోలీసుస్టేషన్‌లో శుక్రవారం కేసు నమోదైంది. పునాదిపాడుకు చెందిన అచ్చి వెంకటేశ్వరరావు విజయవాడలోని ఓ కంపెనీలో పని చేస్తున్నాడు. ఎల్ఐసీ కార్యాలయం హైదరాబాద్ నుంచి సాంబశివరావును మాట్లాడుతున్నానంటూ ఫోన్ నెం.9718262592 నుంచి శుక్రవారం ఉదయం 9.30కు వెంకటేశ్వరరావుకు ఫోన్ చేశాడు. విజయవాడ ఎల్ఐసీ కార్యాలయంలో మీకు అకౌంట్ ఉంది కదా అని అడిగారు. ఉందని సమాధానం ఇవ్వడంతో ఎల్ఐసీ నుంచి మీకు వారం క్రితం రూ.45వేలు జమ చేశాం తీసుకున్నారా అని ప్రశ్నించాడు. లేదని చెప్పడంతో పొరపాటు జరిగింది. మీ ఏటీఎం కార్డు నెంబర్ చెప్పమని కోరాడు. అనంతరం మీఫోన్‌కు ఓటీపీ వస్తుంది అది కూడా చెప్పమన్నాడు. దీంతో నాలుగైదుసార్లు నంబరు చెప్పాడు. దీంతో తన అకౌంట్ నుంచి రూ.24500(ఆరువిడతలగా) డ్రా చేశాడు. అనుమానం వచ్చిన అతను బ్యాంక్‌కు వెళ్లి విచారించగా నగదు మాయం అయినట్లు గ్రహించాడు. వెంటనే పోలీసులను ఆశ్రయించాడు. కేసు విచారిస్తున్నట్లు ఎస్సై హనీష్‌బాబు తెలిపారు.

ట్యాంకర్‌తో తాగునీటి సరఫరా

కానూరు (పెనమలూరు రూరల్) : కృష్ణానగర్‌లో వాటర్ ట్యాంకు మోటారు కాలిపోవడంతో మంచి నీరు అందించడానికి పంచాయతీ వారు ప్రత్యేకంగా ట్యాంకర్ ఏర్పాటు చేసి సరఫరా చేస్తున్నారు. కాలిపోయిన మోటారు స్థానంలో కొత్తదాన్ని ఏర్పాటు చేయడానికి పనులు చేపడుతున్నారు. కార్యక్రమాన్ని పంచాయతీ కార్యదర్శి అప్పలనరసమ్మ పర్యవేక్షిస్తున్నారు.

మురుగుకాల్వలా వీరవల్లి చానల్

ఉయ్యూరు : గండిగుంట, వీరవల్లి పంటకాల్వ మురుగుతో నిండి పోవడంతో ఆ ప్రాంత రైతులు ఆందోళన చెందుతున్నారు. కాటూరురోడ్డు వెంట ఉన్న పంటకాల్వ గండిగుంట, వీరవల్లి గ్రామాల పరిధిలో వందాలాది ఎకరాల పొలాలకు సాగునీరందించేదిగా ఉంది. కాటూరులో కొత్తగా వెలసిన కాలనీలతోపాటు ఆ ప్రాంతంలో ఓ పెద్ద ప్రైవేట్ స్కూల్ నుంచి వచ్చే వృథానీరు పంటకాల్వలోకి వదలడంతో కాలుష్యమై మురుగుకాల్వలా తయారవుతోందని, పొలాల్లో పంటలు దెబ్బతిని చౌడుభూములై పోతున్నాయని రైతులు ఆవేదన చెందుతున్నారు. దీంతో దోమలు పెరిగి ఇబ్బందిపడుతున్నామని వీరవల్లి ప్రజలు వాపోతున్నారు.

అప్రమత్తంగా ఉండండి : ఎంపీపీ రాజా



అధికారులతో మాట్లాడుతున్న ఎంపీపీ రాజా

కంకిపాడు : డెంగ్యూ వంటి తీవ్రమైన జ్వరాలు ప్రబలకుండా వైద్య, ఆరోగ్య సిబ్బంది తోపాటు మండల స్థాయి అధికారులు అప్రమత్తంగా ఉండాలని మండల పరిషత్ అధ్యక్షుడు దేవినేని రాజా అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలోని ఆయన చాంబర్‌లో శుక్రవారం మండల పరిషత్, రెవెన్యూ, వైద్య, ఆరోగ్య శాఖ అధికారులతో నిర్వహించిన అత్యవసర సమావేశంలో ఆయన మాట్లాడుతూ నంద్యాల ఉప ఎన్నికల ప్రచారంలో ఉన్న ఎమ్మెల్యే బోడె ప్రసాద్ కంకిపాడులో డెంగ్యూ లక్షణాలతో యువతి మృతి చెందిన సమాచారాన్ని తెలుసుకుని దిగ్భ్రాంతి వ్యక్తం చేశారన్నారు. ఆ ఫోన్ చేసి మండలంలో పరిస్థితి సమీక్షించాలని ఆదేశించినట్లు తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాల్లో పారిశుధ్య సమస్యపై ఎప్పటికప్పుడు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని మండల పరిషత్ అధికారులను కోరారు. ప్రతి గ్రామంలో, వార్డుల్లో వైద్య, ఆరోగ్య సిబ్బంది పర్యటించి జ్వరాలు ఉన్నాయా లేవా అన్న దానిపై నివేదిక అందజేయాలని సూచించారు. సమావేశంలో మండల ప్రత్యేక అధికారి వెంకటరమణా రెడ్డి, డిప్యూటీ సీఈవో ఎం.కృష్ణమోహన్, తాహసీల్దార్ ఎల్లారావు, ఉప్పులూరు పీహెచ్‌సీ ఇన్‌చార్జ్ వైద్యురాలు మంజూష పాల్గొన్నారు.

జగన్ అనుచిత వాఖ్యలపై చర్యలు తీసుకోవాలి



కామయ్యతోపు జంక్షన్‌లో జగన్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న టీడీపీ నేతలు

కానూరు (పెనమలూరు రూరల్) : నంద్యాల ఉప ఎన్నికల ప్రచారంలో వైసీపీ అధినేత జగన్ సీఎంపై చేస్తున్న అనుచిత వాఖ్యలపై ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవాలని కానూరులోని టీడీపీ నేతలు డిమాండ్ చేశారు. సీఎం చంద్రబాబును కాల్చి చంపాలి, ఉరితీయాలంటు చేస్తున్న వాఖ్యలను నిరసిస్తూ కానూరు టీడీపీ అధ్యక్షుడు దోనేపూడి రవి కిరణ్ ఆధ్వర్యంలో శుక్రవారం కామయ్య తోపు జంక్షన్‌లో జగన్ దిష్టిబొమ్మను కర్రలతో కొట్టి దహనం చేశారు. సీఎంకు జగన్ క్షమాపణలు చెప్పాలంటు నినాదాలు చేశారు. బహిరంగంగా జరిగే రోడ్డు షోలో ప్రజలను రెచ్చగొట్టేలా విమర్శలు చేస్తున్నా ఎన్నికల కమిషన్ ఎందుకు చర్యలు తీసుకోదన్నారు. శంకరబాబు మాట్లాడుతూ జగన్ కిరాతకంగా మాట్లాడుతున్నారని, నంద్యాలలో ఆ పార్టీకి డిపాజిట్లు కూడా దక్కవన్నారు. కార్యక్రమంలో అన్నే శ్రావణ్‌కుమార్, నల్లూరి శేఖర్‌బాబు, కోసూరి రమేష్, కె.వెంకటేశ్వరరావు, ఎం.సతీష్, అంగిరేకుల మురళి, లతీఫ్, కె.కోటేశ్వరరావు పాల్గొన్నారు.

జగన్ బుద్ధిమార్చమంటూ పూజలు

పోరంకి (పెనమలూరు) : ప్రతిపక్షనేత జగన్ వక్రబుద్ధిని మార్చాలని కోరుతూ అభయాంజనేయస్వామి ఆలయంలో శుక్రవారం పూజలు చేశారు. పార్టీ గ్రామ అధ్యక్షుడు తోటకూర సుబ్బారావు ఆధ్వర్యంలో ఈ పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం చంద్రబాబును దూషించి, ఈసీకి వివరణ ఇచ్చిన ఆయన తిరిగి అదేరీతిలో పిచ్చిపట్టినట్లు మాట్లాడం చూస్తుంటే మతి భ్రమించిందన్న దానిలో ఎటువంటి సందేహం లేదని ప్రజలు గమనించారన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కోయా ఆనంద ప్రసాద్, జడ్పీటీసీ సభ్యుడు బొగ్గవరపు శ్రీనివాసరావు పాల్గొన్నారు.



ఆంజనేయస్వామి గుడిలో పూజలు చేస్తున్న టీడీపీ నేతలు

ప్రతి చిన్నారికి ఎంఆర్ టీకా వేయించాలి

వేల్పూరు (కంకిపాడు) : తట్టు, పొంగు వ్యాధులు రాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన ఎంఆర్ వ్యాక్సిన్‌ను 15 ఏళ్లలోపు చిన్నారులకు తప్పకుండా వేయించాలని టీడీపీ జిల్లా నేత కొణిజేటి రాజా బాబు అన్నారు. మండలంలోని వేల్పూరు ప్రాథమిక పాఠశాలలో చేపట్టిన ఎంఆర్ వ్యాక్సిన్ కార్యక్రమాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్య, వైద్యరంగాల అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్నాయన్నారు. ఎంఆర్ వ్యాక్సిన్‌తో ఎటువంటి ఇబ్బందులు ఉండవని, తట్టు, పొంగు వంటి వ్యాధుల నుంచి రక్షణ కలగజేస్తుందన్నారు. కార్యక్రమంలో నాయకులు కె.రత్నాకర్, పి.రాము పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి వైసీపీ అండ : జిల్లా అధ్యక్షుడు కొలుసు

కంకిపాడు : బాధిత కుటుంబానికి వైసీపీ అండగా ఉంటుందని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు కొలుసు పార్థసారథి అన్నారు. గొడవర్రులో మృతి చెందిన గోపి కుటుంబసభ్యులను శుక్రవారం ఆయన పరామర్శించారు. అనంతరం మాట్లాడుతూ గోపి హత్యకు కారణమైన వారిపై కఠినచర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా బాధిత కుటుంబానికి ఇంటి స్థలంతోపాటు రూ.10 లక్షలు నష్ట పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. తాహసీల్దార్‌తో మాట్లాడి బాధిత కుటుంబానికి ఇచ్చిన హామీ నెరవేర్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. కేసు తప్పుదోవ పట్టకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎం.వసంతరావు, కె.అచ్చియ్య తదితరులు పాల్గొన్నారు.



బస్టాండ్ సెంటర్‌లో డ్రైయిన్ పనులు చేయిస్తున్న ఇన్‌చార్జ్ కార్యదర్శి సుధాకర్‌బాబు

డ్రైయినేజీ పనులు ప్రారంభం

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

కంకిపాడు : బస్టాండ్‌సెంటర్‌లో పొంగి పొర్లుతున్న డ్రెయినేజీ పనులను పంచాయతీ అధికారులు చేపట్టారు. 'ఇక్కడ కాసేపైనా ఉండగలరా'అంటూ శుక్రవారం ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనానికి స్పందించిన మండల ప్రత్యేకాధికారి వెంకట రమణారెడ్డి, పంచాయతీ ఇన్‌చార్జ్ కార్యదర్శి ఐ.సుధాకర్‌బాబును వెంటనే డ్రెయినేజీ పనులు చేయించాలని ఆదేశించారు. దీంతో ఆయన పనులు చేయించి మురుగు ప్రవాహానికి చర్యలు తీసుకున్నారు. దీంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పంచాయతీ గుమస్తాలు దుర్గాప్రసాద్, కూర్మారావు, మురళి పాల్గొన్నారు.

లక్ష్మీ అమ్మవారి రూపులు అందజేత

పోరంకి (పెనమలూరు) : పోరంకి గ్రామం సాలిపేటలో దాసాంజనేయస్వామి దేవస్థానం వద్ద సమరత సేవా సంస్థ ఆధ్వర్యంలో రామకృష్ణాచార్యులు, విజయకుమార్ శర్మ శుక్రవారం వరలక్ష్మీ వ్రతం జరిపించారు. ఈ సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానం 500 మంది మహిళలకు అమ్మవారి రూపులను ఉచితంగా అందజేశారు. శ్రావణమాసంలో అమ్మవారి ప్రాధాన్యాన్ని వివరించారు. ఈ మాసంలో ఏ శుక్రవారమైనా ఈ వ్రతం చేసుకోవచ్చని, సకల సౌభాగ్యాలతోపాటు అమ్మవారు ఆ ఇంట తిష్టవేసుకొని ఉంటుందన్నారు. కార్యక్రమంలో సేవా సంస్థ ఫౌండేషన్ కృష్ణ తులసీ, అంకెం ఆంజనేయులు, గట్టు గోపాలరావు పాల్గొన్నారు.

సామూహిక కుంకుమార్చన

ఉయ్యూరు : శ్రావణ బహుళ చవితిని పురస్కరించుకుని వేణుగోపాలస్వామి ఆలయంలో శుక్రవారం లక్షతులసి పూజ, రాజ్యలక్ష్మికి కుంకుమార్చన చేశారు. ఉదయం సుప్రభాతసేవ విష్వక్సేనపూజ, పుణ్యాహవచనం, పురుషసూక్త అర్చన, అమ్మవారికి పంచామృత స్నపన, నూతన వస్త్రాలంకరణ, పుష్పాలంకరణ, విశేష పూజలు చేశారు. సామూహిక కుంకుమార్చనలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ పాలక మండలి ఛైర్మన్ చక్కా వెంకట సుబ్బారావు, మేనేజర్ జె.వెంకటేశ్వరరావు కార్యక్రమంలో పాల్గొన్నారు.

గోడ కూలి ఒకరికి గాయాలు

కానూరు (పెనమలూరు) : నిర్మాణంలో ఉన్న ఇంటి గోడ కూలి తాపీ కార్మికుడు గాయపడ్డాడు. కానూరు వినాయక నగర్‌లో నిర్మిస్తున్న ఇంటి గోడ కూలింది. అక్కడే పనిచేస్తున్న తాపీ కార్మికుడు లబ్బిరబోయిన రవికాంత్ గాయపడ్డాడు. ఇంటి యజమాని పురుషోత్తమ్ కార్మికుడుని ఆస్పత్రికి తరలించి, పోలీసులకు సమాచారం ఇచ్చాడు. పోలీసులు కేసు విచారిస్తున్నారు.

మొక్కలు నాటిన ఎన్‌సీసీ క్యాడెట్లు

కానూరు (పెనమలూరు రూరల్) : వీఆర్ సిద్ధార్థ కళాశాలలో 1(ఎ) ఈఎంఈ ఎన్‌సీసీ యూనిట్ ఆధ్వర్యంలో శుక్రవారం మొక్కలు నాటారు. 'సమాజాభివృద్ధి' అంశంపై పది రోజుల పాటు ఎన్‌సీసీ క్యాడెట్లతో మొక్కల్ని నాటే కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు అసోసియేట్ ఎన్‌సీసీ ఆఫీసర్ సుదర్శన్ శుక్రవారం పేర్కొన్నారు. అందులో భాగంగా ఈనెల 6వ తేదీ నుంచి 15 వరకు మొక్కలు నాటనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కమాండింగ్ ఆఫీసర్ ఎం.టి.స్వామి, ప్రిన్సిపల్ ఎ.వి.రత్నప్రసాద్, ఎన్‌సీసీ క్యాడెట్లు పాల్గొన్నారు.



వీఆర్ సిద్ధార్థలో మొక్కలు నాటుతున్న ఎన్‌సీసీ క్యాడెట్లు

ముస్లింల మనోభావాలు గౌరవించాలి

● జాయింట్ సీపీ రమణకుమార్



ఈడుపుగల్లులో తొలగించిన మసీదు ప్రాంతాన్ని పరిశీలిస్తున్న జాయింట్ సీపీ రమణకుమార్

ఈడుపుగల్లు (కంకిపాడు) : జాతీయ రహదారి అభివృద్ధి అవసరం ఎంత ఉందో ముస్లింల మనోభావాలను కూడా అంతగా గౌరవించాల్సిన అవసరముందని విజయవాడ నగర జాయింట్ పోలీస్ కమిషనర్ బి.వి.రమణకుమార్ అన్నారు. ఈడుపుగల్లులో శుక్రవారం నుంచి 15 రోజులపాటు 144 సెక్షన్ విధించడంతో పరిస్థితి పరిశీలించేందుకు ఆయన మసీదు ప్రాంతానికి వచ్చారు. మండల పరిషత్ అధ్యక్షుడు దేవినేని రాజా, సర్పంచ్ షేక్ మాబు సుబాని, మసీదు కమిటీ అధ్యక్షుడు షేక్ సిద్దయ్యలతో చర్చించారు. మసీదుకు ఎనిమిది సెంట్ల స్థలం ఉండగా అందులో జాతీయ రహదారికి కావాల్సింది ఆరుసెంట్లు మాత్రమేననీ, అయినా అర్ధరాత్రి సమయంలో పోలీసుల సాయంతో రెవెన్యూ అధికారులు అక్రమంగా మసీదు తొలగించారని సర్పంచ్ సుబాని రమణకుమార్ దృష్టికి తెచ్చారు. పవిత్ర శుక్రవారం రోజున మసీదులో నమాజ్ చేసుకోకుండా 144వ సెక్షన్ విధించారని ఆరోపించారు. స్పందించిన రమణకుమార్ స్వేచ్ఛగా నమాజ్ చేసుకోవాలని ముస్లిం పెద్దలకు సూచించారు. అభివృద్ధితోపాటు ముస్లింల మనోభావాలను కాపాడాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. అదేవిధంగా మిగిలిన రెండుసెంట్ల స్థలంలో కమిటీ వారు మసీదు నిర్మించుకుంటే ఏమైనా అభ్యంతరమా అని రెవెన్యూ అధికారి వెంకటేశ్వర్లును (సర్వేయర్) ప్రశ్నించారు. అదే స్థలంలో నిర్మించుకుంటే అభ్యంతరం లేదని ఆయన తెలిపారు. దీంతో ప్లాన్ రూపొందించుకొని తనవద్దకు రావాలని ఎటువంటి ఇబ్బందులు లేకుండా తానే అన్నీ చూస్తానని రమణకుమార్ వారికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో డీసీపీ గజరావు బోపాల్, సీఐ కె.శ్రీధర్ కుమార్, ఎస్సై హనీష్‌బాబు, మసీదు కమిటీ అధ్యక్షుడు షేక్ సిద్దయ్య, మౌలాలి ఉన్నారు.

వర్మీకంపోస్టు ఏర్పాటు చేసుకోవాలి



ఆఖరి మజిలీ భవనాన్ని పరిశీలించి బయటకు వస్తున్న ప్రత్యేక బృందం, పక్కన మాజీ సర్పంచ్ వేణుగోపాలకృష్ణమూర్తి

కానూరు (పెనమలూరు రూరల్) : కానూరులో నేటికీ సరైన డంపింగ్ యార్డు లేకపోవడంతో ప్రత్యేకంగా స్థలం కేటాయించుకుని వర్మీకం పోస్టును ఏర్పాటు చేసుకోవాలని కానూరులో పర్యటించిన ప్రత్యేక బృందం సభ్యులు సూచించారు. పంచాయతీ రాజ్ కమిషనరేట్ నుంచి జిల్లాలోని నాలుగు పంచాయతీ ల్లో ఈ బృందాలు శుక్రవారం పర్యటించి గ్రామాల అభివృద్ధిని పరిశీలించినట్లు సభ్యుడు వెంకటేశ్వరరావు తెలిపారు.

కానూరులో పర్యటించిన ఈ బృందం ఎస్ఆర్పీ సోషల్ ఆర్గనైజేషన్ నిర్మించిన ఆఖరి మజిలీ భవనాన్ని పరిశీలించారు. అనంతరం డ్రెయిన్‌లు, పారిశుధ్యం, మరుగుదొడ్లు, వాటర్ ట్యాంకులు పరిశీలించి గ్రామంలో విస్తృతంగా పర్యటించారు. గ్రామాన్ని దత్తత తీసుకున్న అన్నే వేణుగోపాల కృష్ణ మూర్తి చేపట్టిన అభివృద్ధి పనులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో విమాదేవి, ఈవోఆర్డీ సీతా రామరాజు, సర్పంచ్ టి.సోమయ్య, కార్యదర్శి అప్పలనరసమ్మ పాల్గొన్నారు.



ఆర్థిక సాయం అందజేస్తున్న ట్రస్టు చైర్మన్

షాదీఖానాకు ఆర్థిక సహాయం

పెనమలూరు : పెనమలూరులో ముస్లింల షాదీఖానా అభివృద్ధికి మంచినేని వెంకటరత్నం చారిటీస్ వారు రూ.35 వేలు ఆర్థిక సాయం అందించారు. ట్రస్ట్ చైర్మన్ మంచినేని పరమేష్ మాట్లాడుతూ సేవా కార్యక్రమాల్లో భాగంగా అన్నివర్గాల ప్రజలకు ఆర్థిక సాయం అందిస్తూ సేవలు చేస్తున్నామన్నారు. పదిమంది మంచిగా బతికితే సమాజంలో పేదరికం నిర్మూలన చేయవచ్చున్నధ్యేయంతో అందరికీ అందుబాటులోకి ట్రస్ట్ సేవలు తీసుకెళుతున్నామన్నారు. సూల్స్, కళాశాలల్లో చదివే పేద విద్యార్థులకు ఫీజులు, కట్టడమే కాక దివ్యాంగులకు, వృద్ధులకు అన్ని విధాలా సహాయ సహకారాలందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు బొగ్గవరపు శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ కోయా ఆనందప్రసాద్, బొర్రా కృష్ణ, షేక్ శివుడు, షేక్‌ఖాసీం పాల్గొన్నారు.

కానూరులో నేడు
విద్యుత్ సరఫరా నిలిపివేత

కానూరు (పెనమలూరు రూరల్) : కానూరు జేఆర్డీ 1, జేఆర్డీ, సూపర్‌విజ్, పోలీస్‌స్టేషన్, బందరు రోడ్డు, పంటకాల్వ రోడ్డు, కామయ్యతోపు జంక్షన్ ప్రాంతాల్లో శనివారం ఉదయం తొమ్మిది నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ కొడాలి మేఘనాథ్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కానూరు సబ్ స్టేషన్ మెయింటెనెన్స్‌లో భాగంగా సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

అన్నదమ్ముల అదృశ్యం

తాడిగడప (పెనమలూరు) : యువతి విషయమై ఇద్దరు అన్నదమ్ములు అదృశ్యమైన ఘటన తాడిగడపలో శుక్రవారం వెలుగులోకి వచ్చింది. మేరమూడి విక్రమ్‌రాజుకు అదే గ్రామానికి చెందిన యువతితో పరిచయం ఏర్పడింది. ఇద్దరూ కలిసి ఈనెల తొమ్మిదో తేదీన బైక్‌పై గన్నవరం వెళ్లి తన అన్న నవీన్‌బాబుకు ఫోన్ చేశాడు. దీంతో అతను తండ్రి వాసుతో తమ్ముడు వచ్చాడు, వెళ్లి తీసుకువస్తానని చెప్పి వెళ్లాడు. తీరా అన్నదమ్ములిద్దరూ ఇంటికి చేరుకోకుండా అదృశ్యమయ్యారు. కుమారుల కోసం తండ్రి వెతికి ఆచూకీ లభించక పోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

ఎమ్మెల్యే డైరీ



ఎమ్మెల్యే జలీల్‌ఖాన్ శనివారం నగరంలో జరిగే పలు కార్య క్రమాల్లో పాల్గొంటారు. అనంతరం ప్రజలకు కార్యాలయంలో అందుబాటులో ఉంటారు.

ఎమ్మెల్సీ డైరీ



ఎమ్మెల్సీ వెంకన్న శనివారం నగరంలో జరిగే కార్యక్రమాల్లో పాల్గొంటారు. అనంతరం ప్రజలకు కార్యాలయంలో అందుబాటులో ఉంటారు.

● వాహనాల పార్కింగ్‌తో అవస్థలే



టైలర్‌పేట జోడుబొమ్మల రోడ్డులో రెండువైపులా కార్లు, వివిధ వాహనాల పార్కింగ్‌లతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఇటుగా వచ్చినప్పుడు వృద్ధులు, పిల్లలు ప్రమాదాల బారిన పడుతున్నారు. సమస్యను పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదు.

- భార్గవ్, స్థానికుడు

జవాబు : వెంటనే సిబ్బంది పంపిస్తాం. అక్కడ వాహనాలు పార్కింగ్ చేయకుండా చర్యలు తీసుకుంటా.

- వెంకటేశ్వరరావు, బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్



వన్‌టౌన్, కుమ్మరిపాలెం, విద్యాధరపురం, భవానీపురం, కబేళా, పాలప్రాజెక్టు, కొత్తపేట, చిట్టినగర్, పాతరాజరాజేశ్వరిపేట, కేదారేశ్వరపేట తదితర ప్రాంతాల్లో సమస్యలు మీ దృష్టికి వచ్చిన వెంటనే ఫొటో తీసి వాట్సాప్ ద్వారా ఆంధ్రజ్యోతికి పంపవచ్చు. మీ పేరు, ప్రాంతం తప్పనిసరిగా తెలియజేయాలి.

వాట్సాప్ నెంబర్ 9700255566 -చిట్టినగర్

● వాటర్‌పైప్‌లైన్ లీక్



కేటీరోడ్డు శేఖర్ మెడికల్ షాపు ఎదురు వీధిలో మంచినీటి పైప్‌లైన్ లీకైంది. దీంతో నీరు వృథాగా పోతోంది. లీకేజీని అరికట్టాలి.

- రామ్, స్థానికుడు

సమాధానం : సమస్య నా దృష్టికి రాలేదు. సిబ్బందిని పంపించి మరమ్మతులు చేయిస్తా.

-రంగారావు, డీఈ, నీటి సరఫరా విభాగం

'శ్రావణ' సందడి

- ప్రత్యేక అలంకారాల్లో అమ్మవారు
- కిటకిటలాడిన ఆలయాలు



వెన్నతో పద్మావతికి అలంకారం



చిట్టినగర్ మహాలక్ష్మి

చిట్టినగర్ : పాతబస్తీలోని ఆలయాలు శుక్ర వారం భక్తులతో కిటకిటలాడాయి. శ్రావణ శుక్ర వారం కావడంతో మహిళలు తెల్లవారుజామునే పుణ్యస్నానాలు ఆచరించి ఆలయాలకు వెళ్లి అమ్మ వారికి ప్రత్యేక పూజలు చేశారు. చిట్టినగర్‌లోని పద్మావతి గోదాదేవి సమేత వేంకటేశ్వర స్వామి ఆలయంలోని వేంకటేశ్వరస్వామిని వివిధ రకాల పూలతో, పద్మావతిని వెన్నతో ప్రత్యేకంగా అలంకరించారు. గోదాదేవికి ప్రత్యేక అభిషేకం చేశారు. మహాలక్ష్మిని అర్చకులు అమరలింగేశ్వర ప్రసాదశర్మ, రెంటచింతల సుబ్రహ్మణ్యశర్మ ప్రత్యే కంగా అలంకరించి విశేష పూజలు నిర్వహించారు. ఏర్పాట్లను ఆలయ కమిటీ అధ్యక్షుడు బేసికంఠేశ్వరుడు, ఇతర సభ్యులు పర్యవేక్షించారు.

కొత్తపేట గంగానమ్మ ఆలయంలో..

కొత్తపేట గంగానమ్మ ఆలయంలో గంగానమ్మ, మంగళగౌరి, శాంభవికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు అమ్మవార్లను పూలతో అలంకరించారు. ఆలయ నిర్వాహకుడు వాండ్రాసి సాధురావు భక్తులకు ప్రసాదాల వితరణ చేశారు.



కొత్తమ్మవారి గుడిలో భక్తుల సందడి

లలితాంబికా పీఠంలో..

పాలఫ్యాక్టరీ సమీపంలో లలితాంబికా పీఠంలో అమ్మవారికి శివలీలామాత ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పెద్దసంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు.

విజయదుర్గ ఆలయంలో..

పాలఫ్యాక్టరీ చనమోలు వెంకట్రావ్ ఫ్లైఓవర్ సమీపంలోని విజయదుర్గ రామలింగేశ్వరస్వామి, పంజముఖ ఆంజనేయ స్వామి ఆలయంలో విజయదుర్గను సంతానలక్ష్మిగా అలంకరించారు. మహిళలు సామూహిక కుంకుమార్చనలు చేశారు.

మహిళలకు ప్రీతికరం.. శ్రావణం

వన్‌టౌన్ : మహిళలకు ప్రీతికరమైన మాసం శ్రావణమని వైసీపీ నగర అధ్యక్షుడు వెలంపల్లి శ్రీనివాసరావు అన్నారు. బ్రాహ్మణవీధిలోని వేణు గోపాలస్వామి గుడి వద్ద శుక్రవారం వెంకట కనక మాలక్ష్మి తరణీదుర్గా సేవా సమితి ఆధ్వర్యాన పిళ్ళా రవి నేతృత్వంలో సామూహిక కుంకుమ పూజ జరిగింది. ఆయన మాట్లాడుతూ సుఖసంతోషాలతో జీవించాలని కోరుతూ మహిళలు కుంకుమపూజలు, వ్రతాలు చేసుకుంటారని తెలిపారు. డాక్టర్ ఎంజే నాయుడు సతీమణి మాధవి మాట్లాడుతూ శ్రావణ శుక్రవారం సామూహిక కుంకుమపూజలు చేయడం ఎంతో మంచిదన్నారు. కార్యక్రమంలో టూ టౌన్ సీఐ దుర్గారావు, సోషల్ వర్కర్ పోతిన వెంకట ప్రసాద్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అడ్డూరి శ్రీరామ్, దుర్గగుడి కమిటీ సభ్యుడు ఈది సాంబశివరావు, బి.రమేష్, డి.అనిల్ తదితరులు పాల్గొన్నారు.



కొత్తపేట గంగానమ్మ



లలితాంబికా దేవి



విజయదుర్గాదేవి

ఎందరో త్యాగ ఫలం స్వాతంత్ర్యం



ఉప్పలపాటి స్కూల్లో విద్యార్థుల రిహార్సల్స్

కబేళా : ఎందరో త్యాగధనుల ఫలితమే స్వాతంత్ర్యమని సోషల్ ఉపాధ్యాయుడు శ్రీనివాసరావు తెలిపారు. లేబర్‌కాలనీలోని ఉప్పలపాటి రామచంద్రరావు హైస్కూల్లో ఈనెల 15న జరిగే స్వాతంత్ర్య దిన వేడుకలపై శుక్రవారం విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ గాంధీజీ శాంతి, అహింసే ఆయుధాలుగా చేసుకుని పోరాడారన్నారు. కార్యక్రమంలో డ్రిల్ మాస్టర్ జి.సురేష్‌బాబు, ఉపాధ్యాయడు లింగారెడ్డి తదితరులు ఉన్నారు.

శాస్త్రవేత్తలను తయారు చేసుకోవాలి

సత్యనారాయణపురం : భావితరాలకు ఆరోగ్యకర వాతావరణాన్ని, ప్రకృతికి విఘాతం కలిగించకుండా ఉండే ఇంధనాలను ఉత్పత్తి చేస్తే ప్రక్రియలో శాస్త్ర వేత్తలను తయారు చేసుకోవాలని బీజేసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జమ్ములశ్యామ్ కిషోర్ అన్నారు. కేంద్ర ఇంధన వనరులు సహజ వాయువుల మంత్రిత్వశాఖ, ఎన్.వై.సి.ఎస్ ఆధ్వర్యాన శుక్రవారం సత్యనారాయణపురం శిశువిద్యామందిరంలో వరల్డ్ బయో ఫ్యూయల్ డే జరిగింది. ఆయన మాట్లాడుతూ ప్రకృతిని భావితరా లకు అందించేలా విద్యార్థులు కృషి చేయాలన్నారు. అనంతరం 8, 9, 10 తర గతుల విద్యార్థులకు పెయింటింగ్, క్విజ్‌పోటీలు నిర్వహించారు. బయో ఫ్యూయల్‌కు సంబంధించిన వీడియోను ప్రదర్శించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో భారతీయ కిసాన్‌సంఘ్ కార్యదర్శి జలగం కుమారస్వామి, విశ్వభారతి రాష్ట్రసంఘటన కార్యదర్శి హనుమంత రావు తదితరులు పాల్గొన్నారు.

నిలిచిన మరుగుదొడ్ల నిర్మాణం

కబేళా : ఉప్పలపాటి రామచంద్రరావు స్కూల్లో మరుగుదొడ్ల నిర్మాణ పనులు మధ్యలో నిలిచాయి. ఈ స్కూలు నందు 300 మంది పైగా విద్యార్థులు చదువుచున్నారు. వీరి సంఖ్యకు ఇక్కడున్న మరుగుదొడ్లు చాలకపోవడంతో రెండు మరుగుదొడ్ల నిర్మాణ పనులు చేపట్టారు. సర్వశిక్షాభియాన్ నిధులు మంజూరయ్యాయి. పనులు మొదలుపెట్టి రెండు నెలలు గడిచాయి. గోడ నిర్మించిన తర్వాత పనులు ఆగిపోయాయి. ఇవి ఎందుకు ఆగాయో తెలియని పరిస్థితి. పనులు పూర్తైతే విద్యార్థుల ఇబ్బందులు తీరుతాయి.



ఫ్లోరింగ్ చేయించండి



జక్కంపూడి కాలనీలో బ్లాక్‌ల మధ్య మురుగు, చెత్త



ఇలా ఫ్లోరింగ్ చేయిస్తే మురుగు సమస్యే ఉండదు

చిట్టినగర్ : 'కమిషనర్ సారూ.. జబ్బు పడిన మా కాలనీని నయం చేసేందుకు పలు చర్యలు తీసుకుంటున్నారు..! బ్లాక్‌ల మధ్య చెత్త, వ్యర్థాలు మురుగునీరు నిలవకుండా శాశ్వత పరిష్కారం చూపండి సారూ..! మా కాలనీకి ఇంతచేశారు...! బ్లాక్‌ల మధ్య ఫ్లోరింగ్ చేయించండి సారూ...! మా వంతు సాయం అందిస్తామంటూ' జక్కంపూడి హౌసింగ్ కాలనీకి చెందిన పలువురు కమిషనర్‌ను కోరుతున్నారు. కాలనీలో బ్లాకుల మధ్య మురుగు, చెత్త నిలవడంతో దోమలు పెరుగుతున్నాయి.

జక్కంపూడి వాసుల విజ్ఞప్తి

వ్యాధులు ప్రబలినప్పుడు అధికార యంత్రాంగం వస్తోంది.

పాడైన డ్రెయినేజీ పైపులను బాగుచేస్తున్నారు. బ్లాక్‌ల చుట్టూ చదును చేస్తున్నారు. కానీ ఫ్లోరింగ్ చేయకపోవడంతో వీటిని శుభ్రం చేసుకోవాలన్నా ఇబ్బంది ఎదురవుతోంది. దోమల బెడద, మంచినీటి కలుషితం, చెత్త వ్యర్థాలను అరికట్టాలంటే బ్లాక్ మధ్య ఫ్లోరింగ్ చేస్తే సమస్య 70శాతం పరిష్కారమవుతుందని పలువురు ఇంజనీరింగ్ అధికారులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఆ దిశగా కమిషనర్ చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు కోరుతున్నారు.

వాహనాల పార్కింగ్ సులువవుతుంది

ఫ్లోరింగ్ చేస్తే స్థానిక ఫ్లాట్లవారు ద్విచక్రవాహనాలు సులువుగా పార్కింగ్ చేసుకునే అవకాశం ఉంటుంది. బ్లాక్‌ల నివాసితులు చెత్త వ్యర్థాలు వేసే అవకాశం ఉండదు.

అవగాహన కల్పించిన అగ్నిమాపకశాఖ ప్రదర్శనలు



గ్యాస్ సిలిండర్ నుంచి మంటలు వచ్చినప్పుడు తీసుకోవాల్సిన చర్యలపై విద్యార్థులకు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తున్న పాయకాపురం ఫైర్ ఆఫీసర్ నజీర్‌బాషా

అజిత్‌సింగ్‌నగర్ : అగ్నిప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన చర్యలపై పాయకాపురం అగ్నిమాపకశాఖ శుక్రవారం వాంబేకాలనీ రోడ్డులోని రవీంద్రభారతి స్కూల్ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించింది. గ్యాస్ సిలిండర్ నుంచి మంటలు రేగినప్పుడు వాటిని ఎలా నియంత్రించాలి. భవనం పైఅంతస్తులో అగ్నిప్రమాదం సంభవిస్తే అందులో నుంచి బయటపడటంతో పాటు మంటలను ఎలా అదుపు చేయాలి.. అన్న దానిపై ఫైర్ ఆఫీసర్ నజీర్‌బాషా విద్యార్థులకు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. అగ్నిమాపకశాఖ సిబ్బంది చేసిన విన్యాసాలు, ప్రదర్శనలు విద్యార్థులను అబ్బురపరిచాయి.



భవనంపై మంటలను అదుపు చేయడానికి తీసుకునే చర్యలను వివరిస్తున్న అగ్నిమాపక సిబ్బంది

ఘనంగా 'ఆకుల' జన్మదిన వేడుకలు



కేక్ కట్ చేస్తున్న ఆకుల శ్రీనివాసకుమార్

విద్యాధరపురం : కాంగ్రెస్ నగర కమిటీ అధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్ కుమార్ పుట్టినరోజు వేడుకలు భవానీపురంలోని బ్యాంక్‌కాలనీలో శుక్రవారం ఘనంగా జరిగాయి. ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆయన కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో పీసీసీ అధికార ప్రతినిధి మీసాల రాజేశ్వరరావు, నేతలు బషీర్ అహ్మద్, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఏకాగ్రత ముఖ్యం

విద్యాధరపురం : విద్యార్థులకు ఏకాగ్రత ముఖ్యమని సివిల్స్ ఆలిండియా ఆరో ర్యాంకర్ కొత్తమాసు దినేష్ అన్నారు. విద్యాధరపురంలోని డీఎస్ఎంసీ హైస్కూల్లో శుక్రవారం కొత్తమాసు దినేష్‌కు అభినందన సభ జరిగింది. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మాత్రమే నాణ్యమైన విద్యలభిస్తోందన్నారు. తన తల్లిదండ్రులు ఆస్పిప రులు కారన్నారు. మామూలు పాఠశాలల్లోనే చదివినా ఈ స్థాయికి రావటానికి ముఖ్యకారణం చిన్నప్పటి నుంచి సమాజానికి సేవ చేయాలన్న తపన ఉండేదని తెలిపారు. టీడీపీ ఫ్లోర్ లీడర్ గుండారపు హరిబాబు మాట్లాడుతూ ఈ ప్రాంతవాసి దినేష్ ఐఎఎస్ కావటం మనందరికి గర్వకారణం అన్నారు. హెచ్ఎం ఎ.జానకీరాణి మాట్లాడుతూ ఇక్కడి విద్యార్థులు దినేష్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. అనంతరం దినేష్‌ను శాలువాతో సత్కరించి, చిరు జ్ఞాపికగా మొక్కను అందించారు. కార్యక్రమంలో దినేష్ తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, జె.భానుప్రకాష్, డి.వి.మురళీప్రసాద్ పాల్గొన్నారు.

ప్రమాణాలు పెరిగితేనే భవిష్యత్తు ఆశాజనకం



కొత్తపేట సభలో మాట్లాడుతున్న ఆచార్య ఎంవీఎస్.శర్మ

వన్‌టౌన్ : ఉన్నత విద్యారంగంలో ప్రమాణాలు పెరిగినప్పుడే దేశభవిష్యత్ ఆశాజనకంగా ఉంటుందని ఏఎన్‌యూ పూర్వ రిజిస్ట్రార్ ఆచార్య ఎంవీఎస్ శర్మ అన్నారు. కొత్తపేటలో కేబీఎన్ కళాశాల ఇంటర్నెట్ క్వాలిటీ ఎస్యూరెన్స్ సెల్ (ఐక్యూఏసీ) ఆధ్వర్యాన ఉన్నత విద్యారంగంలో వృత్తి నైపుణ్యం, బోధనాంశాల్లో నాణ్యతా ప్రమాణాల పెంపు చేపట్టనున్న నూతన విధానాలు అంశంపై వారం పాటు జరిగిన వర్క్‌షాప్ శుక్రవారం ముగిసింది. ఆయన మాట్లాడుతూ ఉన్నత విద్యారంగంలో ప్రమాణాల పెంపునకు ప్రభుత్వం అనేక సంస్కరణలు చేసిందన్నారు. వాటిని అందిపుచ్చుకుని అధ్యాపకులు లోటుపాట్లు సరిచేసుకోవాలన్నారు.

కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ ఎస్.రజితకుమార్ మాట్లాడుతూ వారం పాటు జరిగిన వర్క్‌షాప్‌లో రాష్ట్రం నలుమూలల నుంచి అధ్యాపకులు రావటం ఆనందంగా ఉందన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారాయణరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వర్క్‌షాప్ కన్వీనర్ డాక్టర్ వి.సుభాషిణి, కమిటీ సభ్యులు సుబ్రహ్మణ్యం, అకడమిక్ డైరెక్టర్ జె.పాండురంగారావు తదితరులు పాల్గొన్నారు.

నీరిలా పోతోంది



కబేళా : రాజుల బజార్‌లో మంచినీటి పైప్‌లైన్ లీకైంది. నెల నుంచి పరిస్థితి ఇలాగే ఉంది. పైపు చుట్టూ బురదమయంగా మారింది. చెత్తాచెదారం ఇక్కడే వేస్తున్నారు. అధికారులు స్పందించి లీకులను అరికట్టాలని, పైపు మార్చాలని స్థానికులు కోరుతున్నారు.

త్యాగాలు వృథా కావు



మాట్లాడుతున్న మాలమహానాడు నేత కిషోర్

గాంధీనగర్ : జాతికోసం ప్రాణాలర్పించిన మాలల త్యాగాలు వృథాగా పోవని మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు అన్నవరపు కిషోర్, ప్రధాన కార్యదర్శి కెనడి పేర్కొన్నారు. ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం మాల అమరవీరుల సంస్మరణ సభ జరిగింది. వర్గీకరణకు వ్యతిరేకంగా 20 ఏళ్ల క్రితం మాలలు హైదరాబాద్‌లో ఉద్యమిస్తున్న సమయంలో పోలీసుల తూటాలకు గోపతోటి నారాయణ, పానంగి శేషమ్మ మరణించారని, వారి త్యాగాలను మాల మహానాడు గుర్తు చుకుంటుందని తెలిపారు. దళితుల మధ్య చిచ్చు పెట్టాలని చూసిన మందకృష్ణ మాదిగ, నాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేసిన కుట్రను మాలలు మరచిపోరన్నారు.. అనంతరం వీరుల చిత్రపటాలకు పూలదండలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాలమహానాడు నేత పులి మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే డైరీ

ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు శనివారం నగరంలో ఉండరు. నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ అభ్యర్థికి ప్రచారం నిమిత్తం అక్కడకు వెళ్లారు.



ఎమ్మెల్సీ డైరీ

ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న శనివారం పలు కార్య క్రమాల్లో పాల్గొంటారు. అనంతరం ఆయన కార్యాలయంలో అందుబాటులో ఉంటారు.

క్లిక్.. పోస్ట్

Click.. Post

సింగ్‌నగర్, పాయకాపురం, సత్యనారాయణపురం, గాంధీనగర్, మధురానగర్, గవర్నర్‌పేట, సూర్యారావుపేట తదితర ప్రాంతాల్లో సమస్యలు మీ దృష్టికి వచ్చిన వెంటనే ఫొటో తీసి వాట్సాప్ ద్వారా ఆంధ్రజ్యోతికి పంపవచ్చు.
మీ పేరు, ప్రాంతం తప్పనిసరిగా తెలియజేయాలి.
వాట్సాప్ నెంబర్ 8885972333 -సత్యనారాయణపురం

వేగంగా స్ట్రాంవాటర్ డ్రెయిన్ నిర్మాణం



లెక్చరర్స్ కాలనీలో కాల్వ నిర్మాణాన్ని పరిశీలిస్తున్న కార్పొరేటర్ ఆత్మూరి రవికుమార్, డివిజన్ అధ్యక్షుడు పీవీఆర్

మధురానగర్ : మధురానగర్‌లో ఏడు కిలోమీటర్ల మేర రూ.2కోట్లతో చేస్తున్న స్ట్రాంవాటర్ డ్రెయిన్ల నిర్మాణం వేగంగా జరుగుతోందని కార్పొరేటర్ ఆత్మూరి రవికుమార్ అన్నారు. ఆయన శుక్రవారం లెక్చరర్స్ కాలనీలో కాల్వ పనులను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ నగరానికి ముఖ్యమంత్రి దాదాపు రూ.460 కోట్లను స్ట్రాం వాటర్ డ్రెయిన్ల నిర్మాణానికి కేటాయించారని దాన్లో రూ. 2కోట్లను ఎంపీ కేశినేని శ్రీనివాస్, ఎమ్మెల్యే బొండా ఉమా, మేయర్ కోనేరు శ్రీధర్ సహకారంతో 45వ డివిజన్‌లో కాల్వల కోసం మంజూరు చేయించుకున్నామన్నారు. ప్రస్తుతం లెక్చరర్స్ కాలనీ, కొబ్బరితోటలో ఏక కాలంలో పనులు చేస్తున్నారన్నారు. ఆయనతో పాటు టీడీపీ అర్బన్ సంయుక్త కార్యదర్శి ఎస్‌పీ యాదవ్, డివిజన్ అధ్యక్షుడు పి.వి.ఆర్, రవి తదితరులు ఉన్నారు.

లీకు దొరికింది..

- ఊపిరిపీల్చుకున్న వాటర్‌వర్క్స్ అధికారులు
- నేటి నుంచి సింగ్‌నగర్‌లో మంచినీటి సమస్యకు చెక్
- వాటర్‌వర్క్స్ డీఈ నారాయణమూర్తి

అజిత్‌సింగ్‌నగర్ : లీకుల విషయంలో వాటర్‌వర్క్స్ సిబ్బంది పది రోజుల అన్వేషణ ఫలించింది. ఎట్టకేలకు వీరు లీకును కనుగొన్నారు. జీప్లస్‌త్రీ గృహసముదాయాల వద్ద యార్డు రోడ్డులో పాత సింగ్‌నగర్‌కు మంచినీటిని సరఫరా చేసే పైపులైన్ లీకై యూజీడీ మురుగు కలుస్తున్నట్లు శుక్రవారం సిబ్బంది గుర్తించారు. దీనిపై అధికారులకు సమాచారం అందించారు. వాటర్‌వర్క్స్ డీఈ నారాయణమూర్తి డిప్యూటీ మేయర్ గోగుల వెంకటరమణారావుతో కలిసి సంబంధిత ప్రాంతాన్ని పరిశీలించారు. డీఈ మాట్లాడుతూ నెల నుంచి పాత సింగ్‌నగర్ ప్రాంతంలో మంచినీరు బురదగా వస్తుండటంతో అంతర్గత పైప్‌లైన్లతో పాటు యార్డురోడ్డులో ప్రధాన లైన్లను జేసీబీ సాయంతో గోతులు తీసి పరిశీలించినట్లు తెలిపారు. యూజీడీ పైపులైన్ల ఏర్పాటు సమయంలో మంచినీటి పైపులైన్ దెబ్బతిని సమస్య ఏర్పడినట్లు గుర్తించామన్నారు. శిథిలమైన పైప్‌లైన్లను తొలగించి, కొత్త వాటిని వేస్తున్నామని తెలిపారు. పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి, శనివారానికి మంచినీటి సమస్యకు చెక్ పెట్టనున్నట్లు ఆశాభావం వ్యక్తం చేశారు. డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ మంచినీటి సమస్యను అధిగమించేందుకు పూర్తి స్థాయిలో చర్యలు తీసుకుంటున్నామని ప్రత్యామ్నాయంగా ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేస్తున్నట్లు చెప్పారు.



యార్డురోడ్డులో యూజీడీ మ్యాన్‌హోల్ నుంచి లీకవుతున్న మురుగు.. మంచినీటి పైపులైనులో కలుస్తున్న ప్రాంతాన్ని పరిశీలిస్తున్న డిప్యూటీ మేయర్ రమణారావు, వాటర్‌వర్క్స్ డీఈ నారాయణమూర్తి

మంచినీటి సమస్య పరిష్కరించండి : విష్ణు



కుళాయిల నుంచి మురుగునీరు వస్తోందని మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణుకు చూపిస్తున్న మహిళలు

పాత సింగ్‌నగర్ ప్రాంతంలో మంచినీరు బురదగా వస్తుండటంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, సమస్యను వెంటనే పరిష్కరించాలని మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు వాటర్‌వర్క్స్ అధికారులను కోరారు. శుక్రవారం సింగ్‌నగర్‌లో పర్యటించిన ఆయనకు స్థానిక మహిళలు మంచినీటి సమస్యతో ఇబ్బంది పడుతున్నామని ఆందోళన వ్యక్తం చేశారు. కుళాయిల నుంచి మురుగునీరు వస్తోందని చూపించారు. దీనిపై మల్లాది విష్ణు వాటర్‌వర్క్స్ డీఈ నారాయణమూర్తితో ఫోన్‌లో మాట్లాడారు. వ్యాధులు వెంటాడుతున్న నేపథ్యంలో మంచినీటి సరఫరా మెరుగుపరచాలని, పైప్‌లైన్ల పనులు పూర్తయ్యే వరకు ట్యాంకర్ల ద్వారా మంచినీటి సరఫరా చేయాలని కోరారు.

శాస్త్రవేత్తలను తయారు చేసుకోవాలి

సత్యనారాయణపురం : భావితరాలకు ఆరోగ్యకర వాతావరణాన్ని, ప్రకృతికి విఘాతం కలిగించకుండా ఉండే ఇంధనాలను ఉత్పత్తి చేసే ప్రక్రియలో శాస్త్రవేత్తలను తయారు చేసుకోవాలని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జమ్ముల శ్యామ్ కిషోర్ అన్నారు. కేంద్ర ఇంధన వనరులు సహజ వాయువుల మంత్రిత్వశాఖ, ఎన్.వై.సి.ఎస్ ఆధ్వర్యాన శుక్రవారం సత్యనారాయణపురం శిశువిద్యా మందిరంలో వరల్డ్ బయో ప్యూయల్ డే జరిగింది. ఆయన మాట్లాడుతూ ప్రకృతిని భావితరాలకు అందించేలా విద్యార్థులు కృషి చేయాలన్నారు. అనంతరం 8, 9, 10 తరగతుల విద్యార్థులకు పెయింటింగ్, క్విజ్‌పోటీలు నిర్వహించారు. బయోప్యూయల్‌కు సంబంధించిన వీడియోను ప్రదర్శించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో భారతీయ కిసాన్‌సంఘ్ కార్యదర్శి జలగం కుమారస్వామి, విశ్వభారతి రాష్ట్రసంఘటన కార్యదర్శి హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

స్ప్రింగ్ బోర్డ్ ప్రీస్కూల్లో కృష్ణాష్టమి వేడుకలు

విజయవాడ సెంట్రల్ : పటమటలోని స్ప్రింగ్ బోర్డ్ ఇంటర్నేషనల్ ప్రీస్కూల్లో శుక్రవారం కృష్ణాష్టమి వేడుకలు వైభవంగా నిర్వహించారు. చిన్నారులు శ్రీకృష్ణ, గోపిక, యశోద వేషధారణల్లో అందరినీ అలరించారు. చిన్నారులు దాండియా ఆటల్లో, ఉట్టికొట్టే వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఉపాధ్యాయులు కృష్ణాష్టమి విశిష్టతను చిన్నారులకు తెలియజేశారు. కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ప్రీస్కూల్ ఫౌండర్ విష్ణు కృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలిపారు.

విద్యార్థులకు ఏకాగ్రత ముఖ్యం

విద్యాధరపురం : విద్యార్థులకు ఏకాగ్రత ముఖ్యమని సివిల్స్ ఆలిండియా ఆరో ర్యాంకర్ కొత్తమాసు దినేష్ అన్నారు. విద్యాధరపురంలోని డీఎస్ఎంసీ హైస్కూల్లో శుక్రవారం కొత్తమాసు దినేష్‌కు అభినందన సభ జరిగింది. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మాత్రమే నాణ్యమైన విద్య లభిస్తోందన్నారు. తన తల్లిదండ్రులు ఆస్తిపరులు కారన్నారు. మామూలు పాఠశాలల్లోనే చదివినా ఈ స్థాయికి రావడానికి ముఖ్యకారణం చిన్నప్పటి నుంచి సమాజానికి సేవ చేయాలన్న తపన ఉండటమే అని తెలిపారు. అనంతరం దినేష్‌ను సత్కరించారు. కార్యక్రమంలో టీడీపీ ఫ్లోర్ లీడర్ గుండారపు హరిబాబు, హెచ్ఎం ఎ.జానకీరాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వారి త్యాగాలు వృథా కావు

- మాలమహానాడు నేతలు

గాంధీనగర్ : జాతికోసం ప్రాణాలర్పించిన మాలల త్యాగాలు వృథాగా పోవని మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు అన్నవరపు కిషోర్, ప్రధాన కార్యదర్శి కెనడి పేర్కొన్నారు. ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం మాల అమరవీరుల సంస్మరణ సభ జరిగింది. వర్గీకరణకు వ్యతిరేకంగా 20 ఏళ్ల క్రితం మాలలు హైదరాబాద్‌లో ఉద్యమిస్తున్న సమయంలో పోలీసుల తూటాలకు గోపతోటి నారాయణ, పానంగి శేషమ్మ మరణించారని, వారి త్యాగాలను మాల మహానాడు గుర్తుంచుకుంటుందని తెలిపారు. దళితుల మధ్య చిచ్చు పెట్టాలని చూసిన మందకృష్ణ మాదిగ, నాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేసిన కుట్రను మాలలు మరచిపోరన్నారు.. అనంతరం వీరుల చిత్ర పటాలకు పూలదండలు వేసి నివాళులర్పించారు.



మాట్లాడుతున్న మాలమహానాడు నేత కిషోర్

కార్యక్రమంలో మాలమహానాడు నేత పులి మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలివే

అజిత్‌సింగ్‌నగర్ : విద్యుత్ సామర్థ్యం పెంచేందుకు మరమ్మతులు చేపట్టడంతో పాటు వైర్లకు ఆటకంగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించడానికి అజిత్‌సింగ్‌నగర్ సబ్‌స్టేషన్ పరిధిలోని వాంబేకాలనీలో శనివారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు కరెంట్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్‌శాఖ డీఈ మురళీమోహన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

పాయకాపురం పరిధిలో..

● **పాయకాపురం :** విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్వహణ నిమిత్తం శనివారం విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు పాయకాపురం సబ్‌స్టేషన్ ఏఈ కృష్ణారెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 8.30నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నాలుగు గంటలపాటు సబ్‌స్టేషన్ పరిధిలోని ప్రకాష్‌నగర్, రాజీవ్‌నగర్, కండ్రికకాలనీ, ఉడాకాలనీ, శాంతినగర్, సుందరయ్యనగర్, ఎల్‌బీఎస్‌నగర్, బర్మాకాలనీ, పాకిస్తాన్‌కాలనీ, వాంబేకాలనీల్లోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు.



'వివేకానంద' విద్యార్థులకు ఎంఆర్

స్థానిక వివేకానంద సెంటినరీ స్కూల్ విద్యార్థులకు వైద్యులు తట్టు, రుబెల్లా నివారణ వ్యాక్సిన్లు వేశారు. 54వ డివిజన్ కార్పొరేటర్ మహ్మద్ కరీమున్నీసా, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాంప్రసాద్ పర్యవేక్షణలో డాక్టర్లు చిన్నారులకు వ్యాక్సిన్లు వేశారు. రామకృష్ణ సమితి ప్రతినిధులు పాల్గొన్నారు. -అజిత్‌సింగ్‌నగర్

ప్రమాణాలు పెరిగితేనే భవిష్యత్తు ఆశాజనకం

వన్‌టౌన్ : ఉన్నత విద్యారంగంలో ప్రమాణాలు పెరిగినప్పుడే దేశభవిష్యత్ ఆశాజనకంగా ఉంటుందని ఏఎన్‌యూ పూర్వ రిజిస్ట్రార్ ఆచార్య ఎంవీఎన్ శర్మ అన్నారు. కొత్తపేటలో కేబీఎన్ కళాశాల ఇంటర్నెట్ క్వాలిటీ ఎస్యూరెన్స్ సెల్ (ఐక్యూఏసీ) ఆధ్వర్యాన ఉన్నత విద్యారంగంలో వృత్తి నైపుణ్యం, బోధనాంశాల్లో నాణ్యతా ప్రమాణాల పెంపు చేపట్టనున్న నూతన విధానాలు అంశంపై వారం పాటు జరిగిన వర్క్‌షాప్ శుక్రవారం ముగిసింది. ఆయన మాట్లాడుతూ ఉన్నత విద్యారంగంలో ప్రమాణాల పెంపునకు ప్రభుత్వం అనేక సంస్కరణలు చేసిందన్నారు. వాటిని అందిపుచ్చుకుని అధ్యాపకులు లోటుపాట్లను సరి చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ ఎస్.రజిత్ కుమార్, ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారాయణరావు, వర్క్‌షాప్ కన్వీనర్ డాక్టర్ వి.సుభాషిణి పాల్గొన్నారు.

ట్రాఫిక్ కథ మొదటికి..



ఎన్నార్పీ రోడ్డులో హాకర్లతో మాట్లాడుతున్న పోలీసులు

సత్యనారాయణపురం : ఎన్నార్పీ రోడ్డులో ట్రాఫిక్ కథ మళ్లీ మొదటికి వచ్చింది. పార్కింగ్‌లో తోపుడు బండ్లు పెట్టి వ్యాపారాలు చేస్తున్నారని పోలీసులకు ఫిర్యాదు చేసినా ఫలితం ఉండటం లేదని పలువురు అంటున్నారు. వాహనాలకు కేటాయించిన పార్కింగ్ ప్రాంతాల్లో చిరువ్యాపారులు దర్జాగా వ్యాపారం చేస్తుంటే, దుకాణాలకు వచ్చిన వారు మాత్రం రాంగ్‌పార్కింగ్‌లో వాహనాలను పెట్టుకోవాల్సిన దుస్థితి నెలకొంది. ఎన్నార్పీరోడ్డులో పార్కింగ్ స్థలంలో తోపుడు బండ్లు పెట్టి వ్యాపారాలు చేస్తున్నారని శుక్రవారం పలువురు పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారు వచ్చి చూసీ చూడనట్లు వెళ్లిపోయారు. దీంతో వ్యాపారులు కంగుతున్నారు. ఎన్నార్పీరోడ్డులో పార్కింగ్ ఏరియాను హాకర్లు ఆక్రమించి వ్యాపారాలు చేస్తున్నా పట్టించుకోవడం లేదు. దీనిపై పలుమార్లు ఫిర్యాదు చేసినా పోలీసులు తూతూమంత్రంగా స్పందిస్తున్నారే కానీ ప్రత్యేక డ్రైవ్ పేరుతో రెండు రోజులు హడావిడి చేస్తున్నారే కానీ శాశ్వత చర్యలు తీసుకోవడంలేదు. దీంతో సాయంత్రం 6గంటల నుంచి 8.30గంటల వరకూ ఎన్నార్పీ రోడ్డులో వెళ్లాలంటే వాహనచోదకులతోపాటు పాదచారులు అవస్థ పడుతున్నారు.

అవగాహన కల్పించిన అగ్నిమాపక ప్రదర్శన



గ్యాస్ సిలిండర్ నుంచి మంటలు వచ్చినప్పుడు తీసుకోవాల్సిన చర్యలపై విద్యార్థులకు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తున్న పాయకాపురం అగ్నిమాపక అధికారి నజీర్‌బాషా

అజిత్‌సింగ్‌నగర్ : అగ్నిప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన చర్యలపై పాయకాపురం అగ్నిమాపకశాఖ శుక్రవారం వాంబేకాలనీ రోడ్డులోని రవీంద్రభారతి స్కూల్ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించింది. గ్యాస్ సిలిండర్ నుంచి మంటలు రేగినప్పుడు వాటిని ఎలా నియంత్రించాలి. భవనం పైఅంతస్తులో అగ్నిప్రమాదం సంభవిస్తే అందులో నుంచి బయటపడటంతో పాటు మంటలను ఎలా అదుపు చేయాలి.. అన్న దానిపై ఫైర్ ఆఫీసర్ నజీర్‌బాషా విద్యార్థులకు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. అగ్నిమాపకశాఖ సిబ్బంది చేసిన విన్యాసాలు, ప్రదర్శనలు విద్యార్థులను అబ్బురపరిచాయి.



భవనంపై మంటలను అదుపు చేయడానికి తీసుకునే చర్యలను వివరిస్తున్న అగ్నిమాపక సిబ్బంది

ఎందరో త్యాగ ఫలం స్వాతంత్ర్యం

కవేళా : ఎందరో త్యాగధనుల ఫలితమే స్వాతంత్ర్యమని సోషల్ ఉపాధ్యాయుడు శ్రీనివాసరావు తెలిపారు. లేబర్‌కాలనీలోని ఉప్పలపాటి రామచంద్రరావు హైస్కూల్లో ఈనెల 15న జరిగే స్వాతంత్ర్య దిన వేడుకలపై శుక్రవారం విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డ్రిల్ మాస్టర్ జి.సురేష్‌బాబు, ఉపాధ్యాయుడు లింగారెడ్డి ఉన్నారు.

గంజాయి విక్రేత అరెస్టు

పాయకాపురం : గంజాయి అమ్ముతున్న ఓ వ్యక్తిని శుక్రవారం పాయకాపురం పోలీసులు అరెస్టు చేశారు. కొండాలబత్తి ప్రవీణ్‌కుమార్(24) వాంబేకాలనీ నివాసి. కొంతకాలంగా గంజాయికి అలవాటుపడిన ఇతను ఇటీవల అమ్మకం మొదలుపెట్టాడు. ప్రవీణ్ కుమార్‌ను అదుపులోకి తీసుకున్న పోలీసులు అతని నుంచి మూడువందల గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి అరెస్టు చేశారు.

జగన్‌కు ప్రజలే బుద్ధి చెబుతారు

- డిప్యూటీ మేయర్ గోగుల వెంకటరమణారావు
- జగన్ వ్యాఖ్యలను ఖండిస్తూ టీడీపీ 53వ డివిజన్ కమిటీ తీర్మానం



సమావేశంలో మాట్లాడుతున్న డిప్యూటీ మేయర్ రమణారావు

అజిత్‌సింగ్‌నగర్ : ప్రతిపక్ష నేత వైఎస్.జగన్ నోరు అదుపులో పెట్టుకోవాలని, లేకపోతే రాష్ట్ర ప్రజలే ఆయనకు సరైన గుణపాఠం చెబుతారని డిప్యూటీ మేయర్ గోగుల వెంకటరమణారావు హెచ్చరించారు. నవ్యాంధ్రను ప్రగతిపథంలో తీసుకెళ్తుండటంతో ముఖ్యమంత్రి చంద్రబాబును కాల్చిచంపాలని, ఉరిశిక్ష విధించాలని అంటున్నావంటూ జగన్‌ను ప్రశ్నించిన ఆయన లక్ష కోట్ల ప్రజాధనం దోచుకున్న నీకేశిక్ష విధించాలని మండిపడ్డారు. రామకృష్ణాపురంలోని గొట్టుముక్కల వెంకటరామరాజు కమ్యూనిటీ భవనంలో శుక్రవారం 53వ డివిజన్ టీడీపీ కమిటీ సమావేశం జరిగింది. ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబుపై జగన్ చేస్తున్న వ్యాఖ్యలను ఖండిస్తూ తీర్మానం చేశారు. ఆయన మాట్లాడుతూ నంద్యాలలో ఓటమి భయంతోనే జగన్ పిచ్చిపట్టినట్లు మాట్లాడుతున్నాడని విమర్శించారు. కార్యకర్తలు ప్రతిపక్షపార్టీ విధానాలను, వ్యాఖ్యలను ప్రజల్లోకి తీసుకువెళ్లడంతో పాటు టీడీపీ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించాలని పిలుపునిచ్చారు. డివిజన్ అధ్యక్షుడు గొట్టుముక్కల శేషంరాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో అర్బన్ నేతలు గంటా కృష్ణమోహన్, గరిమెళ్ల చిన్నాచౌదరి, అద్దెపల్లి శివ, డివిజన్ మహిళా అధ్యక్షురాలు గరిమెళ్ల రాధిక, తదితరులు పాల్గొన్నారు.

ఫ్లోరింగ్ చేయించండి

- జక్కంపూడి వాసుల విజ్ఞప్తి



ఫ్లోరింగ్ చేయిస్తే మురుగు సమస్య ఉండదు

చిట్టినగర్ : 'కమిషనర్ సారూ.. జబ్బు పడిన మా కాలనీని నయం చేసేందుకు పలు చర్యలు తీసుకుంటున్నారు..! బ్లాక్‌ల మధ్య చెత్త, వ్యర్థాలు మురుగునీరు నిలవకుండా శాశ్వత పరిష్కారం చూపండి సారూ..! మా కాలనీకి ఇంతచేశారు...! బ్లాక్‌ల మధ్య ఫ్లోరింగ్ చేయించండి సారూ....! మా వంతు సాయం అందిస్తామంటూ' జక్కంపూడి హౌసింగ్ కాలనీకి చెందిన పలువురు కమిషనర్‌ను కోరుతున్నారు. కాలనీలో బ్లాకుల మధ్య మురుగు, చెత్త నిలవడంతో దోమలు పెరుగుతున్నాయి. వ్యాధులు ప్రబలినప్పుడు అధికార యంత్రాంగం వస్తోంది. పాడైన డ్రైనేజీ పైపులను బాగుచేస్తున్నారు. బ్లాక్‌ల చుట్టూ చదును చేస్తున్నారు. కానీ ఫ్లోరింగ్ చేయకపోవడంతో వీటిని శుభ్రం చేసుకోవాలన్నా ఇబ్బంది ఎదురవుతోంది. దోమల బెడద, మంచినీటి కలుషితం, చెత్త వ్యర్థాలను అరికట్టాలంటే బ్లాక్ మధ్య ఫ్లోరింగ్ చేస్తే సమస్య 70శాతం పరిష్కారమవుతుందని పలువురు ఇంజనీరింగ్ అధికారులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఆ దిశగా కమిషనర్ చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు కోరుతున్నారు.

'శ్రావణ' సందడి



పాయకాపురంలో ప్రత్యేక పూజలు

పాయకాపురం : శ్రావణ శుక్రవారం పురస్కరించుకుని పాయకాపురంలోని పలు ఆలయాల్లో శుక్రవారం ప్రత్యేక పూజలు జరిగాయి. తెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయాలకు వెళ్లారు. ప్రకాష్‌నగర్‌లోని కనకదుర్గ ఆలయం, ప్రకాష్‌నగర్, సుందరయ్య నగర్, రాజీవ్‌నగర్, కండ్రికకాలనీల్లోని రామాలయాల్లో మహిళలు కుంకుమ పూజలు చేశారు. రాత్రి ప్రకాష్‌నగర్ అమ్మవారి ఆలయంలో వేయి దీపాలంకరణ జరిగింది.

చిట్టినగర్ : పాతబస్తీలోని ఆలయాలు శుక్రవారం భక్తులతో కిటకిటలాడాయి. శ్రావణ శుక్రవారం కావడంతో మహిళలు తెల్లవారుజామునే పుణ్యస్నానాలు ఆచరించి ఆలయాలకు తరలి వెళ్లి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. చిట్టినగర్‌లోని పద్మావతి గోదాదేవి సమేత వేంకటేశ్వర స్వామి ఆలయంలోని వేంకటేశ్వరస్వామిని వివిధ రకాల పూలతో, పద్మావతిని వెన్నతో అలంకరించారు. గోదాదేవికి ప్రత్యేక అభిషేకం చేశారు. మహాలక్ష్మిని అర్చకులు అమరలింగేశ్వర ప్రసాదశర్మ, రెంటచింతల సుబ్రహ్మణ్యశర్మ ప్రత్యేకంగా అలంకరించి విశేష పూజలు నిర్వహించారు. ఏర్పాట్లను ఆలయ కమిటీ అధ్యక్షుడు బేసికంఠేశ్వరుడు, ఇతర సభ్యులు పర్యవేక్షించారు.

- కొత్తపేట గంగానమ్మ ఆలయంలో గంగానమ్మ, మంగళగౌరి, శాంభవికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు అమ్మవార్లను పూలతో అలంకరించారు. ఆలయ నిర్వాహకుడు వాండ్రాసి సాదురావు భక్తులకు ప్రసాదాల వితరణ చేశారు.



చిట్టినగర్ కొత్తమ్మవారు

- పాలప్యాక్టరీ సమీపంలో లలితాంబికా పీఠంలో అమ్మవారికి శివలీలామాత ప్రత్యేక పూజలు నిర్వహించారు. .
- పాలప్యాక్టరీ చనమోలు వెంకట్రావ్ ఫ్లైఓవర్ సమీపంలోని విజయదుర్గ రామలింగేశ్వరస్వామి, పంజముఖ ఆంజనేయ స్వామి ఆలయంలో విజయదుర్గను సంతానలక్ష్మిగా అలంకరించారు. మహిళలు సామూహిక కుంకుమార్చనలు చేశారు.



ఎమ్మెల్యే డైరీ

గద్దె రామ్మోహన్ నంద్యాల ఉప ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారు. పార్టీ కార్యాలయంలో అందుబాటులో వుండరు.



ఎమ్మెల్సీ డైరీ

ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న శనివారం నగరంలో జరిగే కార్యక్రమాల్లో పాల్గొంటారు. అనంతరం పార్టీ కార్యాలయంలో అందుబాటులో ఉంటారు

'శ్రావణ' సందడి


వెన్నతో పద్మావతికి అలంకారం

విజయవాడ : నగరంలోని ఆలయాలు శుక్రవారం భక్తులతో కిటకిటలాడాయి. శ్రావణ శుక్రవారం కావడంతో మహిళలు తెల్లవారు జామునే పుణ్యస్నానాలు ఆచరించి ఆలయాలకు వెళ్లి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. పటమట దత్తపీఠంలోని మరకత రాజరాజేశ్వరి, కృష్ణలంక త్రిశక్తిపీఠం ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. చిట్టినగర్‌లోని పద్మావతి గోదాదేవి సమేత వేంకటేశ్వర స్వామి ఆలయంలో వేంకటేశ్వరస్వామిని వివిధ రకాల పూలతో, పద్మావతిని వెన్నతో ప్రత్యేకంగా అలంకరించారు.

వేసేయ్ పాగా

- తారకరామానగర్, నదిలోజోరుగా అక్రమ నిర్మాణాలు
- ఆజ్యం పోస్తున్న రాజకీయ పార్టీలు
- కృష్ణానదిలో బినామీలతో నాయకులే ఇళ్లు నిర్మిస్తున్నారు
- రాజకీయ వత్తిడితో అధికారులు మౌనం


నదిలోకి చొచ్చుకుపోయి నిర్మాణాలు

రాణిగారితోట : కరకట్ట (తారకరామానగర్) పై కృష్ణానదిలోకి చొచ్చుకపోయి అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి వీటికి అన్ని రాజకీయ పార్టీల నాయకుల అండదండలున్నాయి. కృష్ణా నదిలో వెళ్లేందుకు కనీసం వీలులేని విధంగా షెడ్లు, పాకలు వేసేస్తున్నారు. అనేక సార్లు వీటి తొలగింపునకు చేసిన ప్రయత్నం ఓటు బ్యాంకు రాజకీయం వల్ల విఫలమైంది. ఈ ఆక్రమణలకు అన్ని పార్టీల నాయకుల అండదండలున్నాయి. ప్రస్తుతం వున్న నిర్మాణాలు కాక కొత్తవి నిర్మిస్తున్నారు. సంబంధిత అధికారులకు తెలిసినా రాజకీయ వత్తిడితో చోద్యం చూస్తున్నారనే విమర్శలున్నాయి.

నదిలోకి నిర్మాణాలు

కరకట్ట విషయం అలా ఉంటే నదిలో కి చొచ్చుకుపోయి ఇళ్లు నిర్మిస్తున్నారు.. ఈ ప్రాంతంలో నాయకుల బినామీల పేరు మీద నిర్మాణాలు సాగించి వాటిని అద్దెకు ఇచ్చి పబ్బం గడుపుతున్నారు. వీరి ప్రలోభాలకు లొంగిన కొందరు అధికారులు అక్రమ నిర్మాణాలకు పన్నులు వేస్తూ మరింత ఆజ్యం పోస్తున్నారు ఈ ప్రాంతంలో నివసించే అధికార పార్టీకి చెందిన ఒక మహిళ, ఒక నాయకుడు కీలక ప్రాత పోషిస్తున్నట్లు ఆరోపణలున్నాయి.

కొత్త ఇళ్లు నిర్మిస్తున్నారు

కొంత మంది అధికార పార్టీ నాయకులు నదిలో, కరకట్టపై ఇల్లు నిర్మిస్తే వాటిని తొలగించినప్పుడు ప్రత్యామ్నాయంగా ప్రభుత్వం ఇచ్చే శాశ్వత ఇళ్లు పొంద వచ్చునని చెబుతూ అక్రమణలు ప్రోత్సహిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. అధికార పార్టీ నాయకులు పార్టీ పెద్దల పేర్లు కూడా వాడు కుంటున్నట్లు తెలిసింది.

ప్రమాదాలు జరిగితే కష్టమే

తారకరామానగర్ అగ్ని ప్రమాదాలకు పెట్టింది పేరు. ఎన్నో సార్లు ఇక్కడ ప్రమాదాలు జరిగాయి. ప్రస్తుతం వెలుస్తున్న ఆక్రమణలతో ఏదైనా ప్రమాదం జరిగితే బాధితులను ఆదుకోవటం చాలా కష్టం ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమణలకు అడ్డుకట్ట వేయడంతో పాటు వీటికి ఆజ్యం పోస్తున్న వారిని కట్టడి చేయాల్సిన అవసరం వుంది.


తారకరామారావు నగర్ కరకట్టపై ఆక్రమణలు

ప్రజారోగ్యం ద్వారానే రాష్ట్రాభివృద్ధి

పటమట : ప్రజలంతా సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటే రాష్ట్రాభివృద్ధి సాధ్యమవుతుందని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ అన్నారు. నియోజకవర్గంలోని 23వ డివిజన్‌కు చెందిన కిల్లాడి పైడియ్యకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన రూ 2.8 లక్షల చెక్కును అశోక్‌నగర్‌లోని మ్మెల్యే కార్యాలయం వద్ద శుక్రవారం అందజేశారు. సీఎం సహాయ నిధి నుంచి లబ్ధిపొందిన వారు ప్రచారం చేసి ఎక్కువ మంది సహాయం పొందేలా చూడాలని ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలో టీడీపీ నేతలు పాల్గొన్నారు.

పటమట

చవితి పందిరి కోసం రాట్నం ప్రతిష్ఠ

కృష్ణలంక : మెట్లబజార్‌లో చవితి పందిరి ఏర్పాటుకు శుక్రవారం రాట్నాన్ని ప్రతిష్ఠించారు. స్థానిక కార్పొరేటర్ గొరిపర్తి నర్సింహారావు అధ్వర్యంలో జరిగే పందిరి ఏర్పాట్లకు స్థానిక పెద్దలు నరహరిశెట్టి రాము, పెనుమాళ్ల గురునాథం, వాసవి సంఘ అధ్యక్ష, కార్యదర్శులు మట్టా సుబ్బారావు, నేరెళ్ల నాగసుబ్బారావు తదితరులు హాజరయ్యారు.


రాట్నం ప్రతిష్టిస్తున్న టీడీపీ అర్బన్ ఉపాధ్యక్షుడు పెనుమాళ్ల గురునాథం తదితరులు

స్ప్రింగ్ బోర్డ్ ప్రీస్కూల్లో కృష్ణాష్టమి వేడుకలు

విజయవాడ సెంట్రల్ : పటమటలోని స్ప్రింగ్ బోర్డ్ ఇంటర్నేషనల్ ప్రీస్కూల్లో శుక్రవారం కృష్ణాష్టమి వేడుకలు వైభవంగా నిర్వహించారు. చిన్నారులు శ్రీకృష్ణ, గోపిక, యశోద వేషధారణల్లో అందరినీ అలరించారు. చిన్నారులు దాండియా ఆటల్లో, ఉట్టికొట్టే వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఉపాధ్యాయులు కృష్ణాష్టమి విశిష్టతను చిన్నారులకు తెలియజేశారు. కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ప్రీస్కూల్ ఫౌండర్ విష్ణు కృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలిపారు.

టీకాలపై అపోహలొద్దు


సెయింట్ జోసఫ్ పాఠశాలలో టీకాలు వేయిస్తున్న కార్పొరేటర్ దాసరి మల్లీశ్వరి

భారతీనగర్ : (గుణదల) : చిన్నారులకు వేసే వ్యాధి నిరోధక టీకాలపై ఎటువంటి అపోహలు పెట్టుకోవద్దని నాలుగో డివిజన్ కార్పొరేటర్ దాసరి మల్లీశ్వరి అన్నారు. సెయిన్ జోసఫ్ స్కూల్లో శుక్రవారం ఎమ్మార్ వ్యాక్సిన్‌ను చిన్నారులకు వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలకు వ్యాక్సిన్ వేయించి ప్రభుత్వం చేపట్టిన మీజిల్ రూబెల్లా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. స్కూల్ ప్రిన్సిపాల్ సిస్టర్ కృపా, ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

ఉషోదయ పాఠశాలలో..


ఉషోదయ పాఠశాలలో విద్యార్థులకు టీకాలను వేస్తున్న వైద్య సిబ్బంది

పటమట : తట్టు, రుబెల్లా రాకుండాయాదవుల బజారులోని ఉషోదయ పాఠశాల విద్యార్థులకు వైద్య సిబ్బంది శుక్రవారం టీకాలు వేశారు. పాఠశాల కరస్పాండెంట్ అక్కిసుబ్రహ్మణ్యం, యనమల కుదురు వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు పొత్తూరి సీతారామారావు, ప్రిన్సిపాల్ ఎ. సుజాత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

ఆక్రమణలు తొలగించండి

సిటీ ప్లానర్ అధికారులకు మేయర్ ఆదేశం


కార్పొరేషన్ సిటీ ప్లానర్ అధికారులు, ఐలా చైర్మన్ సుంకరతో మాట్లాడుతున్న మేయర్ శ్రీధర్

భారతీనగర్ : గుంటుతిప్ప డ్రెయిన్ వెంబడి వున్న 40 అడుగుల రోడ్డును 80 అడుగులు వెడల్పు చేసి ఇరువైపులా కాల్వల నిర్మాణానికి ఆటంకంగా వున్న ఆక్రమణలను వెంటనే తొలగించవలసిందిగా మేయర్ కోనేరు శ్రీధర్ సిటీ ప్లానర్ అధికారులను ఆదేశించారు.. ఆటోనగర్ సమీపంలోని గుంటుతిప్ప డ్రెయిన్ వెంబడి రోడ్డు వెడల్పు చేసే ప్రాంతాన్ని కోనేరు శ్రీధర్, కార్పొరేటర్ దేవినేని అపర్ణ శుక్రవారం పరిశీలించారు. మేయర్ మాట్లాడుతూ పటమట ప్రాంత డ్రెయిన్లలోని నీరంతా గుంటుతిప్ప డ్రెయిన్‌లో కలుస్తుందని తెలిపారు. ఇది ఆటోనగర్, ప్రసాదంపాడు మీదుగా టంకశాల కల్యాణ మండపం వెనుకవైపు నుంచి రైవస్ కాలువలో కలుస్తుందన్నారు. అందువల్ల ఆటోనగర్ సమీపంలో గుంటుతిప్ప డ్రెయిన్ వెంబడి ప్రస్తుతం వున్న రోడ్డును వెడల్పు చేసి రెండు పక్కలా కాల్వల ఏర్పాటుకు ప్రసాదంపాడు వరకు డ్రెయిన్‌కిరువైపులా ఆక్రమణలను తొలగించాలని సీఆర్‌డీఏ టౌన్ ప్లానింగ్ అధికారులకు సూచించారు. సాధ్యమైనంత త్వరగా ఎల్అండ్‌టీ సంస్థ ఇచ్చిన మార్కింగ్ వరకు డ్రెయిన్ పక్క ఆక్రమణలను తొలగించి స్ట్రామ్‌వాటర్ డ్రెయిన్ పనులు త్వరగా పూర్తయ్యేలా చూడాలని మేయర్ ఆదేశించారు ఆటోనగర్‌లో గుంటుతిప్ప డ్రెయిన్ వెంబటి వున్న ఆక్రమణల తొలగింపునకు ఐలా చర్యలు తీసుకోవాల ఐలా చైర్మన్‌కు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐలా చైర్మన్ సుంకర ప్రసాద్, టౌన్ ప్లానింగ్ అధికారి రాములు, సీఆర్‌డీఏ అధికారి ఆర్.అంకయ్య, చీఫ్ ఇంజనీరు జె.వి.రామకృష్ణ, కార్పొరేషన్ అధికారి, ఐజాక్‌ప్రభాకర్, లక్ష్మణరావు, స్థానిక పెద్దలు పాల్గొన్నారు.

తూలుతున్న శ్రామికవాడ

- ఆటోనగర్ నలువైపులా మద్యం దుకాణాలు
- సమీప ప్రాంతవాసులకు ఇక్కట్లు



ఆటోనగర్ : జాతీయ రహదారికి సమీపంలో మద్యం దుకాణాలు ఉండరాదని సుప్రీంకోర్టు నిబంధనలు వుండటంతో బందరురోడ్డుపై వున్న మద్యం దుకాణాలన్ని ఆటోనగర్ సమీప ప్రాంతాలకు చేరాయి. గతంలో ఆటోనగర్ చుట్టు పక్కల బార్లు, దుకాణాలు ఆరు వుండేవి. ఇప్పుడు అవి 12కు చేరాయి. విజయవాడ ఎక్సైజ్ యూనిట్ పరిధిలో ఒకే చోట ఇన్ని బార్లు, దుకాణాలున్న ప్రాంతంగా ఆటోనగర్ గుర్తింపు పొందింది. ఆటోనగర్‌కు ప్రతి రోజూ ఇతర జిల్లాలు, ఇతర రాష్ట్రాల నుంచి వేలాది లారీలు వస్తుంటాయి. వేలాది మంది కార్మికులు పనిచేస్తుండటంతో తమ ఆదాయానికి ఢోకా వుండదని బార్‌లు, మద్యం దుకాణాల యజమానులు ఇక్కడ ఏర్పాటు చేస్తున్నారు. సాయంత్రం ఐదు గంటలు దాటగానే కష్టపడి పనిచేసి సంపాందించిందంతా ఇక్కడ పని చేసే కొంతమంది కార్మికులు, కూలీలు లారీ డ్రైవర్లు, మెకానిక్‌లు అందుబాటులో వున్న మద్యం దుకాణాలకు వెళుతున్నారని మహిళలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు గొడవలు పడటం, రోడ్లపై చిందుల వల్ల చుట్టుపక్కల నివాసితులు ఆందోళన చెందుతున్నారు. బయటకు రావాలంటేనే ఇబ్బందిగా వుందని మహిళలు వాపోతున్నారు.



పంట కాల్వ రోడ్డు చివర ఆటోనగర్‌కు వెళ్లే మార్గంలో

యూపీ, రాజస్తానీయులకు సహకరిస్తాం



రాణిగారితోటలో జరగిన భరోసా సభలో మాట్లాడుతున్న దేవినేని అవినాష్

భరోసా సభలో దేవినేని అవినాష్

కృష్ణలంక : అన్ని విధాలుగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఉత్తర ప్రదేశ్, రాజస్తానీయులకు అందే విధంగా టీడీపీ సహకరిస్తుందని టీడీపీ యువ నాయకుడు దేవినేని అవినాష్ అన్నారు. టీడీపీ మైనార్టీ యువ నాయకుడు షేక్ తాజుద్దీన్ ఆధ్వర్యంలో రాణిగారితోటలో ఉత్తర ప్రదేశ్, రాజస్తాన్ ప్రజలకు భరోసా సభ ఏర్పాటు చేశారు. దేవినేని అవినాష్ మాట్లాడుతూ 20 ఏళ్ల క్రితమే జీవనోపాధి కోసం ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి రాణిగారితోటలో జీవనం సాగిస్తున్న ఉత్తరప్రదేశ్, రాజస్తాన్ ప్రజలకు దేవినేని నెహ్రూ అండగా నిలిచారని, అదే విధంగా తాను కూడా వారందరికీ అండగా వుంటూ ప్రభుత్వం తరపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. వారి కుటుంబాలకు ప్రభుత్వం తరపున రేషన్, గుర్తింపు, ఆధార్ కార్డులను మంజూరు చేయించేందుకు కృషి చేస్తామని తెలిపారు. వలసబాటలో వచ్చిన కుటుంబాలకు అన్ని విధాలుగా న్యాయం చేస్తామని తెలిపారు. కో ఆప్షన్ సభ్యులు చెన్నుపాటి ఉషారాణి, అర్బన్ నాయకులు మైలమూరి పీరుబాబు, ముక్కు వెంకటేశ్వరరెడ్డి, వేముల దుర్గారావు, 15,16 డివిజన్‌ల టీడీపీ అధ్యక్షులు ఇస్రం దానియేలు, ఆరేపల్లి వెంకటేశ్వరరావు, షేక్ బాజీ, వేల్పుల శౌరి, దైదా మహేష్, బచ్చులకూరి వెంకటేశ్వరరావు, గిరిజ పాల్గొన్నారు.